


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

శ్రీశైలంలో పకడ్బందీగా

## మహా శివరాత్రి వేడుకలు

- భక్తులకు సౌకర్యవంతమైన, సంతృప్తికరమైన దర్శనం కల్పించాలి
- ఏర్పాట్లపై మంత్రులు ఆనం, అనిత, జనార్దన్‌రెడ్డి సమీక్ష

- వివరాలు 5 లో..

# వైసీపీ ట్రాప్‌లో పడొద్దు!

- హింస, అల్లర్లకు జగన్ పార్టీ కుట్ర
- అందుకే ఆ పార్టీ నేతల బూతుపురాణం
- తప్పుచేసిన వారిని చట్టప్రకారం శిక్షిస్తాం
- టీడీపీ కార్యకర్తలు ఓర్పుగా ఉండాలి
- మంత్రులు, సీనియర్ నేతలు బాధ్యత తీసుకోవాలి
- టెలికాన్ఫరెన్స్‌లో అధినేత, సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైసీపీ కుట్రలు పన్నుతోందని టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. అధికారం కోల్పోయామనే అసహనంతోనే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోందని.. అలజడి సృష్టించేందుకే ఆ పార్టీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో సోమవారం సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైసీపీ అడ్డంగా దొరికిపోయింది. రాష్ట్ర ప్రజలంతా ఆ పార్టీని ఛీదరించుకుంటున్నారు. చేసిన పాపాలను దారిమళ్లించాలనేది వైకాపా కుట్ర. పెట్టుబడులు సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నదే మన ప్రధాన అజెండా. అది వైసీపీ నేతలకు నచ్చడం లేదు. అందుకే అడ్డుకునేందుకు కుట్రలకు పాల్పడుతున్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతాం. టీడీపీ కార్యకర్తలు సంయమనం పాటించేలా మంత్రులు, నేతలు బాధ్యత తీసుకోవాలి. కార్యకర్తలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వైసీపీ ట్రాప్‌లో పడొద్దు. అలా జరగకుండా మంత్రులు, సీనియర్ నేతలు జాగ్రత్తలు తీసుకోవాలి. హింస, విధ్వంసం, అవినీతి పునాదులపై వైసీపీ పుట్టింది. ఆ పార్టీ విసిరిన వలలో పడితే వారికీ.. మనకీ తేడా ఉండదని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, సీనియర్ మంత్రులు, తదితరులు పాల్గొన్నారు.





ఏపీకి నిధుల క్రెడిట్

## సీఎం చంద్రబాబుదే

- కేంద్ర బడ్జెట్‌లో రాష్టానికి ప్రాధాన్యం
- తరచూ ఢిల్లీ వెళ్లి నిధులు రాబట్టిన ముఖ్యమంత్రి
- షీ మార్టుల ఏర్పాటుతో గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పన
- చేనేత, జౌళి రంగానికి ఎంతో మేలు
- రాయలసీమలోనూ 'బుల్లెట్' పరుగులు
- జిల్లాకో బాలికా హాస్టల్ ఏర్పాటు నిర్ణయం హర్షణీయం
- నిర్మలమ్మ బడ్జెట్‌పై మంత్రి సవిత

6

చట్టాన్ని గౌరవిద్దాం..

## సంయమనం పాటిద్దాం



- శ్రేణులకు అధినేత చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు
- ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడిన పార్టీ టీడీపీ
- సీఎం చంద్రబాబు ఒక వ్యక్తి కాదు.. వ్యవస్థ
- ఆయనపై దుర్భాషలు సరికాదు
- మురికిమాటలకు అంబటి బేషరతుగా క్షమాపణ చెప్పాలి
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

2

దాడులు, హింస

## టీడీపీ సంస్కృతి కాదు

- అత్యంత జుగుప్సాకరంగా వైసీపీ నేతల భాష
- ఆవేశంతో ప్రతిచర్యకు దిగడం సరికాదు
- చట్టప్రకారమే చర్యలు తీసుకుందాం
- అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు సంయమనంతో ఉందాం
- సీనియర్ మంత్రి అచ్చెన్నాయుడు

4



రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునే

## వైరస్ వైసీపీ

- అశాంతి, అల్లర్లు సృష్టించేందుకు జగన్ కుట్రలు
- కులాలు, మతాల మధ్య చిచ్చుతో రాజకీయ లబ్ధి పొందడం వైసీపీ విధానం
- దాడులు టీడీపీ సంస్కృతి కాదు, శ్రేణులు సంయమనం పాటించాలి
- మంత్రి అనగాని సత్యప్రసాద్

- వివరాలు 6 లో..

కక్షతో చంద్రబాబుపై

## తప్పుడు స్కిల్ కేసు

- మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్ కింద సీఐడీ వాపసు తీసుకుంది
- తాజాగా ఈడీ క్లీన్ చిట్ ఇచ్చింది
- నైతిక విలువలు ఉంటే జగన్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

9



# కాపుల గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు




- టీడీపీతోనే కాపుల సంక్షేమం, అభివృద్ధి, భవిష్యత్తు
- బ్రిటిష్ కాలం నాటి కాపు రిజర్వేషన్లు ఎత్తేసిన కాంగ్రెస్ ముఖ్యమంత్రులు
- ఎంతో శ్రమించి పునరుద్ధరించిన సీఎం చంద్రబాబు
- రద్దు చేసి కాపులకు తీరని అన్యాయం చేసిన జగన్
- వంగవీటి రంగాను రౌడీ అని దూషించి, ఆయనను చంపితే తప్పేమిటన్న గౌతమ్ రెడ్డికి పదవి ఇచ్చి సత్కరించిన జగన్
- రంగా హత్యకేసు నిందితులకు హైదరాబాద్‌లో వందల కోట్ల భూములు కట్టబెట్టిన వైఎస్ రాజశేఖరరెడ్డి
- 'రెడ్డి'గా పేరు మార్చుకున్న ముద్రగడ.. ఇప్పుడు కాపుల గురించి మాట్లాడటం విడ్డూరం
- చంద్రబాబు తల్లిదండ్రులను బూతులు తిట్టిన అంబటి రాంబాబుపై జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు
- కల్తీనెయ్యిపై డైవర్షన్ పాలిటిక్స్‌లో అంబటిని పావులా వాడుకుంటున్న జగన్
- నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

3

చైతన్యరథం

# చట్టాన్ని గౌరవిద్దాం.. సంయమనం పాటిద్దాం

- శ్రేణులకు అధినేత చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు
- ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడిన పార్టీ టీడీపీ
- సీఎం చంద్రబాబు ఒక వ్యక్తి కాదు.. వ్యవస్థ
- ఆయనపై దుర్భాషలు సరికాదు
- మురికిభాషకు అంబటి బేషరతుగా క్షమాపణ చెప్పాలి
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు
- అధినేత అదేశాల మేరకు శ్రేణులతో పల్లా టెలికాన్ఫరెన్స్



అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబు ఒక వ్యక్తి కాదు.. వ్యవస్థ అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. సీఎం చంద్రబాబుపై వైసీపీ నేత అంబటి రాంబాబు దుర్భాషలు సరికాదని, ఆయన వెంటనే తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని బేషరతుగా క్షమాపణలు చెప్పాలన్నారు. టీడీపీ ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడే పార్టీ అన్నారు. పార్టీ శ్రేణులు సంయమనం కోల్పోరాదని, చట్టాలను గౌరవిస్తూ నడుచుకోవాలన్నారు. అమరావతిలో సోమవారం మీడియాతో పల్లా మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సూచనలతో పార్టీ శ్రేణులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి చటాలను గౌరవించేలా నడుచుకోవాలని మార్గనిర్దేశం చేశామన్నారు.

రాష్ట్రంలో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారని చెప్పారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో చట్టాలను కాలరాస్తూ, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అరాచక పాలన సాగించారని గుర్తు చేశారు. అలాంటి పాలనను ప్రజాస్వామ్యబద్ధంగా వ్యతిరేకించామని, అయితే ఇప్పుడు మనమే చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం సరైన మార్గం కాదని స్పష్టంగా చెప్పారు.

సోషల్ మీడియాలో జరుగుతున్న రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ఉద్రేకానికి లోనై స్పందించాల్సిన అవసరం లేదని పార్టీ శ్రేణులకు సూచించారు. తెలుగుదేశం పార్టీకి స్పష్టమైన సిద్ధాంతం, ప్రజాస్వామ్య విలువలు ఉన్నాయని, చట్టాన్ని గౌరవించే పార్టీగా టీడీపీకి సమాజంలో మంచి పేరు ఉందని అన్నారు. అదే మన పార్టీకి ఉన్న బలమైన బ్రాండ్ ఇమేజ్ అని స్పష్టం చేశారు.

### వికసిత్ భారత్ - స్వర్ణాంధ్ర 2047 దిశగా కేంద్ర బడ్జెట్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వికసిత్ భారత్ లక్ష్యాలకు, స్వర్ణాంధ్ర-2047 దిశగా రూపొందించారని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. అమరావతి అభివృద్ధికి రూ.1,088 కోట్లు, పట్టణాభివృద్ధికి రూ.452 కోట్లు, గ్రామీణ రోడ్లకు రూ.500 కోట్లు, గూగుల్-రిలయన్స్ డేటా సెంటర్లకు పన్ను రాయితీలు, అరుదైన ఖనిజాల అభివృద్ధికి రూ.1,000 కోట్లు కేటాయించడాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

### ఆంధ్రప్రదేశ్ ఐటీ, డేటా హబ్‌గా అవతరణ

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని చెప్పారు. పోలవరం, అమరావతి, అరకు వంటి ప్రాజెక్టులు మాత్రమే కాకుండా, రూరల్-అర్బన్ ప్రాంతాలన్నీ ఎకనామిక్ హబ్‌లుగా మారబోతున్నాయని తెలిపారు. ఇది పూర్తిగా చంద్రబాబు నిరంతర కృషి వల్లనే సాధ్యమవుతోందన్నారు.

ఆంధ్రప్రదేశ్ త్వరలోనే ఐటీ, డేటా హబ్‌గా మారబోతోందని, డేటా సెంటర్లకు 20నుంచి 40 ఏళ్ల వరకు పన్ను మినహాయింపులు ఇవ్వడం రాష్ట్రానికి వరమని వ్యాఖ్యానించారు.కేంద్ర ప్రభుత్వం ఎంఎస్ ఎంఈ పార్కులకు ఇచ్చిన రాయితీలు పరిశ్రమలు, ఉపాధికి మరింత ఊతమిస్తున్నాయని చెప్పారు.

### యువతకు భరోసా - డబుల్ ఇంజిన్ సర్కార్ బలం

రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ నడుస్తుండటం వల్ల యువతకు భవిష్యత్తుపై గట్టి భరోసా ఏర్పడిందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం, రాష్ట్రం సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు.

### ఈడీ క్లీన్ చిట్ - కుట్ర బట్టబయలు

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుకి సంబంధం లేదని ఈడీ స్పష్టంగా తేల్చడం శుభసూచకమని పేర్కొన్నారు. మొదట మూడు వేల కోట్లన్నారు, తర్వాత రెండు వేల కోట్లన్నారు, చివరికి ఎలాంటి లావాదేవీలు జరగలేదని ఈడీ క్లీన్ చిట్ ఇచ్చిందన్నారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షతో చేసిన కుట్ర అని స్పష్టం చేశారు. రాజకీయాల్లో నిబద్ధత ఉండాలని, చంద్రబాబు నాయుడు నిత్యం ప్రజల కోసం, రాష్ట్రం కోసం ఆలోచించే నాయకుడని కొనియాడారు.

చంద్రబాబు నాయుడు ఒక వ్యక్తి కాదని, ఒక వ్యవస్థ అని వ్యాఖ్యానించారు. ఆయనను అక్రమంగా అరెస్టు చేసినప్పుడు ప్రపంచవ్యాప్తంగా 70 దేశాలు స్పందించాయంటే ఆయన స్థాయిని అర్థం చేసుకోవచ్చన్నారు. రాష్ట్రానికి ఒక తండ్రిలా చంద్రబాబు నాయుడు మార్గనిర్దేశం చేస్తున్నారని తెలిపారు.

### వైసీపీ దుర్భాషలు జుగుప్సాకరం

వైసీపీ నాయకుల దుర్భాష ప్రజలకు కూడా తీవ్ర అసహ్యం కలిగిస్తోందని పల్లా విమర్శించారు. సీనియర్ నాయకులపై బూతులు మాట్లాడటం జుగుప్సాకరమని చెప్పారు. అంబటి వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత దూషణలు మానేసి అభివృద్ధిలో పోటీ పడాలని సూచించారు.

### లడ్డూ కల్తీ నుంచి దృష్టి మళ్లించేందుకే కుట్రలు

తిరుపతి లడ్డూ కల్తీ వ్యవహారంలో వైసీపీ దొరికిపోవడంతో దాన్ని దారి మళ్లించేందుకే ఇలాంటి నీచమైన ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ ఉచ్చులో పడకుండా ప్రతి కార్యకర్త సంయమనం పాటించాలని, రాష్ట్రానికి నష్టం కలగకుండా బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. తప్పు చేసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పకుండా ఉంటాయని స్పష్టం చేశారు.

### 164 సీట్ల ప్రజాతీర్పు - బాధ్యత మరింత పెరిగింది

164 అసెంబ్లీ సీట్లు ఇచ్చి ప్రజలు చూపిన అపార ఆదరణకు కృతజ్ఞతలు తెలుపుతూ, అదే స్ఫూర్తితో రాష్ట్రాభివృద్ధి కోసం ముందుకు సాగుతామని పల్లా శ్రీనివాసరావు తెలిపారు.

# భక్తుల విశ్వాసంపై వైసీపీ దాడి మహాపాపం

- లడ్డూను రాజకీయంగా వాడుకోవడం సిగ్గుచేటు
- ఆ పార్టీ నేతల సైకోతనానికి హద్దులు దాటాయి
- అంబటి, జోగి, పేర్ని నోరు అదుపులో పెట్టుకోవాలి
- బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్



మంగళగిరి(చైతన్యరథం): బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ కె.బుచ్చి రాంప్రసాద్ సోమవారం మచిలీపట్నం పర్యటన సందర్భంగా సిడింబి అగ్రహారంలోని బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పి.వి.ఫణికుమార్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ముందుగా తిరుపతి లడ్డు అంశంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు.స్వామివారి మహా ప్రసాదమైన లడ్డూను కూడా రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం వైసీపీ నేతల దిగజారుడు మనస్తత్వానికి పరాకాష్ఠ అని మండిపడ్డారు. భక్తుల విశ్వాసంతో ఆడుకోవడం రాజకీయాలు కాదని, అది మహా పాపమని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానాలు మహా ప్రసాదం పవిత్రతపై ఎన్ని అబద్ధాలు ప్రచారంచేసినా చివరకు నిజమేగెలుస్తుందని.. స్వామి వారి ముందు ఎవరూ తప్పించుకోలేరని హితవుపలికారు. లడ్డు అంశాన్ని వక్రీకరిస్తూ భయాందోళనలు సృష్టించడం ద్వారా రాష్ట్రంలో అశాంతి రేపాలనే వైసీపీ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. అత్యంత సున్నితమైన అంశాన్ని కూడా వదలకుండా రాజకీయం చేయడంలో వైసీపీకి భక్తి లేదు, విలువలు లేవని స్పష్టమవుతోందని వ్యాఖ్యానించారు.

### అంబటి, జోగిపై ధ్వజం

వైసీపీ నేతల దిగజారుడు భాషపై కూడా ఆయన మండిప డ్డారు. అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలు, ఆ వెంటనే జోగి రమేష్ చేసిన వ్యాఖ్యలు వైసీపీ రాజకీయ దివాలాకోరుత నానికి నిదర్శనాలని మండిపడ్డారు. జోగి రమేష్ నోరు అదుపులో పెట్టుకోవాలి..రాజకీయాలు అంటే బూతులు కాదు.. భక్తుల విశ్వాసం, ప్రజాస్వామ్యం రెండింటినీ గౌరవించడం నేర్చుకోవాలని హెచ్చరించారు. పేర్ని నాని విషయానికి వస్తే స్వాతంత్ర్య సమ రయోధులకు గౌరవం లేని వ్యక్తి దేశభక్తి గురించి మాట్లాడడం విడ్డూరమని హితవుపలికారు. మచిలీపట్నంలో ప్రజల ఆకాంక్ష మేరకు మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరిలు స్వాతంత్ర్య సమరయోధుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య పేరిట స్మారక భవనం నిర్మించి యువతకు శిక్షణ ఇచ్చేందుకు చూస్తుంటే అడ్డుపడడం చూస్తే ఆయనకు యువత భవిష్యత్తు, స్వాతంత్ర్య సమరయోధులపై గౌరవం లేదని స్పష్టమవుతోం దని తెలిపారు. చంద్రబాబుపై ఎలాంటి సంబంధం లేని కేసుల్లో అక్ర మంగా ఇరికించి అరెస్టు చేసిన వైసీపీ పాలన చివరకు న్యాయ స్థానాల్లో బట్టబయలైందని గుర్తుచేశారు. "నిప్పుకు చెద పట్టదు -- నీతికి కాలం చెల్లదు" అన్న నానుడి స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నిజమైందని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వంలో బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమం కోసం బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా నిరంతరంగా పనిచేస్తున్నామని తెలిపారు. అంబటి రాంబాబు, జోగి రమేష్, పేర్ని నాని లాంటి వైసీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, లేకపోతే ప్రజలు మాటలతో కాదు చరిత్ర లో తగిన స్థానం చూపిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు పి.వి.ఫణికుమార్, చివుకుల దుర్గాప్రసాదశాస్త్రి, వాడపల్లి బాలాజీ సువర్ణకుమార్, సర్వలలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

# కాపుల గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు

- టీడీపీతోనే కాపుల సంక్షేమం, అభివృద్ధి, భవిష్యత్తు
- బ్రిటిష్ కాలం నాటి కాపు రిజర్వేషన్లు ఎత్తేసిన కాంగ్రెస్ ముఖ్యమంత్రులు
- ఎంతో శ్రమించి పునరుద్ధరించిన సీఎం చంద్రబాబు
- రద్దు చేసి కాపులకు తీరని అన్యాయం చేసిన జగన్
- వంగవీటి రంగాను రౌడీ అని దూషించి, ఆయనను చంపితే తప్పేమిటన్న గౌతమ్ రెడ్డికి పదవి ఇచ్చి సత్కరించిన జగన్
- రంగా హత్యకేసు నిందితులకు హైదరాబాద్‌లో వందల కోట్ల భూములు కట్టబెట్టిన వైఎస్ రాజశేఖరరెడ్డి
- 'రెడ్డి'గా పేరు మార్చుకున్న ముద్రగడ..ఇప్పుడు కాపుల గురించి మాట్లాడటం విడ్డూరం
- చంద్రబాబు తల్లిదండ్రులను బూతులు తిట్టిన అంబటి రాంబాబుపై జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు
- కల్తీనెయ్యిపై డైవర్షన్ పాలిటిక్స్‌లో అంబటిని పావులా వాడుకుంటున్న జగన్
- నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



అమరావతి (చైతన్యరథం): కాపుల సంక్షేమం గురించి మాట్లాడే నైతిక అర్హత వైపీపీకి ఎంత మాత్రం లేదని నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాపుల అభివృద్ధి, సామాజిక గౌరవం, రాజకీయ భవిష్యత్తు అన్నీ తెలుగుదేశం పార్టీతోనే ముడిపడి ఉన్నాయని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మొదటిసారిగా బలిజ బిడ్డ రత్నసభాపతిని స్పీకర్‌గా కూర్చోబెట్టిన ఘనత టీడీపీది. పసుపులేటి బ్రహ్మయ్య, రామచంద్రయ్య, పాలకొండరాయుడు వంటి ఎంతో మందికి ఉన్నత రాజకీయ భవిష్యత్తు ఇచ్చింది చంద్రబాబే. ఆఖరికి అత్యంత పవిత్రమైన టీటీడీ చైర్మన్ పదవిని ఆదికేశవుల నాయుడు, చదలవాడ కృష్ణమూర్తి వంటి కాపు నేతలకు ఇచ్చి గౌరవించింది మా పార్టీయే. బ్రిటిష్ కాలం నుండి కాపులకు రిజర్వేషన్లు ఉంటే.. గతంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రులు నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానంద రెడ్డి వాటిని రద్దు చేశారు. మళ్ళీ చంద్రబాబు నాయుడు ఎంతో కష్టపడి రిజర్వేషన్లు ఇస్తే, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే వాటిని తుంగలో తొక్కారు. కాపులకు రిజర్వేషన్లు ఇవ్వలేనని మొహం మీద చెప్పిన వ్యక్తి జగన్. కాపుల ఆరాధ్య దైవం వంగవీటి మోహన రంగాని 'రౌడీ' అని దూషించి, 'చంపితే తప్పేంటి' అన్న గౌతమ్‌రెడ్డికి జగన్ ప్రభుత్వం పదవులు ఇచ్చి సత్కరించింది. రంగా హత్యలో నిందితులుగా ఉన్న వారు ఇప్పుడు మీ ప్రెస్ మీట్లలో పక్కనే కూర్చుంటున్నారు. అలాంటి వైసీపీ నేతలు నీతులు చెబుతుంటే 'దెయ్యాలు వేదాలు వల్లించినట్లు'గా ఉంది. రంగాని హత్య చేసిన వారికి హైదరాబాద్‌లో వందల కోట్ల భూములు కట్టబెట్టింది వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాదా? ఒక పక్క రంగా ఫొటో పెట్టుకుని సోషల్ మీడియాలో డ్రామాలు చేస్తూ, మరోపక్క ఆయన్ని అవమానించిన వారిని నెత్తిన పెట్టుకుంటున్నారు. రంగా పేరు ఉచ్చరించే హక్కు కూడా వైసీపీకి లేదని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు.

### ముద్రగడ మాటలు విడ్డూరం

కాపుల కోసం పోరాడుతానన్న ముద్రగడ పద్మనాభం.. తన పేరు చివర 'రెడ్డి' అని తగిలించు కున్నాక ఇంకా కాపుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. జగన్ మెప్పు కోసం తన ఇమేజ్‌ను ఆయనే తగ్గించుకుంటున్నారు. కాపులను కేవలం ఓటు యంత్రాలుగా చూసే వైసీపీ నాయకుల మాటలను ప్రజలు గమనిస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమం పక్కన పెట్టి కులాల మధ్య చిచ్చు పెట్టడమే జగన్ నైజమని మంత్రి నిమ్మల దుయ్యబట్టారు.

### అంతా జగన్ డైరెక్షన్‌లోనే..

మాజీ మంత్రి అంబటి రాంబాబు సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి దివంగత తల్లిదండ్రులను ఉద్దేశించి సభ్య సమాజం తలదించుకునేలా బూతులు మాట్లాడారు. అంబటి వాడిన భాష అత్యంత దారుణం. మీడియా కూడా ప్రసారం చేయలేక 'బీప్' సౌండ్లు వేయాల్సి వచ్చిందంటే అది ఎంతటి నీచమైన బూతు పురాణమో అర్థం చేసుకోవచ్చు. ఒక మాజీ మంత్రి సభ్య సమాజం తలదించుకునేలా మాట్లాడుతుంటే, జగన్మోహన్ రెడ్డి ఎందుకు వారించలేదు? అంబటి కుటుంబ సభ్యులైనా ఆయనను మందలించి క్షమాపణ చెప్పించాల్సింది. గతంలో మా పార్టీ సానుభూతిపరుడు ఒకరు జగన్ సతీమణిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే, కార్యకర్తల నుండి వ్యతిరేకత వచ్చినా సరే.. అది తప్పని భావించి చంద్రబాబు అతనిపై చర్యలు తీసుకుని వెంటనే జైలుకు పంపించారు. అది మా నాయకుడి గొప్పతనం. మరి చంద్రబాబు కుటుంబాన్ని అంత దారుణంగా దూషించిన అంబటిపై జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు? దీన్నిబట్టి ఇది జగన్ డైరెక్షన్‌లోనే జరుగుతోందని స్పష్టమవుతోంది. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకంపై 'సిట్' విచారణలో షాకింగ్ నిజాలు బయటపడ్డాయి. ఆవు నెయ్యికి బదులు జంతువుల కొవ్వు వాడిన పాపాన్ని కప్పిపుచ్చుకోవడానికి, ప్రజల దృష్టి మళ్లించడానికే అంబటిని ఒక పావుగా వాడుకుంటున్నారు. గతంలో అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు సతీమణి భువనేశ్వరిని అవమానించినప్పుడు కూడా జగన్ ఎంజాయ్ చేశారే తప్ప తప్పు అని చెప్పలేదు. ఇదంతా కులాల మధ్య, వర్గాల మధ్య చిచ్చు పెట్టడానికి వైసీపీ ఆడుతున్న డ్రామా తప్ప మరొకటి కాదని మంత్రి నిమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు.

### తప్పుచేసి కులాలను అడ్డం పెట్టుకుంటారా?

జైలుకు వెళ్లి వచ్చినా వైసీపీ నేత జోగి రమేష్ తీరు మారలేదని, మంత్రి లోకేష్‌పై ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలను మహిళా లోకం మొత్తం అసహ్యించుకుంటోందని నిమ్మల మండిపడ్డారు. తప్పు చేసిన వారిపై చట్టం తన పని తాను చేసుకుపోతుంటే, దానికి కులాన్ని ఆపాదించడం ఏమిటని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో బొండా ఉమా (కాపు), బుద్దా వెంకన్న (బీసీ) పల్నాడు వెళ్తే వారిపై ఇనుప రాడ్లతో, బరిసెలతో ప్రాణాంతక దాడి చేయించింది నిజం కాదా? అప్పుడు వీరు కాపులు, బీసీలు అని జగన్మోహన్ రెడ్డికి గుర్తు రాలేదా? వైసీపీ 151 సీట్ల నుండి 11 సీట్లకు పడిపోవడానికి అంబటి రాంబాబు, జోగి రమేష్, కొడాలి నాని, పేర్ని నాని, వల్లభనేని వంశీ వంటి నేతల బూతు పురాణమే కారణం. అధికారం పోయినా వీరిలో మార్పు రాలేదని ఎద్దేవా చేశారు. కాపు సమాజానికి సీకే నాయుడు, కోడి రామమూర్తి, ఎస్వీ రంగారావు, మండలి వెంకట కృష్ణారావు వంటి మహానుభావులు ఆదర్శం. బూతులు మాట్లాడే అంబటి రాంబాబు లాంటి వారు కాపులకు ఎప్పటికీ ఆదర్శం కాలేరని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు.

### నీతులు జగన్‌కు నేర్పాలి

రాజకీయ పార్టీలకు వాటి కార్యాలయాలు దేవాలయాలతో సమానం. దేశంలో ఎక్కడా లేని విధంగా టీడీపీ కేంద్ర కార్యాలయంపై గతంలో వైసీపీ నేతలు అధికార మదంతో దాడులు చేశారు. అప్పుడు అధికారంలో ఉన్న బొత్స సత్యనారాయణకు పోలీసు వ్యవస్థ, చట్టం గుర్తుకు రాలేదా? గతంలో ఐపీఎస్ వ్యవస్థను వైపీఎస్ వ్యవస్థగా మార్చేశారు. పార్టీ ఆఫీసుపై దాడి జరిగితే ఫిర్యాదు చేయడానికి వెళ్లిన మమ్మల్ని మూడు గంటల పాటు గేటు బయటే నిలబెట్టి, రివర్స్‌లో మాపైనే కేసులు పెట్టిన దుర్మార్గపు చరిత్ర జగన్ ప్రభుత్వానిది. చంద్రబాబు నాయుడు ఎప్పుడూ శాంతిభద్రతలకు ప్రాధాన్యత ఇస్తారు. తప్పు చేసిన వారు ఏ పార్టీ వారైనా సరే, చట్టం తన పని తాను చేసుకుపోతుందని, ఎవరూ హద్దు మీరకూడదని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలిచ్చారని మంత్రి గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో రాయలసీమలో, పల్నాడులో ఫ్యాక్షనిజం బుసలు కొడుతుంటే దాని రూపురేఖలు మార్చింది చంద్రబాబే. హైదరాబాద్‌లో నెలల తరబడి ఉండే కర్ఫ్యూలను పోగొట్టి, ప్రశాంతతను తెచ్చింది తెలుగుదేశం పార్టీ. అక్రమ దాడులు, 'నరుకుతాం' అనే భాష వైసీపీ సంస్కృతి. రోడ్డు మీద కత్తులతో వీరంగం చేస్తూ, రక్తం చిందిస్తూ ఫ్లెక్సీలను తడిపినప్పుడు బొత్స సత్యనారాయణ ఎందుకు నోరు విప్పలేదు? నీతులు మాకు కాదు, మీ నాయకుడు జగన్ మోహన్ రెడ్డికి నేర్పండి. చిల్లర రాజకీయాలు, బూతు పురాణాలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ దూరంగా ఉంటుంది. చట్టాన్ని అతిక్రమిస్తే ఏ పార్టీవారినైనా శిక్షిస్తాం తప్ప ప్రోత్సహించే ప్రసక్తే లేదని మంత్రి నిమ్మల తేల్చిచెప్పారు.

## లండన్‌లో మంత్రి నారాయణ బృందం పర్యటన



లండన్ (చైతన్యరథం): రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖల మంత్రి నారాయణ బృందం లండన్‌లో పర్యటిస్తోంది. సిటీ ఆఫ్ లండన్ కార్పొరేషన్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ గిన్ రిచర్డ్స్‌తో సోమవారం మంత్రి నారాయణ సమావేశమయ్యారు. లండన్ నగరం మాస్టర్ ప్లాన్, అభివృద్ధి ప్రణాళికలు, రవాణా సౌకర్యాల గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా గిన్ రిచర్డ్స్ వివరించారు. లండన్ సిటీ మినియేచర్ ద్వారా నగర నిర్మాణం గురించి తెలియజేశారు.

అనంతరం బాటర్సీ పవర్ స్టేషన్‌ను మంత్రి నారాయణ సందర్శించారు. మూతపడిన ఈ పవర్ స్టేషన్‌ను లండన్ అధికారులు ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దిన వైనాన్ని తెలుసుకున్నారు. పర్యాటకులను ఆకట్టుకునేందుకు బాటర్సి పవర్ స్టేషన్ లో చేసిన ఏర్పాట్లను మంత్రి నారాయణ పరిశీలించారు. మంత్రి వెంట మునిసిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్, అమరావతి గ్రోత్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## టీడీపీ 12వ బ్యాచ్ కేడర్ శిక్షణ తరగతులు ప్రారంభం



అమరావతి(చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నాడు 12వ బ్యాచ్ కేడర్ శిక్షణతరగతులు ఘనంగా ప్రారంభమయ్యాయి. శాసన మండలి ప్రభుత్వ విప్, పార్టీ మానవ వనరుల విభాగం చైర్మన్ డాక్టర్ వేపాడ చిరంజీవిరావుతోపాటు పలువురు నాయ కులు, మహిళా నేతలు పార్టీ వ్యవస్థాప కులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేపాడ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మండల స్థాయి నాయకులను సమర్థవంతమైన వారధులుగా తీర్చిదిద్దడమే శిక్షణా తరగతుల ముఖ్య లక్ష్యమని తెలిపారు.

# తిరుమల శ్రీవారికి వైసీపీ మహాపచారం



- రసాయనాలతో లడ్డూ ప్రసాదం తయారు ఘోర అపరాధం
- సిట్ నివేదికలో అంశాలను కప్పిపుచ్చి వైసీపీ విష ప్రచారం
- జంతు కొవ్వు లేదని నివేదికలో ఎక్కడా చెప్పలేదు
- లడ్డూలో వినియోగించింది అసలు నెయ్యే కాదు
- ఈ వాస్తవాన్ని ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉంది
- వైసీపీ నేతల విద్వేషపూరిత వ్యాఖ్యలే దాడులకు కారణం
- జనసేన పార్టీ కమిటీల్లో మహిళలకు ప్రాధాన్యం
- మార్చి 14 పార్టీ ఆవిర్భావ దినోత్సవం... జెన్ జి డే
- జనసేన జనరల్ బాడీ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

అమరావతి (చైతన్యరథం): వైసీపీ పాలనలో తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంలో ఉపయోగించిన నెయ్యి అసలు నెయ్యే కాదని సిట్ తేల్చింది.. రసాయనాలు, పామాయిల్ ఉపయోగించి తయారు చేసిన నూనెతో లడ్డూలు తయారు చేసి శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బ తీశారని అని జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని జంతువుల కొవ్వు కలిసిందా.. లేదా అనే విషయాన్ని సిట్ బహిర్గతం చేయలేదని, లడ్డూ విషయంలో వైసీపీ నేతలు చేస్తున్న గోబెల్స్ ప్రచారం ఆగాలంటే వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలన్నారు. సోమవారం సాయంత్రం మంగళగిరిలో జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో పవన్ పాల్గొన్నారు. పార్టీ కార్యవర్గ సభ్యులు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, వీర మహిళ ప్రాంతీయ సమన్వయకర్తలు, అధికార ప్రతినిధులు, విభాగాల చైర్మన్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభోపన్యాసం చేశారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... కాసులకు కక్కుర్తిపడి వైసీపీ నాయకులు తిరుమలలో అపచారానికి పాల్పడ్డారన్నారు. నిబంధనలు అడ్డగోలుగా మార్చేసి టన్నుల కొద్ది కల్తీ నెయ్యి కొనుగోలు చేసి ప్రసాదాల్లో కలిపేశారు. రూ.400కి కిలో నాణ్యమైన నువ్వుల నూనె కూడా దొరకదు. అలాంటింది నెయ్యి ఎక్కడ నుంచి దొరుకుతుంది. అధికారంలో ఉన్నప్పుడు చేయాల్సిందంతాచేసి ఇప్పుడు బొంకుమాటలు మాట్లాడుతున్నారు. తమకేమీ తెలియదన్నట్లు అబద్ధాలు, బుకాయింపులతో తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. వైసీపీ చేసిన అపరాధాలను ప్రజల్లోకి మనం బలంగా తీసుకెళ్లాలని పిలుపు ఇచ్చారు.

### దాడులకు ప్రేరేపిస్తున్న అదుపు తప్పిన మాటలుత

వైసీపీ నాయకులంటే నాకు వ్యక్తిగత ద్వేషం, వైరం లేదు. వాళ్ల భాష, క్రిమినాలిటీతోనే సమస్య. ఇళ్లల్లోకి వస్తాం...దాడులుచేస్తాం...నరికేస్తాం అంటూ నోటికొచ్చినట్లు మాట్లాడతారు. వాళ్ల భాష సరిగా లేని కారణంగానే ఈ రోజు దాడులు జరుగుతున్నాయి. దాడులను, హింసను ఏ రాజకీయపార్టీ సమర్థించదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోకూడదని పదేపదే చెబుతున్నారు. అలా జరిగితే సమాజానికి, ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హెచ్చరించారు. మనం చెప్పే మంచి ప్రజల్లోకి వెళ్లేలోపు వైసీపీ నాయకులు వారిలో భయం సృష్టిస్తున్నారు. మళ్లీ మేము వస్తే అంటూ రకరకాలుగా బెదిరింపు కామెంట్లు చేస్తున్నారు. గతంలో ఇలాంటి కామెంట్లు చేసే ఆ పార్టీ 151 నుంచి 11కి పడిపోయింది. అయినా వాళ్ల ప్రవర్తనలో మార్పు రాలేదు. స్థిరమైన ప్రభుత్వం ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. మరో 15 ఏళ్లు కూటమి అధికారానికి ఢోకా లేదు. ప్రజలు చాలా తెలివైనోళ్లు. వాళ్లు ఎంతో ఆలోచించి నిర్ణయం తీసుకుంటారని పవన్ అన్నారు.

### ఒక కులానికి, కుటుంబానికి చెందిన పార్టీ కాదు

జనసేన పార్టీ ఒక కులానికో, కుటుంబానికో చెందిన పార్టీ కాదు. ఒక కులం మీద ఆధారపడి పుట్టిన పార్టీలు ఎక్కువ కాలం నిలబడవు. అందుకు ఉత్తరప్రదేశ్ ఒక ఉదాహరణ. అక్కడ కులం మీద పుట్టిన పార్టీలు కనుమరుగయ్యే స్థితికి వచ్చాయి. కులాలకు అతీతంగా పార్టీ బలోపేతంపై అంతా దృష్టి సారించాలి. ఎన్నికల సమయంలో ఎలా అయితే ప్రజల్ని కలిసి అందుబాటులో ఉన్నామో ఇప్పుడూ అలానే ఉండాలి.

వీర మహిళలు, జన సైనికుల త్యాగాలతో జనసేన నిలదొక్కుకుంది. వారి త్యాగాలను విస్మరించకూడదు. పార్టీ నాయకత్వంలో వారికి ప్రాధాన్యమివ్వాలి. నియోజవర్గాల్లో పార్టీ పదవులకు ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించి బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించాం. పైలెట్ ప్రాజెక్ట్‌గా పిఠాపురం నియోజక వర్గంలో ఆ ఎన్నికల ప్రక్రియ పూర్తయింది. అన్ని నియోజక వర్గాల్లో ఇదే విధానం అమలవుతుంది. మనకున్న 26 జిల్లాలను జోన్లుగా విభజించుకొని మెంబర్షిప్ డ్రైవ్ చేపట్టాలి. ఈ మెంబర్షిప్ డ్రైవ్‌లో ప్రతీ నాయకుడు పాల్గొనేలా ప్రణాళికలు రూపొందించాలి. పార్టీ ఆవిర్భావ దినం మార్చి 14న జెన్‌జి డే ఏర్పాట్లపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని పవన్ పిలుపు ఇచ్చారు.

### సోషల్ మీడియా ప్రభావం..

సోషల్ మీడియా నిజంగా గెలుపు ఓటములను నిర్ణయించే ఆయుధం అయితే అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి గెలిచేవాడు కాదు. ఆయన మీద వచ్చిన ట్రోలింగ్స్ ప్రపంచంలో ఎవరి మీదా రాలేదు. సోషల్ మీడియా గెలుపు ఓటములను నిర్ణయించదు. అది గెలుపునకి ఒక కారణం మాత్రమే అవుతుంది. మన పార్టీపై వచ్చిన నెగిటివ్ న్యూస్ మనమే వైరల్ చేయడం వల్ల దానికి బలం చేకూరుతుంది. మనం ఆ పద్ధతి మార్చుకోవాలి.

### 32 మందితో క్రమశిక్షణ కమిటీ

సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా 32 మంది సభ్యులతో ఒక క్రమశిక్షణ కమిటీని నియమిస్తున్నాం. ప్రారంభంలో ఈ కమిటీకి నేనే అధ్యక్షత వహిస్తాను. కమిటీలో ఉండే ప్రతి ఒక్కరు జవాబుదారీతనంతో వ్యవహరించేలా చర్యలు తీసుకుంటాం. ఈ కమిటీలో మూడో వంతు సభ్యులను మారుస్తూ ఉంటాం. పార్టీ కమిటీల్లో మహిళకు ప్రాధాన్యమివ్వాలి. పార్లమెంటులో మహిళలకు 33 శాతం అవకాశం కల్పిస్తూ చట్టం చేశారు. మన పార్టీలోనూ మహిళా నాయకత్వం పెరగాలి. పదవుల్లో వారికి కొంత భాగం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని పవన్ చెప్పారు.

### రెండు తీర్మానాలకు ఆమోదం

వైసీపీ హయాంలో రసాయనాలతో సింథటిక్ నెయ్యి తయారు చేసి, దాన్నే తిరుమల లడ్డూ ప్రసాదానికి సరఫరా చేసిన మహాపచారం చేసిన విషయంపై శాసన సభలో చర్చించాలని, సిట్ నివేదికలోని వాస్తవాలను తెలియచెప్పే కార్యక్రమాన్ని జనసేన పక్షాన చేపట్టాలని ఒక తీర్మానం ప్రవేశపెట్టారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 2026-27 బడ్జెట్ రూపుదిద్దుకొందని, మన దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమయ్యే విధంగా ఈ బడ్జెట్ ఉందని, భారత భవిష్యత్ శక్తిని ఆవిష్కరించే విధంగా బడ్జెట్ ను ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు, దేశాన్ని సర్వతోముఖాభివృద్ధి దిశగా పయనింపచేస్తూ, శక్తిమంతంగా తీర్చిదిద్దుతున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి అభినందనలు తెలియచేస్తూ మరో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ రెండు తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

# దాడులు, హింస టీడీపీ సంస్కృతి కాదు

- అత్యంత జుగుప్సాకరంగా వైసీపీ నేతల భాష
- ఆవేశంతో ప్రతిచర్యకు దిగడం సరికాదు
- చట్టప్రకారమే చర్యలు తీసుకుందాం
- అధినేత చంద్రబాబు అదేశాల మేరకు సంయమనంతో ఉందాం
- పార్టీ శ్రేణులతో టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్యరథం): దాడులు, హింస టీడీపీ సంస్కృతి కాదని పార్టీ శ్రేణులకు సీనియర్ నాయకుడు, వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఉద్బోధించారు. ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడిన పార్టీ మనదని, చట్టాలను ఉల్లంఘించడం సబబు కాదన్నారు. పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు అదేశాల మేరకు సోమవారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో పార్టీ శ్రేణులు, నాయకులకు మంత్రి అచ్చెన్నాయుడు పలు అంశాల్లో మార్గ నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో,మంత్రి నారా లోకేష్ మార్గ నిర్దేశంలో రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా టీడీపీ ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల తరఫునపోరాడడం, సమస్యలపై ఉద్యమించడం అనే సంప్రదాయాన్ని టీడీపీ 44సంవత్సరాలుగా కొనసాగిస్తోందని చెప్పారు. 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎన్నడూచూడని పాలన చూశామని, ఆ సమయంలోపార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. టీడీపీని రాజకీయంగా అంతమొందించాలనే కుట్రతో పలువరు సీనియర్ నాయకులపై కేసులు పెట్టారన్నారు. ఆక్రమంలో జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుని అక్రమంగా జైలుకు పంపినా పార్టీ వెనక్కి తగ్గలేదన్నారు. రాష్ట్రాన్ని కాపాడాలి, భవిష్యత్తును నిలబెట్టాలి అనే లక్ష్యంతో చంద్రబాబు వీరోచితంగా పోరాడారన్నారు. ఐదేళ్ల దుర్మార్గపు రాజకీయాలు, అరాచకాలు చూసిన ప్రజలు 2024లో కూటమి ప్రభుత్వానికి అఖండ మెజారిటీతో అధికారాన్ని అప్పగించారు. టీడీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని మళ్లీ పునర్నిర్మిస్తుందని నమ్మి ప్రజలు పట్టంకట్టారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర పరిస్థితి చాలా దయనీయంగా ఉండటంతో, రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలమా అనే ఆందోళన కూడా వచ్చిందన్నారు. అయితే అనుభవజ్ఞుడైన చంద్రబాబునాయుడు నాయకుడిగా ఉండటం మన అదృష్టమని, దీనికి తోడుగా కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వంఉండటం, ప్రధాని మోదీ ఆంధ్రప్రదేశ్‌కు హితంగా సహకరించడంవల్ల కేవలం 20నెలల్లోనే రాష్ట్రం ఊహించనివిధంగా అభివృద్ధి పథంలో సాగుతోందన్నారు.పోలవరం ప్రాజెక్టును 2027నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని, కేంద్ర సహకారంతో అమరావతిని చట్టబద్ధ రాజధానిగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. విశాఖ లో గూగుల్ డేటా సెంటర్, రైల్వే జోన్ వంటి కీలక ప్రాజెక్టులు వస్తున్నాయని, రాష్ట్రాన్ని పారిశ్రామికంగా బలోపేతం చేసే దిశగా అడుగులు పడుతున్నాయ న్నారు. కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయం, పాడి పరిశ్రమ, మత్స్య రంగం, గ్రామీణాభివృద్ధి, మధ్యతరగతి, రైల్వే కారిడార్ అభివృద్ధికి గణనీయమైన సహాయం అందిందన్నారు.

### ప్రతిచర్య సరికాదు

చంద్రబాబునాయుడు నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో నీతి,నిజాయితీలకు మారుపేరన్నారు. ఆయనపై పెట్టిన తప్పుడు కేసులను కోర్టులు పలుమార్లు కొట్టివేశాయని, స్కిల్ కేసులో 52 రోజులు జైలులో పెట్టినా, చివరకు ఎలాంటి లావాదేవీలు జరగలేదని ఈడీ కూడా క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షతో చేసిన కుట్ర అని స్పష్టమైందన్నారు. జరిగిన కొన్ని సంఘటనలపై బాధ ఉన్నా,ప్రతిచర్య పేరుతో హింసకు దిగడం సరైనది కాదన్నారు. పల్నాడు, పలమనేరు, గుంటూరువంటి ప్రాంతాల్లో అలజడులు సృష్టించే ప్రయత్నాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమర్థంగా అరికట్టారన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలను అణిచివేస్తూ శాంతిభద్రతలను కాపాడుతున్నామన్నారు.

### చట్టప్రకారమే వెళదాం

వైసీపీ నాయకుల దుర్భాష ప్రజలకు సైతం అసహ్యం కలిగిస్తోందని,రాజకీయనాయకులు ఇలా మాట్లాడతారా అని ప్రశ్నిస్తున్నారన్నారు.సీనియర్ నాయకులపై బూతులు మాట్లాడడం జుగుప్సాకరమని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేసినా, చట్టప్రకారం చర్యలు తీసుకోవడమే సరైన మార్గమని అచ్చెన్నాయుడు చెప్పారు. దాడులు, హింస తెలుగుదేశంపార్టీ సంస్కృతికాదని, ప్రజాస్వామ్య విలువలతోనే ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.తిరుపతి లడ్డూ కల్తీవ్యవహారంలో వైసీపీదొరికిపోవడంతో, దాన్ని దారి మళ్లించేందుకే ఇలాంటి నీచమైన కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ ఉచ్చులో పడకుండా ప్రతి ఒక్కరూ ఓపికతో వ్యవహరించాలని, రాష్ట్రానికి నష్టం కలగకుండా జాగ్రత్త పడాలని కోరారు. తప్పు చేసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పకుండా తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్‌కు శ్రీకారం

- శ్రీశైలంలో పకడ్బందీగా మహా శివరాత్రి వేడుకలు
- అందరి సమన్వయంతో విజయవంతం చేయాలి
- భక్తులకు సౌకర్యవంతమైన, సంతృప్తికరమైన దర్శనం కల్పించాలి
- అధికారులను ఆదేశించిన మంత్రుల బృందం
- ఏర్పాట్లపై మంత్రులు ఆనం, అనిత, జనార్దన్‌రెడ్డి సమీక్ష



శ్రీశైలం(చైతన్యరథం): శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను భక్తుల మనోభావాలకు అనుగుణంగా, భక్తి పారవశ్యంతో సజావుగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేపట్టాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. శ్రీశైలంలోని సదాశివయ్య భవన్‌లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, హోం శాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత, రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఎక్స్-ఆఫిషియో ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్‌లాల్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి కలిసి సోమవారం సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణాధి కారి ఎం. శ్రీనివాసరావు, ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, శ్రీశైలం, ఆత్మకూరు డీఎఫ్‌వోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ట్రస్ట్ బోర్డు సభ్యులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదిన వేడుకల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వహణ, దర్శన ఏర్పాట్లు, వసతి, భద్రత, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. గత సంవత్సరం ఎదురైన లోపాలను సవరించుకోవడంతో పాటు, సంభవించే సమస్యలను ముందుగానే అంచనా వేసి పరిష్కార మార్గాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎస్‌ఓపీని ఆధారంగా చేసుకొని అన్ని ఉత్సవాలు, ధార్మిక కార్యక్రమాల్లో సామాన్య భక్తులకు పెద్దపీట వేయాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్‌కు శ్రీకారం చుట్టేందుకు ప్రభుత్వం అన్ని ఆలయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. భక్తులకు సజావుగా, సంతృప్తికరంగా దైవ దర్శనం కల్పించినప్పుడే ప్రభుత్వ చర్యలు విజయవంతమైనట్లవుతాయని స్పష్టం చేశారు. వీఐపీ, వీవీఐపీ దర్శనాలకు ప్రత్యేక స్లాట్లు కేటాయించి, నిర్ణయించిన సమయంలోనే దర్శనం జరిగేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అటవీ సంరక్షణ పరిధిలో ఉన్న ఆలయ ప్రాంతంలో విస్తరణ సాధ్యం కాకపోయినా, భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అడవి మార్గంలో 48 కిలోమీటర్లు నడక దారిలో వచ్చే శివ భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా అటవీ శాఖ అధికారులు పూర్తి సహకారం అందించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి సమస్యలను అధిగమించాలని మంత్రి ఆదేశించారు. గత ఏడాది తరహాలోనే ఈ సంవత్సరం కూడా భక్తులకు ఉచిత లడ్డూ ప్రసాదం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 14, 15 తేదీలలో రెండు రోజుల పాటు టోల్ గేట్ల వద్ద వాహనాలకు ఉచిత అనుమతి ఇవ్వాలని సూచించారు. రాత్రి వేళల్లో ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించాలని ఆదేశించారు. సాక్షి గణపతి వద్ద రహదారి విస్తరణకు అవసరమైన స్థలాన్ని అటవీ శాఖ అందించినందున, సంబంధిత అధికారులు తక్షణమే రహదారి పనులు చేపట్టాలని సూచించారు. శ్రీశైలానికి వచ్చి వెళ్లే ప్రతి భక్తుడు సంతృప్తికరంగా దర్శనం చేసుకున్నామన్న భావనతో తిరిగి వెళ్లేలా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

### భక్తుల భద్రతకు చర్యలు: హోంమంత్రి అనిత

హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలానికి భారీగా తరలివచ్చే భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర సేవల నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించే వారికి ముందుగా రిజిస్ట్రేషన్ చేయించి, తగిన స్థలాలను కేటాయించాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. ఉత్సవాల సమయంలో చిన్న సంఘటన కూడా జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని పోలీసు అధికారులను మంత్రి ఆదేశించారు.

### రహదారులపై ప్రత్యేక దృష్టి: మంత్రి జనార్దన్ రెడ్డి

మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలానికి తరలివచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులను సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఆత్మకూరు నుంచి దోర్నాల వరకు ఉన్న ప్రధాన రహదారుల మరమ్మతులు, విస్తరణ, గుంతల పూడిక, రహదారి భద్రతా చర్యలతో కూడిన పనులను ఈ నెల 8వ తేదీలోగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఉత్సవాల సమయంలో వాహనాల రద్దీ అధికంగా ఉండే నేపథ్యంలో రహదారులు సక్రమంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికతో పనులు చేపట్టాలని సూచించారు. భక్తుల సౌకర్యమే లక్ష్యంగా అధికారులు సమష్టిగా పనిచేసి, ఏ చిన్న లోపం కూడా తలెత్తకుండా సమన్వయంతో వ్యవహరించాలని తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా, ఘనంగా, విజయవంతంగా జరిగేలా ప్రతి శాఖ బాధ్యతతో పని చేయాలని మంత్రి జనార్ధన్ రెడ్డి ఆదేశించారు.

ఎక్స్-ఆఫిషియో ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్ లాల్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్‌లు మాట్లాడుతూ ఈ సారి గతం కంటే 30 శాతం అధిక మంది భక్తులు వస్తున్న నేపథ్యంలో అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఫిబ్రవరి 8 నుంచి మార్చి 18 వరకు నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో కచ్చితమైన ప్రణాళికలతో విధులు నిర్వహించేలా గత సమావేశంలో అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. దేవస్థానం సిబ్బంది, పోలీస్, జిల్లా అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యవంతమైన, సంతృప్తికరమైన దర్శనం కల్పించేలా అన్ని ఏర్పాట్లు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం శ్రీనివాసరావు.. శ్రీశైలంలో భక్తుల కోసం చేపట్టిన ఏర్పాట్లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాధికారులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి

- భూహక్కుల పరిరక్షణకు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు
- రైతులు, ప్రజలు హక్కులను గౌరవిస్తూ భరోసా కల్పించడమే లక్ష్యం
- పాసుపుస్తకాల పంపిణీలో మంత్రి కొలుసు పార్థసారథి



ఏలూరు/ ముసునూరు (చైతన్యరథం): రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా నూజివీడు నియోజక వర్గం ముసునూరు మండలం కొర్లగుంట గ్రామ సచివాలయ ప్రాంగణంలో సోమవారం మీ భూమి - మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో మంత్రి పార్థసారథి ముఖ్య అతిథిగా పాల్గొని, రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరుగుతోందని, రైతులు, ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. భూములు రీసర్వే పూర్తి అయిన గ్రామాల్లో రైతులకు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కొత్త పాసు పుస్తకాలు పంపిణీని రైతులకు నూతన సంవత్సర కానుకగా ముఖ్యమంత్రి చంద్రబాబు అందిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టాదారు పాసుపుస్తకాలు పంపణీపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని,రాష్ట్రంలో జరిగే కార్యక్రమానికి ప్రతినెలా ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు అవుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో గత ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేలో తప్పులు, తడకలుతో ప్రజలకు విపరీతమైన ఇబ్బందులు తలెత్తాయన్నారు. పాసుపుస్తకాలు, సర్వే రాళ్లపై గత ప్రభుత్వ అధినేత ఫొటో ముద్రించుకుని ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించారన్నారు. అంతటితో ఆగకుండా ల్యాండ్ టైటిల్ డీడ్ యాక్టుతో ప్రజల భూములు కాజేసేందుకు కుట్ర పన్నారన్నారు. గత ప్రభుత్వ చర్యలపై అన్ని వర్గాలు ప్రజలు అసంతృప్తి నేపథ్యంలో రీ సర్వే తప్పులను సరిదిద్ది కొత్త పాసు పుస్తకాలు ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నారు. భూమే ప్రాణంగా బతికే రైతులకు భూ సమస్యలు లేకుండా చేయడం మన ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం కుట్రపూరితంగా తెచ్చిన ల్యాండు టైటలింగు యాక్టును రద్దు చేసి ప్రజల్ల అభద్రతను తొలగించామన్నారు. ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయడం ప్రథమ కర్తవ్యంగా భావించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ రైతులను ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. పెన్షన్ దారులు మరణిస్తే వారి భార్యలకు వెను వెంటనే పింఛన్లు అందిస్తున్నామని, అర్హులకు పింఛన్లు మంజూరు చేసే కార్యక్రమంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని అన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. నూజివీడు నియోజక వర్గంలో ఇప్పటివరకు సుమారు 1350 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.12 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి చంద్రబాబు గొప్ప మనస్సుతో సాయం అందించారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, తహశీల్దారు డి.ప్రశాంతి, ఇంచార్జి ఎంపిడివో బి.వసంతవాణీ ప్రసాదు, మండల వివిధ శాఖలు అధికారులు, గ్రామ సర్పంచి ఎన్.సత్యనారాయణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి యు.సాయికుమార్, సచివాలయ, రెవెన్యూ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, గ్రామ నాయకులు, రైతులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధికి వైరస్‌లా మారిన వైసీపీ

- అశాంతి, అల్లర్లు సృష్టించేందుకు జగన్ కుట్రలు
- కులాలు, మతాల మధ్య చిచ్చుతో రాజకీయ లబ్ధి పొందడం వైసీపీ విధానం
- తిరుమల ప్రసాదాల్లో కల్తీ నెయ్యి ముమ్మాటికీ వాస్తవం
- తప్పు కప్పిపుచ్చుకునేందుకు దుష్ప్రచారం
- దాడులు టీడీపీ సంస్కృతి కాదు
- శ్రేణులు సంయమనం పాటించాలి
- మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో అల్లర్లు, అశాంతి సృష్టించేలా జగన్ సైకో ముఠా కుట్రలు చేస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రాభివృద్ధికి వైసీపీ, జగన్ వైరస్‌లా మారాయని ధ్వజమెత్తారు. గత వైసీపీ పాలనలో గాడి తప్పిన పాలనను సీఎం చంద్రబాబు సరిచేస్తున్నారు. బూతులు తిట్టడం, అనైతిక వ్యాఖ్యలు చేయడం, కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందడమే జగన్ రాజకీయ సిద్ధాంతం. అధికారంలో ఉన్నా, లేకపోయినా ఇదే సిద్ధాంతాన్ని జగన్ అమలు చేస్తున్నారు. రాష్ట్రాభివృద్ధి అన్నా, తెలుగు వాళ్ల అభివృద్ధి అన్న జగన్‌కు గిట్టదు. విద్వేషాలు, విధ్వంసాలతో రాజకీయం చేయడం వైసీపీ డీఎన్ఏ. మాట చాలా శక్తివంతమైనది. మంచి మాట ఐక్యతను, చెడు మాట అశాంతిని పెంచుతుందని వైసీపీ నాయకు లు గ్రహించాలి. అధికారంలో ఉన్నప్పుడు అమరావతి రైతులను దూషించడం, మండలి ఛైర్మన్‌పై దాడి చేయడం వైసీపీ రాజకీయ స్వభావానికి నిదర్శనం. టీడీపీ బీసీ నాయకుడు తోట చందయ్యను గొంతు కోసి చంపేశారు. అమర్‌నాథ్ అనే 14 ఏళ్ల బీసీ బాలుడి హత్య చేశారు. వైసీపీ వాళ్ల మాదిరిగా మేం ప్రతీకార చర్యలకు దిగటం లేదు. బాధిత కుటుంబాలకు న్యాయం చేసే విధంగా పనిచేస్తున్నాం. ఆ కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకున్నామని మంత్రి అనగాని వివరించారు.



### పాలు లేకుండానే 60 లక్షల కేజీల కల్తీ నెయ్యి

చుక్క పాలు వినియోగించకుండానే, ఆవులు లేకుండానే 60లక్షల కేజీల కల్తీ నెయ్యిని వైసీపీ హయాంలో తిరుమల లడ్డూలో వినియోగించారు. ఇదే విషయాన్ని సిట్ తన నివేదికలో వెల్లడించింది. జంతువుల కొవ్వు కలిసింది అనేది స్పష్టంగా చెప్పారు. రిపోర్టులను తారుమారుచేసి వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది. కల్తీ నెయ్యి వినియోగించి దొరికి పోయిన దొంగ భూమన కరుణాకర్‌రెడ్డి తిరుపతిలో విద్వేషాలు రెచ్చగొట్టేలా ఫ్లెక్సీలు పెట్టి అల్లర్లు సృష్టిం చేలా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్ల అధికారంలో బూతు రాజకీయాలు చేసిన వైసీపీ శ్రేణులు, నేటికీ అదే ధోరణి కొనసాగిస్తున్నారు. చట్ట ప్రకారమే వైసీపీ సైకో ముఠాకు తగిన బుద్ధి చెబుతాం. 151సీట్ల నుంచి 11సీట్లకు పడిపోయినా వైసీపీనాయకుల్లో ఇంకామార్పు రాలేదు. జగన్‌ను చూసి భూమన, అంబటి, జోగి లాంటి నేతలు యథా రాజా తథా ప్రజా అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. తప్పు చేసి కులం కార్డు వాడటం సిగ్గుచేటని మంత్రి అనగాని తప్పుబట్టారు.

### రాష్ట్రాభివృద్ధికి ఊతమిచ్చేలా కేంద్ర బడ్జెట్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ద్వారా రాష్ట్ర అభివృద్ధికి అనుకూల వాతావరణం ఏర్పడింది. పోలవరం, అమరావతి నిర్మాణానికి నిధులు ఇవ్వడం, డేటా సెంటర్లు, హైస్పీడ్ ట్రైన్‌లకు నిధులు కేటాయించారు. పెట్టుబడులను ఆకర్షించేలా కేంద్ర బడ్జెట్ ఉంది. చంద్రబాబు, పవన్, లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోంది. సీఎం చంద్రబాబు రోజుకు 20 గంటలు రాష్ట్రం కోసం పనిచేస్తున్నారు. ఇలాంటి మంచి వాతావరణంలో బడ్జెట్ పై చర్చించకుండా కులాలు, మతాలు రెచ్చగొట్టే విధంగా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు, లోకేష్‌లు యజ్ఞం చేస్తుంటే... జగన్, సైకో ముఠా రాక్షసుల్లా అడ్డుపడుతున్నారని మంత్రి అనగాని మండిపడ్డారు.

### విధ్వంసం కాదు - అభివృద్ధే టీడీపీ ఎజెండా

తప్పు చేస్తే పార్టీతో సంబంధం లేకుండా ఎంతటివారినైనా చట్టం ప్రకారమే శిక్షిస్తాం. టీడీపీ శ్రేణులకు.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదు, దాడులు చేయడం మన పార్టీ సంస్కృతి కాదని సీఎం చంద్రబాబు స్పష్టంగా చెప్పారు. గత 45 ఏళ్ల టీడీపీ ప్రస్థానంలో ప్రతిపక్షంలో ఉన్నా అధికారంలో ఉన్నా అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేశాం. వైసీపీ బూతు రాజకీయాలను ప్రతి వేదికపై నిలదీద్దాం. ప్రజలకు వైసీపీ కుట్రలను తెలియజేద్దాం. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని హింసను రేకెత్తించడం మన సంస్కృతి కాదని అనగాని ఉద్బోధించారు.

### తప్పుడు కేసులని తేల్చేసిన కోర్టులు

దేశంలోనే గొప్ప నాయకుడు చంద్రబాబు నాయుడు. ఆయనపై గతంలో ఎన్నో తప్పుడు కేసులు పెట్టినా కోర్టులు అవన్నీ కొట్టివేశాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపేలా సీఎం చంద్రబాబు విజన్‌తో పనిచేస్తున్నారు. అభివృద్ధి చెందిన రాష్ట్రాలతో పోటీ పడుతూ పెట్టుబడులు సాధించారు. ప్రపంచ దిగ్గజ కంపెనీలను రాష్ట్రానికి తీసుకొచ్చారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా అవన్నీ తప్పుడు కేసులే అని కోర్టులు తీర్పులిచ్చాయి. దీనిని సహించలేక అల్లర్లు సృష్టించేందుకు జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని మంత్రి అనగాని స్పష్టం చేశారు.

# ఏపీకి నిధుల క్రెడిట్ సీఎం చంద్రబాబుదే

- కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యం
- తరచూ ఢిల్లీ వెళ్లి నిధులు రాబట్టిన ముఖ్యమంత్రి
- షీ మార్టుల ఏర్పాటుతో గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పన
- చేనేత, జౌళి రంగానికి ఎంతో మేలు
- రాయలసీమలోనూ 'బుల్లెట్' పరుగులు
- జిల్లాకో బాలికా హాస్టల్ ఏర్పాటు నిర్ణయం హర్షణీయం
- నిర్మలమ్మ బడ్జెట్‌పై మంత్రి సవిత



పెనుకొండ/శ్రీసత్యసాయి (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యతనిస్తూ నిధులు కేటాయింపు క్రెడిట్ అంతా సీఎం చంద్రబాబు దేనని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యంపై సీఎం చంద్రబాబు తరుచూ ఢిల్లీ వెళ్లి ప్రధాని నరేంద్రమోదీని, ఇతర కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి నిధులు రాబట్టారన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్నివర్గాల వారికీ అనుకూలమైనదని కొనియాడారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. నిర్మలా సీతారామన్ తొమ్మిదో పర్యాయం బడ్జెట్ ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. బడ్జెట్‌లో బాలికా విద్యకు, వ్యవసాయానికి, చేనేత, జౌళి రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ప్రతి జిల్లాలోనూ బాలికా హాస్టల్ ఏర్పాటు చేయడానికి కేంద్రం నిర్ణయించడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ హాస్టల్ ఏర్పాటుతో బాలికా విద్యాభివృద్ధికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. రూ.12లక్షల వరకూ ఆదాయ పన్ను మినహాయింపు, స్టాండర్డ్ డిడక్షన్ రూ.75 వేల వరకూ పెంపుదలతో ఉద్యోగులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. సామాన్య ఉద్యోగికి సైతం రూ.60వేల నుంచి రూ.లక్ష వరకూ లబ్ధిపొందుతుందన్నారు. గ్రామీణ మహిళల సాధికారతతో పాటు స్థానిక ఉత్పత్తులకు డిమాండ్ కలిగేలా మండల స్థాయిలో షీ మార్టులను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. షీ మార్టుల వల్ల గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పనతో ఆర్థిక భరోసా కలుగుతుందని మంత్రి సవిత ఆనందం వ్యక్తంచేశారు.

రాష్ట్రంలో గ్రామీణ రహదారుల నిర్మాణానికి రూ.500కోట్లు, రహదారులు, వంతెనల నిర్మాణానికి రూ.రూ.350 కోట్లు, తాగు, మురుగునీటి నిర్వహణకు రూ.800కోట్లు, పోలవరం ప్రాజెక్టుకు రూ.3,320కోట్లు, రాజధాని అమరావతికి రూ.1,128.91 కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. రాష్ట్రానికి నిధులు రాబట్టడం వెనుక సీఎం చంద్రబాబు ఎంతో కృషి ఉందని, ఈ క్రెడిట్ అంతా ఆయనదేనని మంత్రి సవిత తెలిపారు.

### చేనేత, జౌళి రంగానికి ఎంతో మేలు

బడ్జెట్‌లో చేనేత, జౌళి రంగానికి పెద్దపీట వేయడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. దేశంలో కొత్తగా మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారన్నారు. మహాత్మాగాంధీ గ్రామ్ స్వరాజ్‌పథకంలో భాగంగా ఖాదీ, హ్యాండ్లూమ్ రంగాలను బలోపేతం చేస్తామన్నారన్నారు. దేశవ్యాప్తంగా మెగా టెక్స్ టైల్స్ పార్కుల ఏర్పాటులో భాగంగా రాష్ట్రంలో ధర్మవరం, పిఠాపురం,మంగళగిరి పార్కుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందనున్నాయన్నారు. వాటితో రాష్ట్రంలో మరిన్ని టెక్స్ టైల్స్ పార్కులు, మెగా క్లస్టర్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు. చేనేతలకు 50ఏళ్లకే రూ.4వేల పెన్షన్ అందజేస్తున్నామన్నారు. రాబోయే ఏప్రిల్ ఫస్ట్ నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్ అందజేయనున్నామన్నారు.

### రాయలసీమలో 'బుల్లెట్' పరుగులు

రాయలసీమలో బుల్లెట్ ట్రైన్లు పరుగులు తీయనున్నాయని మంత్రి సవిత వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా దేశ వ్యాప్తంగా ఏడు బుల్లెట్ ట్రైన్ కారిడార్లు ఏర్పాటు చేయనుందని, వాటిలో మూడు కారిడార్లు ఏపీ మీదుగా వెళ్లనున్నాయని తెలిపారు. రాయలసీమలో బుల్లెట్ ట్రైన్లు ఆగేలా దుద్దేబండ, హిందూపురంలో స్టేషన్లను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనుందన్నారు. బుల్లెట్ ట్రైన్ల రాకపోకలతో రాయలసీమకు ఎంతో మేలు కలుగుతుందని, యువతకు, ఉద్యోగులకు, వ్యాపారులకు మరింత లబ్ధి కలుగనుందని తెలిపారు. రహదారుల అభివృద్ధిలో భాగంగా శ్రీసత్యసాయి జిల్లాలో రూ.270కోట్లతో సోమందేపల్లి-తూముకుంట నుంచి నాలుగు రహదారుల లైన్ల ఏర్పాటుకు కేంద్రం నిర్ణయించిందన్నారు. వికసిత్ భారత్ -2047 లక్ష్య సాధనలో భాగంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిందని మంత్రి సవిత తెలిపారు.

# వైసీపీ నేతలు నోళ్లు అదుపులో పెట్టుకోవాలి

- బైరెడ్డి చేసిన అరాచకాలు మర్చిపోయారా
- మీరు మర్చిపోయినా ప్రజలు మర్చిపోరు
- కల్తీ నెయ్యిలో ప్రజాకోర్టులో శిక్ష తప్పదు
- కమ్మ కార్పోరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి

మంగళగిరి(చైతన్యరథం): మేము అధికారంలోకి వస్తే ప్రజలను రప్ప రప్ప నరుకుతాం, చంపుతాం అని ప్రజలను బెదిరించే వైసీపీ పార్టీ ఇక ఈ జన్మలో అధికారంలోకి రాదని కమ్మ కార్పోరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి వ్యాఖ్యానించారు. గతంలో వైసీఎం రాక్షస పాలనను ప్రజలు మరో పది తరాలు గడిచినా మర్చిపోలేరు.. అధికారంలోకి వస్తే దాడులు చేస్తాం, పోలీసుస్టేషన్‌కు వెళితే అక్కడ మేమే ఉంటామంటూ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఆయన ప్రతిస్పందించారు. వైసీపీ నాయకుల నోళ్లు అదుపులో ఉంటే తెదేపా



కార్యకర్తల చేతులు, చేతలు కూడా పద్ధతిగా ఉంటాయని బదులిచ్చారు. వైసీపీ పాలనలో దళితులు, బడుగు బలహీనవర్గాలతో పాటు తెలుగుదేశం కార్యకర్తల హత్యలు, పార్టీ ఆఫీసు మీద దాడి మొదలైన దుశ్చర్యలు మర్చిపోయావా బైరెడ్డి? అని ప్రశ్నించారు. బైరెడ్డి మర్చిపోయినా ప్రజలు మర్చిపోరని హితవుపలికారు. సైకో పాలనను తిరిగి తెచ్చుకునే ఆలోచనలో ప్రజలు లేరని బైరెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. అంబటి వ్యాఖలను బైరెడ్డి ఖండిస్తున్నది లేనిది మొదట సమాధానం చెప్పి ఆ తరువాత ఏదైనా మాట్లాడాలని హితవుపలికారు. తిరుమల లడ్డూ కల్తీ అంశాన్ని పక్క దారి పట్టించడానికి జగన్ ఆదేశాలతో వైసీపీ నాయకులు ఈ డ్రామాకు తెరలేపారని వ్యాఖ్యా నించారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో తప్పు చేసిన వాళ్లందరికీ ప్రజా కోర్టు, దేవుడి కోర్టులో శిక్ష తప్పదన్నారు. తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంలో జగన్ తప్పులను సమర్థిస్తున్న వారికి అదే శిక్ష పడుతుందని స్పష్టం చేశారు.

# బూతులకు కథ, స్క్రీన్ ప్లే, డైరెక్షన్ జగన్‌రెడ్డే

- కూటమి పాలనలో జరుగుతున్న అభివృద్ధి సహించలేక కుట్రలు
- వైసీపీ నేతల వ్యాఖ్యలు చూసి సభ్యసమాజం చీదరించుకుంటోంది
- కల్తీ మద్యంతో ప్రాణాలు తీసిన జోగి.. బీసీ కార్డు వాడుకోవడం సిగ్గుచేటు
- పేదల బియ్యాన్ని పందికొక్కులా బొక్కిన పేర్ని నీతులు మాట్లాడుతున్నాడు
- చంద్రబాబు, లోకేశ్ గురించి తేడాగా మాట్లాడిన వారిని వదిలేది లేదు
- గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర




మచిలీపట్నం(చైతన్యరథం): రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అశాంతి రగల్చేందుకు వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని గనులు, భూగర్భ వనరులు,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. మచిలీపట్నం టీడీపీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. పలు సమస్యలపై అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైసీపీ భ్రష్టు పట్టిపోయింది. ఇష్టానుసారంగా మాట్లాడి ప్రజల్ని రెచ్చగొట్టి కులం, మతం ప్రాంతం పేరుతో చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఐదేళ్ల అరాచకం తర్వాత ప్రజలు ప్రస్తుతం ప్రశాంతంగా ఉన్నారు. పెట్టుబడులు వస్తున్నాయి. ఉద్యోగ ఉపాధి అవకాశాలతో యువత ఆనందంగా ఉన్నారు. అందుకే రాష్ట్రంలో అలజడులు సృష్టించడం కోసం దిక్కుమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారు. కల్తీ మద్యం తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన జగన్‌రెడ్డి.. సిగ్గు లేకుండా నారా లోకేశ్ గురించి తప్పుడు కూతలు కూస్తున్నాడు. మరోవైపు అంబటి రాంబాబు అంబోతులా రోడ్డుపై పడి విర్రవీగుతున్నాడు. వంగవీటి రంగా లాంటి మహనీయులతో పోల్చుకుంటూ రాష్ట్రంలో కులాల మధ్య అల్లర్లకు ప్లాన్ చేస్తున్నారు. పేదల బియ్యాన్ని పందికొక్కులా బొక్కేసిన పేర్ని నాని కూడా నీతులు వల్లిస్తున్నాడు. బియ్యం బొక్కేసి డబ్బు కట్టేస్తే నీతి మంతుడిని అయిపోయాను అనేలా వ్యవహరిస్తున్నాడు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీసిన జోగి రమేష్ తాను బీసీనని మాట్లా డ్డానికి సిగ్గుపడాలి. ఐదేళ్లు బీసీలపై దాడులు జరిగినపుడు, పీకలు కోసినపుడు ఎక్కడున్నావని ప్రశ్నించారు. వైసీపీ నాయకుల వ్యాఖ్యలు, నోటి దురుసు చూసి వీళ్లేం నాయకులని ప్రజలు చీదరించుకుంటున్నారు. టీడీపీ నాయకులు ఎంతో సంయమనంతో ఉన్నారు. మా కార్యకర్తల్లో ఆవేశం కట్టలు తెంచుకుంటే పరిస్థితిని ఊహించడం కూడా కష్టమనే విషయం వైసీపీ నేతలు గుర్తుంచుకోవాలి. రాష్ట్రం ప్రశాంతంగా ఉండడం జగన్ రెడ్డికి ఇష్టం లేదు. అభివృద్ధి చూసి జగన్‌రెడ్డి కుళ్లుకుంటున్నాడు. చంద్రబాబు కృషితో రాష్ట్రానికి భారీ మొత్తంలో పెట్టుబడులు వస్తుంటే చూడలేకపోతున్నారు. కులం, మతం ప్రాంతాల పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేయాలనుకుంటున్నారని ధ్వజమెత్తారు. గత ఐదేళ్లు అమరావతి, పోలవరం నిర్వీర్యం చేయాలనుకున్నాడు. తిరుమల దేవస్థానం ప్రసాదాన్ని కూడా కల్తీ చేసిన నీచుడు జగన్‌రెడ్డి. నెయ్యి కల్తీ గురించి వైసీపీ నేతలు మాట్లాడే ముందు.. నిబంధనలు ఎందుకు మార్చారో ముందు సమాధానం చెప్పాలి. తమ అనుయాయులకు కాంట్రాక్టులు కట్టబెట్టి జేబులు నింపుకోవడం కోసం నెయ్యి లేని నెయ్యి సరఫరా చేశారు. చుక్క పాలు సేకరించని డెయిరీలకు నెయ్యి సరఫరా కాంట్రాక్టులు కట్టబెట్టారు. ఇప్పుడు నిజాలు బయటకొస్తుండడంతో.. అరాచకాలకు పూనుకుంటున్నారు. జగన్‌రెడ్డి పాలనలో చేసిన అరాచకాలన్నీ ఒక్కొక్కటిగా బయటకు వస్తుండడంతో.. రోజుకో రచ్చ చేస్తున్నాడు. రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకుంటాం..అరాచకాలు సృష్టిస్తాం. కులాలు మతాలమధ్య చిచ్చు పెడతామని ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకునేది లేదు. తప్పు చేసిన ప్రతి ఒక్కరిపైనా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వైసీపీ నేతల భాషను ప్రజలు గమనించాలి



- ఐదేళ్ల జగన్ పాలనలో విధ్వంసమే తప్ప అభివృద్ధి లేదు
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో పురోగతిలో రాష్ట్రం
- 63 లక్షల మందికి రూ.33 వేల కోట్లతో పింఛన్లు
- విద్యుత్ ఛార్జీలు పెంచకూడదన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

బాపట్ల (చైతన్యరథం): తాత్కాలిక ప్రయోజనాల కోసం ఓటు వేస్తే రాష్ట్రానికి తీరని నష్టం వాటిల్లుతుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలో మంత్రి గొట్టిపాటి సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సబ్ స్టేషన్‌ను ప్రారంభించడంతో పాటు అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైన్లకు శంకుస్థాపన చేశారు. ముందుగా యుద్ధనపూడి మండలం, యనమదలలో రూ.4.65కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు. అదే గ్రామంలో రూ.65 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభించారు. రూ.1.40 కోట్లతో నిర్మాణం చేపట్టనున్న బల్లికురవ–పోలూరు రోడ్డుకు, రూ.62 లక్షలతో నిర్మించే సైడ్ డ్రైన్లు, సీసీ రోడ్లకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.6కోట్లతో ఎన్‌హెచ్ 16లో ఇసుకదర్శి నుంచి వలపర్ల ఎంఎస్ఎంఈ ఎస్ఈజెడ్ వరకు తారు రోడ్డు నిర్మాణానికి మంత్రి గొట్టిపాటి రవి కుమార్ శంకుస్థాపన చేశారు.

### జగన్ ఐదేళ్ల పాలనలో విధ్వంసమే

ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్‌ను సర్వనాశనం చేశాడని విమర్శించారు. రాజధాని ఏది అంటే చెప్పుకోవడానికి కూడా లేని పరిస్థితి తీసుకొచ్చాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు సంక్షేమం అందిస్తూ, అమరావతిని అభివృద్ధి చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు, వాడుతున్న భాషను ప్రజలు కూడా గమనించాలని ఆయన కోరారు.

### విద్యుత్ ఛార్జీలు పెంచబోం

విద్యుత్ ఛార్జీలు పెంచకూడదన్న సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. లో ఓల్టేజ్ సమస్యలు లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా సబ్ స్టేషన్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి విద్యుత్ ఉత్పత్తి చేయకుండా., ప్రైవేటు వ్యక్తుల నుంచి అధిక ధరలకు కొనుగోలు చేసి ప్రజలపై రూ.30 వేల కోట్ల భారం మోపారని విమర్శించారు. పేదలకు ఇచ్చే సామాజిక పెన్షన్‌ను రూ.1000 పెంచడానికి కూడా జగన్‌కు ఐదేళ్లు పట్టిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

70శాతం పూర్తయిన పోలవరాన్ని గత వైసీపీ ప్రభుత్వం పూర్తి చేసినట్లయితే వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యేదన్నారు. ధ్వంసం అయిన విద్యుత్ వ్యవస్థను ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నామన్నారు. 13పైసలు ట్రూ డౌన్ చేయడమే కాకుండా, కష్టసాధ్యమైనా యూనిట్‌కు రూ.1.19 పైసలు వరకు తగ్గించే విధంగా చర్యలు చేపడుతున్నామని మంత్రి గొట్టిపాటి తెలిపారు.

63 లక్షల మందికి రూ.33 వేల కోట్లను పింఛన్ల రూపంలో అందిస్తున్నామని వివరించారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక్కరికే పరిమితమైన తల్లికి వందనం ఆర్థిక సహాయాన్ని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అర్హులైన పిల్లలు అందరికీ అందిస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో పాటు పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## గిరిజను సమగ్ర అభివృద్ధికి పెద్దపీట



- భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలకు ప్రణాళిక
- స్త్రీశిశు, గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి

మంగళగిరి(చైతన్యరథం): తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ఎస్టీ సెల్ కమిటీ ముఖ్యనాయకుల సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.దారునాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతి థులుగా గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూట మి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న గిరిజనుల సంక్షేమం–అభివృద్ధి, విద్య–వైద్యం, ఉపాధి లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు గిరిజన ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలోకి తీసు కుపోయే విధంగా భవిష్యత్‌లో ఇంకా పెద్ద ఎత్తున ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. అరకు, పాడేరు, రంపచోడవరంలో కాఫీ, జీడిపప్పు, రబ్బరు ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

### కులాల మధ్య చిచ్చు పెట్టాలని వైసీపీ చూస్తోంది

రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.దారునాయక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎస్టీలకు పెద్దపీట వేస్తూ అనేక కార్యక్రమాలు చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో రోడ్లు అభివృద్ధి, తాగునీటి సౌకర్యాలకు అనేక నిధులు సమకూర్చినట్లు తెలిపారు. వైసీపీ పార్టీ కులాల, మతాలు, ప్రాంతాల్లో చిచ్చుపెట్టి జనాల మధ్య విద్వేషం రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంతోనే ఎస్టీల సమగ్ర అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు కొన్ని సూచనలు మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది. స్పందించిన మంత్రి అన్ని విషయాలు పరిగణనలోకి తీసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన ట్రైకర్ చైర్మన్ బురగం శ్రీనివాస్, ఎం.సుబ్బయ్య, కాశీయ నాయక్, పి.వెంకటప తి, రావెల కొండలు, ఎస్.సోమలనాయక్, సవర మాలయ్య, నిమ్మల కోర, మొగిలి కల్లయ్య, కళావతి, గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్లు, రాష్ట్రస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# పని చేయించుకుని జీతాలు ఎగ్గొట్టారు

- వైసీపీ మాజీ జెడ్పీటీసీపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు
- గత ప్రభుత్వంలో వారసత్వ భూమి కబ్జా
- డ్వాక్రా మహిళల సాగు భూమిపై మాజీ సర్పంచ్ కన్ను
- న్యాయం చేయాలని ప్రజావినతుల్లో బాధితుల గోడు
- అర్జీలు స్వీకరించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి, సత్తిబాబు



మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో గుంటూరు జిల్లా నల్లపాడుకు చెందిన చెందిన బాలకృష్ణ తన సమస్యను వివరిస్తూ వినతిపత్రం ఇచ్చాడు. తమకు జీతం ఇవ్వకుండా వైసీపీ నాయకుడు ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఫిర్యాదు చేశారు. తాను, తన భార్య గత మూడేళ్లుగా ఒక వైసీపీ మాజీ జెడ్పీటీసీ వద్ద పని చేశాం. తమకు రావాల్సిన జీతాలను ఇవ్వకుండా అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేశారు. ఇదే సమయంలో ఏడేళ్ల కుమారుడికి బ్లడ్ క్యాన్సర్ రావడంతో చికిత్స అందించడానికి కష్టాలు ఎదుర్కొన్నాం. చివరికి తమ బిడ్డ ప్రాణాలు కోల్పోయాడు జిల్లా పోలీసు అధికారులను ఆశ్రయించినా న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని నేతలు మహిళా, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఏపీ శెట్టి బలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబుకు అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు.

### గత ప్రభుత్వంలో భూమి ఆక్రమించారు..

పల్నాడు జిల్లా మాచర్ల మండలం రాయవరం గ్రామానికి చెందిన కామిశెట్టి చెన్నకేశవరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని సర్వే నెం. 363లో 2.50 ఎకరాల భూమి తమ పూర్వీకుల నుండి 1995 నుంచి తనకు వారసత్వంగా సంక్రమించింది. ఈ భూమిని సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నానని, 2009లో తన భార్య కామిశెట్టి లక్ష్మీ నర్సమ్మ పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నాను. ఈ భూమిని మాచర్ల సొసైటీ బ్యాంక్, అలాగే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో తనఖా పెట్టి రుణాలు పొందినట్లు, వాటికి సంబంధించిన అన్ని ఆధారాలు తన వద్ద ఉన్నాయని చెప్పారు. 2022 వరకు ఆస్తి తన భార్య పేరుమీదే ఉన్నట్లు రికార్డులు ఉన్నప్పటికీ, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కొందరు వ్యక్తులు అధికారుల అండతో కామిశెట్టి హైమావతి పేరుమీద 1.50 ఎకరాలు అక్రమంగా నమోదు చేయించారు. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో తన భార్య పేరుమీద కేవలం 1.00 ఎకరం మాత్రమే చూపుతుంది. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### వైసీపీ నాయకుడి భూ ఆక్రమణ యత్నం

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి మండలం పెద్దపట్టపుపాలెం గ్రామానికి చెందిన సునీత, తిరుపతమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో 1998వ సంవత్సరంలో నందమ్మపాలెం కాలువ ఇవతల భాగంలో ఉన్న పోరంబోకు భూమిని డ్వాక్రా గ్రూపు మహిళలమంతా కలిసి దాదాపుగా రూ.20 లక్షలు ఖర్చు చేసి చదును చేసి సాగుబడి భూమిగా మార్చుకున్నాం. పొదుపు గ్రూపుల పేర్లపై పట్టాలు మంజూరు చేస్తామని అధికారులు చెప్పారు. 13 డ్వాక్రా గ్రూపులకు చెందిన 40-50 మంది సభ్యులకు మాత్రమే పట్టాలు మంజూరయ్యాయి. దానికి సంబంధించినగా మాకు జన్మభూమి పథకం రిజిస్టర్ నెం.7/06/06/98, అలాగే సర్వే నెంబర్లు 457-5, 369 కేటాయించినట్లు సమాచారం అందించారు. ఈ పరిస్థితుల్లో అప్పటి మాజీ సర్పంచ్, ప్రస్తుత వైసీపీ నేత బినామీల పేర్లపై ఈ భూములను అక్రమంగా ఆక్రమించుకున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతానికి పోర్టు రావడంతో భూమి విలువ పెరిగిన నేపథ్యంలో తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి అక్రమంగా పట్టాలు మంజూరు చేయించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

### వైసీపీ నేతల అండతో దౌర్జన్యం

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం అహోబిలం గ్రామానికి చెందిన కుమ్మిర బాలుడు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో తమకు చట్టబద్ధంగా వచ్చిన ఇంటి, వ్యవసాయ భూమిపై హక్కులు ఉన్నప్పటికీ దాయాదులు రాజకీయ బలాన్ని అడ్డుపెట్టుకు ని వైసీపీ గుండాలతో కలిసి దాడులకు పాల్పడి భయభ్రాంతులకు గురి చేసి అక్రమంగా ఆక్రమణకు దిగారు. ఇంటిని కూల్చివేయడం వల్ల కుటుంబం నిరాశ్రయ స్థితికి చేరిందని పొలాన్ని కోల్పోవడంతో జీవనోపాధి పూర్తిగా దెబ్బతింది. ఈ ఘటనపై సంబంధిత అధికారులను, పోలీసులను పలుమార్లు ఆశ్రయించినా సరైన న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### నిషేధిత జాబితాలో భూమి

కృష్ణా జిల్లా గన్నవరం మండలం సూరంపల్లి గ్రామానికి చెందిన కోటేశ్వరి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్లు 192/1, 192/9లో మొత్తం 3.09 ఎకరాలు భూమి తమ కుటుంబానికి చట్టబద్ధంగా ఉంది. ఈ భూమి తమ అమ్మాయికి పసుపు కుంకుమ కింద ఇచ్చారు. అయితే ఆన్‌లైన్ "మీ భూమి" వెబ్‌సైట్‌లో భూమి వివరాలు పరిశీలించగా ఈ భూమి నిషేధిత జాబితాలో ఉన్నట్లు చూపిస్తోంది.. దీనివల్ల తమ భూమికి సంబంధించిన హక్కులు వినియోగించుకోవడంలో రికార్డులు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. కావునా తమయందు దయవుంచి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

### మస్కట్‌లో చిక్కుకుపోయిన మహిళ


తిరుపతి జిల్లా చిట్వేలి మండలం కేవీఆర్‌ఆర్ పురం గ్రామానికి చెందిన దిలీప్‌కుమార్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ అమ్మ గౌరవమ్మ జీవనోపాధి నిమిత్తం దాదాపు ఒక సంవత్సరం క్రితం మస్కట్‌కు వెళ్లినప్పటికీ అక్కడి ఏజెంట్లు ఆమెకు మెడికల్ పరీక్షలు, సివిల్ ఐడి వంటి తప్పనిసరి ప్రక్రియలు పూర్తి చేయకుండా మోసం చేశారు. అంతేకాకుండా ఆమె పాస్‌పోర్టును కూడా ఏజెంట్లు తీసుకుని ఇవ్వకుండా నిర్బంధించారు. ప్రస్తుతం ఆమె అత్యంత అసహాయ స్థితిలో మస్కట్‌లోని భారతీయ దౌత్య కార్యాలయం వద్ద ఆశ్రయం పొందుతున్నప్పటికీ అవసరమైన పత్రాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు మానవతా దృక్పథంతో స్పందించి స్వదేశానికి తీసుకువచ్చే ఏర్పాట్లు చేయాలని కోరాడు.





# రెచ్చగొట్టినందునే ప్రజలు తిరగబడ్డారు

- అంబటి వ్యాఖ్యలపై రగిలిపోతున్నారు
- కల్తీ నెయ్యిపై అసెంబ్లీలో చర్చకు రావాలి
- జగన్‌రెడ్డికి మంత్రి గుమ్మడి సంధ్యారాణి సవాల్




అమరావతి(చైతన్యరథం): భరిస్తున్నాం కదా అనే విపరీత ధోరణితో రెచ్చిపోతే సహించమని చాటేందుకే ప్రజలు అంబటి వ్యాఖ్యలపై తిరగబడ్డారని స్త్రీ శిశు సంక్షే మశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. ఏడాదిన్నర నుంచి చంద్రబాబు వైసీపీ తిట్టులు, అవమానాలు, బూతులు అరాచకాలు భరిస్తుండటం చూసి ప్రజలు కడుపుమంటతో రగిలిపోతున్నారు. పవిత్ర మైన తిరుమల లడ్డూ కల్తీ అంశాన్ని మళ్లించేందుకే వైసీపీ నేతలు దిగజారుడు భాష మాట్లాడుతున్నారు. క్లీన్ చిట్ అంటే ఏమిటో చంద్రబాబుని చూసి వైసీపీ నేర్చు కోవాలి. ఏ తప్పు చేయకుండా అన్యాయంగా 53 రోజులు జైల్లో చంద్రబాబుని నిర్బంధించారనేది ఈడీ ఛార్జ్‌షీట్‌తో బట్ట బయలైంది. ప్రజాస్వామ్యం అంటే బుద్ధి, జ్ఞానం, విలువ వైసీపీకి లేదు. అందుకే అంబటి రాంబాబు లాంటి వాడిని బూతు లు తిట్టడానికి వదిలారు.హిందూమతంపై కోపం కాబట్టే జగన్ తిరుమల లడ్డూలో రసాయనాలు వాడించి కల్తీ చేశారు.చేసిన తప్పు బయటపడేసరికి విషయాన్ని దారి మళ్లించేందుకు బూతులు భాష మాట్లాడు తున్నారు. ఎన్ని డైవర్షన్ రాజకీయాలు చేసినా తిరుమల శ్రీవారికి చేసిన పాపాన్ని ప్రజలు మర్చిపోరు.

ఆస్తి కోసం తల్లి, చెల్లిని గెంటేసిన వాడు ఆడబిడ్డల రక్షణ పై మాట్లాడటం హాస్యాస్పదం. తిరుమల లడ్డూనే కల్తీ చేసి, బాబాయ్‌నే హత్య చేయించిన తనకు తల్లి.. చెల్లి కూడా లెక్కలేదని జగన్ చాటాడు. డైవర్షన్ పాలిటిక్స్ పక్కన పెట్టి దమ్ముంటే 11వ తేదీన 11 మందితో జగన్ అసెంబ్లీలో చర్చకు రావాలి. గవర్నర్ ప్రసంగం అయ్యాక అదేరోజు 11 గంటలకు కల్తీ నెయ్యిపై చర్చకు జగన్ రావాలని సవాల్ విసిరారు.

# 18, 19 తేదీల్లో విశాఖలో యుద్ధ నౌకల సమీక్ష

- రానున్న వివిధ దేశాల నౌకలు, ప్రతినిధులు
- రెండోసారి ఆతిథ్యం ఇవ్వనున్న సాగరతీరం
- హాజరుకానున్న రాష్ట్రపతి, గవర్నర్, సీఎం, రక్షణమంత్రి
- ఏర్పాట్లపై తూర్పునావికాదళ చీఫ్, సీఎస్ సమీక్ష



అమరావతి(చైతన్యరథం): విశాఖపట్నంలో ఈనెల 18న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ(ఐఎఫ్ఆర్), 19న మిలాన్–2026 జరగ నున్నాయి. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌తో విశాఖ పట్నం తూర్పు నావికాదళం చీఫ్ ఆఫ్ నావల్ కమాండ్ వైస్ అడ్మిరల్ సుశీల్ మీనన్(వీఎస్ఎం), ఇతర నౌకాదళ అధికారులు సమా వేశమై చర్చించారు. ఈ అంతర్జాతీయ నౌకాదళ సమీక్ష (ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూలో దేశ విదేశాల నుంచి పెద్దఎత్తున నౌకలు, ఎయిర్ క్రాఫ్టులు పలువురు ప్రతినిధులు హాజరు కానున్నారని సీఎస్‌కు వివరించారు. ముఖ్యంగా శ్రీలంక, ఇరాన్ తదితర 19 దేశాలకు చెందిన నౌకలు, సుమారు 4 వేల మంది వరకూ ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. అలాగే అమెరికా, జర్మనీ, ఫ్రాన్స్ దేశాలకు చెందిన మూడు నౌకలు 150 మంది వరకూ ప్రతినిధులు పాల్గొననున్నారని చెప్పారు. మన దేశానికి సంబంధించి 90 నౌకలు, 45 ఎయిర్ క్రాఫ్టులు, సుమారు 600 మంది ప్రతినిధులు పాల్గొననున్నారని చెప్పారు. ఈనెల 18న విశాఖపట్నం సముద్రతీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ, 19న సిటీ పరేడ్ ఉంటాయన్నారు. ఈ ఫ్లీట్ రివ్యూకు రాష్ట్రపతి ద్రౌపతిముర్ము, గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరవుతారని, మిలాన్‌కు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ఇంటర్నేషనల్ సిటీ పరేడ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు తదితర ప్రముఖులు హాజరవుతారని వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ విశాఖలో జరిగే అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ, మిలాన్–2026 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలను పూర్తిస్థాయిలో అందించడం జరుగుతుందని తూర్పు నౌకాదళ అధికారులకు చెప్పారు. ఇందుకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులకు సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్ర మానికి రాష్ట్రపతి, రక్షణ మంత్రి, గవర్నర్, ముఖ్యమంత్రి వంటి వీవీఐపీలు హాజరు అవుతున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా తగిన బందోబస్తు ఇతర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

### ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ అంటే..

భారత రాష్ట్రపతి తన హయాంలో నౌకాదళ సామర్థ్యాన్ని ఒకసారి సమీక్షిస్తారు. దానినే ప్రెసిడెంట్ ఫ్లీట్ రివ్యూ అంటారు. ఇంటర్నే షనల్ ఫ్లీట్ రివ్యూ అంటే దేశ నౌకాదళంతో పాటు పొరుగు దేశాలకు చెందిన నౌకలు పాల్గొంటాయి. ఈ సందర్భంగా ఆయా దేశాలకు చెందిన నౌకల సామర్థ్యాలను రాష్ట్రపతి సమీక్షిస్తారు. ఈ కార్యక్రమంలో కీలకమైన యుద్ధనౌకలు, సబ్‌మెరైన్లు పాల్గొంటాయి.

### మిలాన్ అంటే..

వివిధ దేశాలకు చెందిన నౌకాదళాలు ప్రదర్శనలో పాల్గొంటాయి. సముద్ర కార్యకలాపాల్లో పరస్పర సహకారం, సామర్థ్యాన్ని బలోపేతం చేసుకోవడానికి ఉద్దేశించి నిర్వహించే కార్యక్రమమే మిలాన్. ఆయా దేశాలకు చెందిన సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారు. ఈ సమావేశంలో రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు, ప్రోటోకాల్ అదనపు డైరెక్టర్ మోహన్‌రావు పాల్గొన్నారు. వర్చువల్‌గా టీఆర్అండ్‌బీ స్పెషల్ సీఎస్ కృష్ణబాబు, ఐజీ ఆపరేషన్స్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# కక్షతో చంద్రబాబుపై తప్పుడు స్కిల్ కేసు

- మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్ కింద సీఐడీ వాపసు తీసుకుంది
- నైతిక విలువలు ఉంటే జగన్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



మంగళగిరి(చైతన్యరథం): రాష్ట్రాన్ని గతంలో వివిధ సామాజిక వర్గాలకు చెందిన వారు ముఖ్యమంత్రులుగా పరిపా లించారు.. ప్రజలకు సేవ చేయడంలో, రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వాలు పోటీ పడ్డారు.. అయితే 2019లో జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాష్ట్రంలో కక్ష,కార్పణ్యం, ద్వేషం, అరాచకం, అప్రజాస్వామిక చర్యలు, రాజ్యాంగ విరుద్ధ పాలన, అవినీతి చోటు చేసుకున్నాయని టీడీపీ నేత వర్ల రామయ్య ధ్వజమెత్తారు. వీటన్నింటికీ మించి ఫ్యాక్షనిజం రాజకీయాల్లోకి ప్రవే శించిందని తెలిపారు. ఈ కక్షపూ రిత రాజకీయాల్లో భాగంగానే అప్పటి ప్రతిపక్ష నాయ కుడు చంద్రబాబుపై స్కిల్ డెవలప్ మెంట్ కేసు పేరుతో తప్పుడు కేసు నమో దు చేసి 53రోజులు జుడిషియల్ కస్టడీకి పంపి కక్ష సాధించారు. సీమన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు సంబంధించి ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ విడుదల చేసిన నిధులు చంద్రబాబుకు, ఆయన కుటుంబసభ్యులకు, ఆయనకు సంబంధిం చిన ఖాతాలకు వెళ్లలేదని ఆయన ఎన్నిసార్లు స్పష్టం చేసినా జగ న్‌రెడ్డి వినకుండా రాజకీయ ప్రత్యర్థిని శత్రువుగా భావించి ఏదైనా సరే అరెస్ట్ చేయాలన్న దురుద్దేశంతో జైలులో పెట్టారని ధ్వజమెత్తారు.

### మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్

సీఐడీ దర్యాప్తులో డిజైన్‌టెక్‌కు చెల్లించిన నిధులు ఏ ప్రజాసేవకుడికి, చంద్రబాబుకు, ఇతర నిందితులకు వెళ్లలేదని.. ప్రతి రూపాయి అకౌంటెడ్ అని స్పష్టంగా తేల్చింది. అందువల్ల ఈ కేసును "మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్" కింద కేసు వాపస్ తీసుకున్నారు. అదే విధంగా ఈ కేసులో దర్యాప్తు చేస్తున్న ఈడీ కూడా ఈ కేసులో చంద్రబాబుకు ఏ సంబంధం లేదని స్పష్టం చేశారు. చంద్రబాబు జీవితంలో 53 విలువైన రోజుల కాలాన్ని జగన్‌రెడ్డి తన కక్ష సాధింపుల కోసం దుర్వినియోగం చేశారు. జైల్లో కనీస సౌకర్యాల కోసం కూడా కోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి కల్పించి కక్ష రాజకీయాలకు దారితీశారు. చంద్రబాబు జైలులో ఉన్న 53 రోజుల్లో ఆయన రాష్ట్రానికి చేసిన సేవను రాష్ట్ర ప్రజలందరూ గుర్తుచేసుకున్నారని వ్యాఖ్యానించారు.

### నిజాయితీపరుడిపై కక్ష

ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన అరాచకాలను రాష్ట్ర ప్రజలు చూశారు. శాసనసభలో మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు ప్రజలే 11 సీట్లతో తీర్పు నిచ్చారు. తప్పుడు కేసు పెట్టి చంద్రబాబు జీవితంలో 53 రోజులు దొంగిలించడం నేరం. అరెస్టు సమయంలో నిజాయి తీపరుడైన నాయకుడిని ఎందుకు జైలులో పెట్టారని ప్రపంచవ్యాప్తంగా అరెస్టుకు వ్యతిరేకంగా 108 దేశాల్లో నిరసనలు చేశారు. ఇప్పటికైనా జగన్మోహన్‌రెడ్డికి నైతిక విలువలు ఉంటే చంద్రబాబు, ఆయన కుటుంబం, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# కానూరు - నడిపల్లికోట రోడ్డు విస్తరణ

- పనులను పరిశీలించిన మంత్రి కందుల దుర్గేష్
- విస్తరణకు అదనంగా రూ.15 లక్షలు మంజూరు
- అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదని వెల్లడి..
- నిడదవోలు అభివృద్ధికి కట్టుబడి ఉంటామని స్పష్టం



నిడదవోలు(చైతన్యరథం): నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో అహర్నిశలు కృషి చేస్తున్నామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలంలోని 1.4 కి.మీల పొడవైన కానూరు – నడుపల్లికోట రహదారి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కూటమి శ్రేణులతో కలిసి సంబంధిత రహదారిపై బైక్‌ను నడిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న కానూరు–నడిపల్లికోట రహదారి సమస్యను నాబార్డు నిధుల నుంచి రూ.1.50 కోట్లతో పరిష్కరిస్తు న్నామన్నారు. ప్రస్తుతం ఉన్న 3.75 మీటర్ల రోడ్డును 5.5 మీటర్ల కు విస్తరిస్తున్నామని, అయితే కల్వర్టు సమీపంలో కూడా 3.75 మీటర్ల రోడ్డును కూడా 5.5 మీటర్లకు విస్తరించాలని స్థానిక కూటమి నాయకులు, ప్రజలు కోరగా వారి విన్నపం సమంజసమ ని భావించి తక్షణమే ఆదేశాలు జారీ చేశాం. ఇందుకు అయ్యే అదనపు రూ.15 లక్షల వ్యయాన్ని మండల నిధులు, ఇతర నిధుల నుంచి కేటాయించి పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. అలాగే, కాంపోనెంట్ ప్లాన్‌లో లేకపోయినప్పటికీ ప్రజల సౌకర్యార్థం అప్రోచ్ రోడ్డు, బాక్స్ కల్వర్టు పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నిడదవోలు నియోజకవర్గానికి భారీగా నిధులు తీసుకువచ్చినట్లు వివరించారు. అందులో భాగంగా నడుపల్లికోటకు రూ.80 లక్షల విలువైన సీసీ రోడ్లు మంజూరు చేయించామని, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ. 11 కోట్లతో గ్రామీణ లింక్ రోడ్ల మరమ్మతులు చేపట్టామన్నారు. అదే విధంగా ఆర్ అండ్ బీ శాఖ నుంచి రూ.28 కోట్ల నిధులతో రహదారుల నిర్మాణంతో పాటు మరో రూ.28 కోట్ల నాబార్డు నిధుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామని త్వరలోనే ఆ పనులు కూడా ప్రారంభమవుతాయని వివరించారు.

# శ్రీవారి సేవలో దివ్యాంగ మహిళా క్రికెట్ జట్టు

- ఎం.ఎస్.రాజు నేతృత్వంలో శ్రీవారి దివ్యదర్శనం
- మా జన్మలో ఇలాంటి దర్శనం ఎన్నడూ జరగలేదు
- భావోద్వేగానికి గురైన టీమ్ కెప్టెన్ దీపిక



తిరుమల(చైతన్యరథం): తిరుమల తిరుపతి దేవస్థానంలో భారత అంధ మహిళల టీ–20 ప్రపంచకప్ టీమ్ సభ్యులు కలియుగ ప్రత్యక్షదైవం వెంకటే శ్వరస్వామి వారిని సోమవారం దర్శించు కున్నారు. మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు, శ్రీసత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు నేతృత్వంలో క్రికెట్ టీమ్ కెప్టెన్ దీపిక, టీమ్ సభ్యులు శ్రీవారి దివ్యదర్శనం చేసుకున్నారు. శ్రీవారికి క్రికెట్ టీమ్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీవారి ప్రసాదాలను అర్చకులు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు. దర్శనం అనంతరం మీడియాను ఉద్దేశించి టీమ్ కెప్టెన్ దీపిక మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. మా జీవితంలో ఎప్పుడూ ఈ విధంగా శ్రీవారిని దర్శించుకోలేదని, అలాంటి దర్శన భాగ్యాన్ని మా ఎమ్మెల్యే, నా అన్న ఎం.ఎస్.రాజు కల్పించారని కృతజ్ఞతలు తెలిపారు.

## స్కిల్ కేసులో కడిగిన ముత్యంలా చంద్రబాబు : మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్



అనకాపల్లి (చైతన్యరథం): నిప్పుకు చెద పట్టదు, నీతికి కాలం చెల్లదు, స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఇదే మరోసారి బుజువైందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఎలాంటి సంబంధం లేని కేసును నాడు జగన్‌రెడ్డి అన్యాయంగా ఇరికించి 53 రోజులు జైల్లో నిర్బంధించారని మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్ వ్యాఖ్యానించారు. ఏసీబీ, ఈడీ విచారణలో ఎటువంటి ఆధారాలు లేవని, ఈడీ కుండబద్దలు కొట్టి చెప్పడం, చంద్రబాబునాయుడు నీతి నిజాయితీకి అద్దం పట్టిందని, చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వచ్చినట్టైయిందన్నారు. చంద్రబాబునాయుడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు గత తెలుగుదేశం ప్రభుత్వంలో అక్రమాలు జరిగాయని నాటి వైసీపీ ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసుల్లో ఎటువంటి ఆధారాలు లేవని, కేవలం రాజకీయ కక్ష సాధింపులతోనే నాడు చంద్రబాబును వేధించారని నాగజగదీష్ అన్నారు. నాడు జగన్మోహన్‌రెడ్డి అండ్ కో ఎన్ని కుట్రలు పన్నిన చివరకు సత్యమే గెలిచిందని నాగ జగదీష్ హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు దేశ, విదేశాల్లో ప్రధాని మోదీ చేత కూడా ప్రశంసలు అందుకుంటున్నారని, ఇది జీర్ణించుకోలేని జగన్‌రెడ్డి పేర్ని నాని, అంబటి రాంబాబు, జోగి రమేష్, రోజారెడ్డి, గుడివాడ అమర్నాథ్ లాంటివారు జగన్‌రెడ్డి ప్రాపకం కోసం ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. వైసీపీ నాయకుల మాటలకు ప్రజల్లో విలువ లేదని తప్పుడు పనులు చేసిన వారు ఎప్పటికైనా జైలు శిక్ష అనుభవించక తప్పదని బుద్ధ నాగజగదీష్ హెచ్చరించారు.

## ప్రజల ఆస్తులకు ప్రభుత్వ రాజముద్ర

**●భూవివాదాలు లేకుండా స్పష్టమైన భూ హక్కులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం : ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి**



శృంగవరపుకోట (చైతన్యరథం): ప్రజల ఆస్తులకు ప్రభుత్వ రాజముద్రతో భూ వివాదాలు లేకుండా స్పష్టమైన భూ హక్కులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి వ్యాఖ్యానించారు. సోమవారం ఎస్.కోట మండలం మండలం ఉసిరి గ్రామంలో జరిగిన "మీ భూమి - మీ హక్కు" ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉసిరి గ్రామంలో పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... "మీ భూమి - మీ హక్కు" (మీ భూమి మీ హక్కు) అనే భావనతో, ప్రభుత్వ రాజముద్ర (అధికారిక ముద్ర)తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేయడం జరుగుతుందని రైతులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమం సాధారణంగా భూమి రికార్డులు, హక్కులకు సంబంధించిన ప్రభుత్వ ఉపక్రమంలో భాగం "పట్టాదారు పాస్ పుస్తకం" అనేది భూమి యాజమాన్యాన్ని రుజువు చేసే ఒక ముఖ్యమైన శాశ్వత డాక్యుమెంట్ అని తెలిపారు. ప్రభుత్వ ముద్రతో కూడిన ఈ పుస్తకాలను భూమి యజమానులకు పంపిణీ చేయడం వలన, భూమి హక్కుల భద్రత కల్పించడం జరుగుతుందన్నారు. భూమి రికార్డులు అధికారికం మరియు స్పష్టంగా ఉంటాయని, భూమి లెక్కలు నవీకరించబడి, వ్యతిరేక దావాల నుండి రక్షణ లభిస్తుందన్నారు. నాడు జగన్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనే దారుణమైన పాలసీతో ప్రజల భూములు కొట్టేయాలని చూశారని, ప్రజల ఆస్తులపై ఆయన బొమ్మలు వేసుకోవడంతో పాటు ప్రజల సొమ్మును దిగమింగారని అన్నారు. కాబట్టే ప్రజలు మొన్నటి ఎన్నికల్లో వైసీపీని పాతాళానికి తొక్కేసారని అన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే వెలగపూడి శంకుస్థాపన



విశాఖపట్నం (చైతన్యరథం): కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండింటిని సమపాళ్లలో అందిస్తున్నామని, అభివృద్ధి కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టడం జరుగుతుందని నియోజకవర్గ వెలగపూడి రామకృష్ణబాబు వ్యాఖ్యానించారు. సోమవారం స్థానిక 10వవార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, రాష్ట్ర పార్టీ నాయకులు ఒమ్మి సన్యాసిరావు ఆధ్వర్యంలో జీవీఎంసీ నిధులతో కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, 12వ వార్డు ఇన్‌ఛార్జ్ అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు, బీజేపీ అధ్యక్షులు దొంతల రమణ, ప్రధాన కార్యదర్శి, వేమల వెంకటరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మద్దిల రాజేష్, యూనిట్ ఇన్‌ఛార్జ్ నమూలు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ గుర్తింపును రద్దు చేయాలి : గంటా శ్రీనివాసరావు

**● సంస్కారహీనంగా బూతులు వాడే వైసీపీ నేతలు చరిత్ర హీనులుగా నిలిచిపోతారు**



మధురవాడ (చైతన్యరథం): జీవీఎంసీ మధురవాడ జోనల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పట్ల అధికారులు స్పందిస్తున్న తీరు ఆయన పరిశీలించారు. వేదికకు వచ్చిన ప్రజలతో మాట్లాడి సమస్యల పరిష్కారం వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. వీధి దీపాలు, రోడ్లు, డ్రైనేజీలు, డెబ్రీస్ తొలగింపు, మంచినీటి సరఫరా తదితర అంశాలపై 39 ఫిర్యాదులు వచ్చాయి. వీటన్నింటికి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపించాలని అధికారులను ఆదేశించారు. జోనల్ కమిషనర్ అయ్యప్పనాయుడు, ఏసీపీ శాస్త్రి, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, గరే గుర్నాథ్, నమ్మి రమణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**బూతుల సంస్కృతి వైసీపీ డీఎన్ఏలోనే ఉందని, సభ్య సమాజం తలదించుకునేలా**

వ్యవహరిస్తున్న ఆ పార్టీ గుర్తింపును రద్దు చేయాలని ఎలక్షన్ కమిషన్‌కు లేఖ రాయనున్నట్టు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశంలోనే సీనియర్ నాయకుడైన సీఎం చంద్రబాబును ఉద్దేశించి వైసీపీ అధ్యక్షుడు జగన్ ఉపయోగిస్తున్న పదజాలాన్ని విన్న ప్రజలు మండిపడుతున్నారని చెప్పారు. జగన్ పలు సందర్భాల్లో చేసిన వ్యాఖ్యలను ల్యాప్ టాప్లో ప్రదర్శించారు. జగన్ సతీమణి భారతిపై సోషల్ మీడియాలో తప్పుడు పోస్టు పెట్టిన వారిని టీడీపీ నుంచి సస్పెండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు సరైన భాషను వాడాలని, సంస్కార హీనంగా బూతులు వాడే వైసీపీ నేతలు చరిత్ర హీనులుగా నిలిచిపోతారని హెచ్చరించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బోనెల




పార్వతీపురం (చైతన్యరథం): పేదలకు ఆరోగ్య సమస్యలు ఎదురైతే వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఉన్న వాళ్లకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బాధితులకు ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందజేస్తున్నారని ఎమ్మెల్యే విజయచంద్ర అన్నారు. పార్వతీపురం 22వార్డుకు చెందిన కుంటరాజుకు రూ.75,374 చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. పార్వతీపురం పట్టణ ఆరో వార్డుకి చెందిన గుడ్ల రాహుల్ కుటుంబ సభ్యులకి రూ.23,889 చెక్కును అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవడం కోసం ఎమ్మెల్యే విజయ్‌చంద్రని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ఎమ్మెల్యే విజయచంద్రకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో 100 కుటుంబాలు చేరిక



కురుపాం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా, కొమరాడ మండలం, చోల్లపదం పంచాయతీ పరిధిలోని రెబ్బా, వనజార గ్రామాలకు చెందిన వైసీపీకి చెందిన సుమారు 100 కుటుంబాలు తెలుగుదేశంపార్టీ తీర్థం పుచుకున్నారు. ఈ సందర్భంగా కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు విశ్వాసం పెరుగుతోందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేసే పార్టీగా టీడీపీ ముందుకు సాగుతోందని, చేరిన కుటుంబాలకు పార్టీలో సముచిత గౌరవం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ ప్రయాణం కొనసాగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీలో చేరిన కుటుంబాలు కూడా ప్రభుత్వ విధానాలపై నమ్మకంతోనే టీడీపీలో చేరినట్లు తెలిపారు.

## వైసీపీకి రానున్న ఎన్నికల్లో పోటీచేసే అర్హత లేదు : కళా



చీపురుపల్లి (చైతన్యరథం): ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న వైకాపాకు రానున్న ఎన్నికల్లో పోటీ చేసే అర్హత లేకుండా ఆ పార్టీ గుర్తింపును ఎన్నికల సంఘం రద్దు చేయాలని తెదేపా పొలిట్ బ్యూరో, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అన్నారు. గరివిడి నుంచి గర్భాం ఆర్అండ్‌బీ రహదారి అభివృద్ధికి రూ.3 కోట్లతో చేపట్టనున్న పనులకు సోమవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైకాపా నేత అంబటి రాంబాబు మాట్లాడిన మాటలు సభ్యసమాజం తల దించుకునే విధంగా ఉన్నాయని మండిపడ్డారు. ముఖ్యమంత్రిపై అంబటి వ్యాఖ్యలను ఖండించారు. అంబటిని మందలించాల్సిన ఆ పార్టీ అధినేత జగన్ అండగా ఉంటానని భరోసా ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. అసభ్యకర పదజాలం ఉపయోగిస్తున్న ఆ పార్టీ నేతలను ప్రోత్సహిస్తున్న జగన్ రాజకీయాల్లో ఉండే అర్హత లేదన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి రికార్డు స్థాయి కేటాయింపులు

ఈ ఏడాది బడ్జెట్‌లో ఏపీకి రికార్డు స్థాయిలో నిధులు కేటాయించారని వాల్తేర్ డివిజన్ డీఆర్ఎమ్ లలిత్ బోహ్రా తెలిపారు. రూ.10,134 కోట్ల నిధులను కేంద్రం కేటాయించిందని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ?92,649 కోట్ల విలువైన ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మీదుగా హైదరాబాద్--చెన్నై బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టును కేంద్రం ప్రకటించినట్టు తెలిపారు. దీంతో, కేవలం 2 గంటల 55 నిమిషాలు వ్యవధిలో గమ్యాన్ని చేరుకోవచ్చని అన్నారు. రైల్వే మార్గాలు 100 శాతం విద్యుదీకరణ అవుతాయని చెప్పారు. 73 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు. ఏపీ మీదుగా కోల్‌కతా--చెన్నై ఎకనామిక్ ఫ్రైట్ కారిడార్ కూడా ఉంటుందని అన్నారు.

# మీకు కులం ఇప్పుడే గుర్తొచ్చిందా?... పవన్ కళ్యాణ్ భార్యను, తల్లిని అవమానించినప్పుడు గుర్తుకు రాలేదా?

- ముద్రగడ లేఖపై టీడీపీ నేత బుద్ధా వెంకన్న మండిపాటు
- అసూయతో కాకుండా వాస్తవాలతో లేఖలు రాయాలి



విజయవాడ (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌లకు వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం లేఖ రాసిన సంగతి తెలిసిందే. ఈ లేఖకు టీడీపీ సీనియర్ నేత బుద్ధా వెంకన్న ఘాటు కౌంటర్ ఇచ్చారు. ఈ లేఖలో ముద్రగడ పద్మనాభంను ముద్రగడ పద్మనాభరెడ్డి అని పదేపదే సంబోధించడం గమనార్హం. చంద్రబాబు నాయుడు అంటే ముద్రగడ పద్మనాభరెడ్డికి ద్వేషం అని...అసలు ద్వేషం ఎందుకో చెప్పాలి అని బుద్దా వెంకన్న లేఖలో నిలదీశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఒక కులానికో...మతానికో... ప్రాంతానికో నాయకుడు కాదు అని చెప్పుకొచ్చారు. ఇకనైనా లేఖల్లో అసూయతో రాతలు రాయకుండా, వాస్తవాలు రాయాలని కోరుకుంటున్నా అని బుద్దా వెంకన్న నిలదీశారు.

**పవన్ కల్యాణ్ తల్లిని విమర్శించినప్పుడు మీకు కులం గుర్తుకు రాలేదా?**

'ముద్రగడ పద్మనాభ రెడ్డి... మీరు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్‌కి రాసిన లేఖను చూశాను. 'మీరు రాసిన లేఖలో మీ తండ్రి చెప్పిన మాటలను కూడా ప్రస్తావించారు. మీ తండ్రి మీకు అవసరమైనప్పుడే కులం గురించి మాట్లాడమని చెప్పారా?. మరి మీ సామాజిక వర్గానికి చెందిన పవన్ కళ్యాణ్ తల్లిని, భార్యని అన్ని అన్నప్పుడు మీకు కులం గుర్తుకు రాలేదా?'అని బుద్దా వెంకన్న ప్రశ్నించారు. 'మంత్రి నారాయణపై తప్పుడు కేసులు పెట్టి హైదరాబాద్ నుంచి చిత్తూరుకు తీసుకెళ్లినప్పుడు ఆయన కాపు సామాజికవర్గానికి చెందిన వారు కాదా రెడ్డి?. కిర్లంపూడిలో మీకు అండగా ఉంది మా గవర సామాజిక వర్గమే అని చెప్పేవారు. అదే గవర సామాజికవర్గానికి చెందిన నేతననైన నన్ను మాచర్లలో చంపడానికి దాడీ చేసినప్పుడు తప్పనిపించలేదా పద్మనాభ రెడ్డి? అని బుద్ధా వెంకన్న లేఖలో ప్రశ్నించారు.

**అంబటి రాంబాబు బూతులను సమర్థిస్తున్నారా?**

'1994లో మీరు ఎమ్మెల్యేగా ఓటమి పాలై ఇంట్లో కూర్చున్నప్పుడు... 1999లో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు పిలిచి ఎంపీ టికెట్ ఇచ్చి పార్లమెంటుకు పంపినప్పుడు చంద్రబాబు అంత గొప్ప వ్యక్తి అని చెప్పారు అది నిజం కాదా?'అని లేఖలో బుద్ధా వెంకన్న ప్రశ్నించారు. 'అదే చంద్రబాబు నాయుడు భార్యను అసెంబ్లీ లోపల, బయట ఆ కుటుంబాన్ని నానా మాటలు అన్నప్పుడు ఒక వ్యక్తిగా ఇప్పుడు పలుకుతున్న చిలక పలుకులు ఆ రోజు జగన్ మోహన్‌రెడ్డికి లేఖ ఎందుకు రాయలేదు పద్మనాభ రెడ్డి? అని నిలదీశారు. అంబటి రాంబాబు చంద్రబాబు నాయుడిని ఇప్పుడు అన్న బూతులను సమర్థిస్తున్నారా?. అలాగే ఆనాడు ప్రతిపక్ష నాయకుడైన చంద్రబాబు నాయుడు ఇంటిపై జోగీరమేష్ చేసిన దాడిని మీరు సమర్థిస్తున్నారా? అది కూడా మీరు బహిరంగంగా చెప్పాలి.!'అని బుద్ధా వెంకన్న డిమాండ్ చేశారు.

**చంద్రబాబుపై అంత ద్వేషం ఎందుకో చెప్పాలి**

'మీకు అసలు సీఎం చంద్రబాబు నాయుడుపై ద్వేషం ఎందుకో చెప్పండి అని టీడీపీ నేత బుద్ధా వెంకన్న మాజీమంత్రి ముద్రగడ పద్మనాభంను నిలదీశారు. మీలాంటి వాళ్లు ఎంత అసూయ పడితే చంద్రబాబు నాయుడు అంత పెరుగుతారు పద్మనాభ రెడ్డి. చంద్రబాబునాయుడు ఒక కులానికో, మతానికో, ప్రాంతానికో నాయకుడు కాదు. ప్రపంచ దేశాల్లోనే అరుదైన నాయకుడు.. అలాంటి చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేస్తే ప్రపంచ దేశాల్లో ఎన్ని ఉద్యమాలు జరిగాయో చూశారు కదా. అందుకే పడిలేచిన కెరటంలా మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఈ రాష్ట్ర ప్రజలు ఆయన్ను ముఖ్యమంత్రిని చేశారు. ఇకనైనా లేఖల్లో అసూయతో రాతలు రాయకుండా, వాస్తవాలు రాయండి అని బుద్దా వెంకన్న కోరారు.

# రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలో రోడ్లకు మహర్దశ

- 7కోట్ల రూపాయలతో ఎన్‌హెచ్ 5 నుండి పాతబొమ్మూరు ఆర్అండ్‌బి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): 7 కోట్ల రూపాయలతో రూరల్ నియోజకవర్గంలో రోడ్లకు మహర్దశ రాబోతుందని, త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. సోమవారం బాలాజీపేట బొమ్మూరు నుండి రాజవోలు శివారు వరకు 3.5 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించే సిసి మరియు బిటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అలాగే ఎన్. హెచ్5 నుండి పాత బొమ్మూరు వరకు వయా (పోలీస్ క్వార్టర్స్, పిడింగొయ్యి, కవలగొయ్యి, బుచ్చయ్య నగర్, పిట్టలవాని చెరువు, సాటిలైట్ సిటీ ఏ.బి.సి బ్లాక్‌లు, హుకుంపేట పంచాయతీ డి బ్లాక్, పాత బొమ్మూరు) వరకు 3.5 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించే సిసి మరియు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ రహదారులు భవనాలు శాఖ ద్వారా 7 కోట్ల రూపాయలతో రెండు ప్రధాన రహదారులు నిర్మాణం చేస్తున్నామని, రాబోయే పుష్కరాల నాటికి తాడితోట జంక్షన్ నుండి బొమ్మూరు జంక్షన్ వరకు ఇదే ప్రధాన రహదారి కాబోతుందని సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేస్తూ నూతన రోడ్డును నిర్మిస్తున్నామని తెలిపారు. ఒకప్పుడు రామాలయం జంక్షన్‌ను విశాలమైన రోడ్లతో ఏ విధంగా అభివృద్ధి చేసామో అదేవిధంగా ఈ ప్రాంతమంతా అభివృద్ధి చెందే విధంగా కార్యాచరణ ఉంటుందని అన్నారు. బొమ్మూరు జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతామని, బొమ్మూరు జంక్షన్ వద్ద గల చెరువుపై ఆక్రమణలు తొలగించి కంబాల చెరువు మాదిరిగా ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. అలాగే శాటిలైట్ సిటీకి సంబంధించి ఏ.బి.సి బ్లాక్లి మీదగా హుకుంపేట డి.బ్లాక్ వరకు డబల్ రోడ్డుతో సెంటర్ లైటింగ్‌తో సిటీ స్వరూపం వచ్చేలా నిర్మించడం తన ధ్యేయమని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానని అన్నారు.

# కల్తీ నెయ్యితో తిరుమల పవిత్రతకు భంగం : ఎమ్మెల్యే పత్సమట్ల



ఉంగుటూరు (చైతన్యరథం): వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుమలకు కల్తీ నెయ్యి సరఫరా చేయడంతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. నిడమర్రులోని బాల వేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తిరుమల లడ్డూ తయారీలో కల్తీ జరిగినట్లు సిట్ గుర్తించిందన్నారు. తిరుమలకు కల్తీ నెయ్యి సరఫరా చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. సనాతన హైందవ ధర్మానికి జగన్ తూట్లు పొడిచారని దుయ్యబట్టారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తాను



పెడన (చైతన్యరథం): అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తాను గ్రామాల అభ్యున్నతి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నా అని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ వ్యాఖ్యానించారు. కూటమి పాలనలో పెడన నియోజకవర్గం పెడన మండలం రూ.6 కోట్ల నిధులతో నడుపూరు, వాడవల్లి, కోరుకొల్లు వరకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. నీతికి నిజాయితీకి నిలువెత్తిన మనిషి ముందుచూపు ఉన్న మన రాష్ట్రానికి దేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో అవసరం ఉంది. ప్రతి నిత్యం ప్రజల బాగు కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి పనిచేస్తున్నారు. గ్రామాల అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకరిస్తున్నారని, ఇచ్చిన మాట ప్రకారంగా కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకోవడం జరిగింది. విద్యాభివృద్ధే సమాజ, రాష్ట్ర అభివృద్ధికి పునాది అని నమ్మి నారా లోకేష్ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు, పాఠశాలల అభివృద్ధి, కేజీబీవీల్లో నాణ్యమైన వసతి–ఆహారం అందించడం వంటి చర్యలు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు వ్యాఖ్యలపై టీడీపీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

మొగల్తూరు (చైతన్యరథం): సీఎం చంద్రబాబుపై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అసభ్యకర వ్యాఖ్యలకు వ్యతిరేకంగా విప్ నాయకర్, టీడీపీ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో పట్టణంలో నిరసన ప్రదర్శన చేశారు. శివాలయం కూడలి నుంచి రాజగోపాలస్వామి ఆలయం వరకు ఈ ప్రదర్శన కొనసాగింది. ఆలయ ప్రాంగణాన్ని జలాలతో శుభ్రపరిచారు. అనంతరం నాయకర్ మాట్లాడుతూ..

వైసీపీ నాయకులు నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంలో కల్తీకి పాల్పడిన వారికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ సెంటర్ ప్రారంభించిన మంత్రి సత్యకుమార్

విజయనగరం (చైతన్యరథం): జిల్లాలోని ఎస్ కోట ప్రాంతీయ ఆసుపత్రిలో నూతన డయాలసిస్ సెంటర్ను సోమవారం మంత్రి సత్యకుమార్ ప్రారంభించారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని సీతంపేటలోని డయాలసిస్ సెంటర్ను వర్చువల్ విధానంలో ప్రారంభించారు. సుమారు రూ.10 కోట్లతో 100 పడకలతో కొత్తగా నిర్మించనున్న ప్రాంతీయ వైద్యశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఎస్.కోట, సీతంపేట ఆసుపత్రుల్లో ఏర్పాటైన ప్రతి డయాలసిస్ సెంటర్లో ఐదు యంత్రాల చొప్పున సిద్ధం చేశామన్నారు. ఇవాళ ఏర్పాటు చేసిన వాటితో కలిపి రాష్ట్రంలో పీఎంఎన్డీపీ కింద డయాలసిస్ కేంద్రాలు 63కు చేరాయన్నారు. మరో 11 కేంద్రాలను పీఎంఎన్డీపీ కింద ఏర్పాటు చేసేందుకు టెండర్లు పిలిచినట్లు వెల్లడించారు. భీమవరం, జమ్మలమడుగు, వెంకటగిరి, అద్దంకి, పీలేరు, సున్నిపెంట, రైల్వేకోడూరు, కొండెపి, కొవ్వూరు, మైదుకూరు, నందిగామలోని ఆసుపత్రుల్లో కొత్త డయాలసిస్ సెంటర్లను వచ్చే ఏప్రిల్ నాటికి ఏర్పాటుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు 6,425 మంది రోగులకు 4,12,583 సెషన్ల ద్వారా డయాలసిస్ జరిగిందన్నారు.

# పెనుగంచిప్రోలులో వైభవంగా తిరుపతమ్మ తల్లి మహోత్సవం



పెనుగంచిప్రోలు (చైతన్యరథం): శ్రీ తిరుపతమ్మ తల్లి పెద్ద తిరునాళ్లలో భాగంగా సోమవారం అమ్మవారి జలబిందెల మహోత్సవాన్ని భక్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, జ్ఞానేశ్వరి దంపతులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు జలబిందెలతో ఊరేగింపుగా స్టేషన్ సెంటర్‌కు చేరుకోగా, పోలీస్ సిబ్బంది వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ ఆచారం ప్రకారం ఈ జలబిందెలను

పోలీస్ స్టేషన్‌లోకి తీసుకెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి చేరుకున్న యార్లగడ్డ దంపతులకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు, వివిధ శాఖల అధికారులు, పోలీసులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నిప్పుకు చెద పట్టదని మరోసారి రుజువైంది

**◆స్కిల్ కేసులో ఈడీ క్లీన్ చిట్‌తో జగన్ కుట్రలు-కుతంత్రాలు బట్టబయలు**

**◆టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ**



విజయవాడ (చైతన్యరథం): స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్ట్ చేసి అవినీతి మరకలు అంటించాలాని జగన్ కుట్రలుపన్నారని, ఈడీ క్లీన్ చిట్‌తో జగన్ ప్రభుత్వం సాగించిన కుట్రలు, కుతంత్రాలు పూర్తిగా బట్టబయలయ్యాయని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయుడిపై అవినీతి మరకలు అంటించి రాజకీయంగా లబ్ది పొందాలని53 రోజుల పాటు జైల్లో అక్రమంగా నిర్బంధించడమే కాకుండా, చివరకు అంతమొందించాలన్నదే జగన్మోహన్‌రెడ్డి ప్రధాన లక్ష్యమని, అందుకోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకుని కేసులు పెట్టారని ఆమె మండిపడ్డారు. కానీ నిప్పుకు చేద పట్టదన్న మౌలిక సత్యాన్ని జగన్ ఇప్పటికైనా తెలుసుకోవాలని హితవు పలికారు. ఆధారాలు లేకుండా, కేవలం రాజకీయ కక్షతో చంద్రబాబును అరెస్ట్ చేసి 53 రోజులు జైల్లో ఉంచడం ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయమని గద్దె అనురాధ విమర్శించారు. ఈడీ క్లీన్ చిట్‌తో వైసీపీ నేతలు ఏడాదికిపైగా చేసిన ఆరోపణలు పూర్తిగా అబద్ధాలని అధికారికంగా రుజువయ్యిందన్నారు. చంద్రబాబునాయుడు యువత భవిష్యత్తు కోసం తీసుకొచ్చిన స్కిల్ డెవలప్‌మెంట్ వంటి విప్లవాత్మక కార్యక్రమాన్ని కూడా వదలకుండా రాజకీయంగా వాడుకోవడం వైసీపీ నేతల దిగజారిన రాజకీయానికి నిదర్శనమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈడీ ఇచ్చిన క్లీన్ చిట్‌తో చంద్రబాబు నాయుడి నిజాయితీ, పారదర్శక పాలన మరోసారి రుజువైందని, ఇకనైనా చంద్రబాబుపై తప్పుడు ఆరోపణలు చేసిన జగన్, వైసీపీ నేతలు ప్రజల ముందు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిజాన్ని ఎంతకాలం జైల్లో పెట్టినా బయటకు రావడం ఖాయమని ఈ ఘటన మరోసారి నిరూపించిందని, అధికార దుర్వినియోగంతో ప్రతిపక్షాన్ని అణచివేయాలన్న జగన్ ప్రయత్నాలు పూర్తిగా విఫలమయ్యాయని గద్దె అనురాధ స్పష్టం చేశారు.

## మచ్చలేని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**◆ స్కిల్ డెవలప్మెంట్ కేసులో క్లీన్ చీట్ రావడం శుభపరిణామం : జీవీ**



వినుకొండ (చైతన్యరథం): దేశ రాజకీయ చరిత్రలో మచ్చలేని ఏకైక ముఖ్యమంత్రి మన చంద్రబాబునాయుడు అని ప్రభుత్వ చీఫ్‌విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కామ్‌లో చంద్రబాబునాయుడుకి క్లీన్ చిట్ ఇవ్వడం ఆయన మచ్చలేని వ్యక్తిత్వానికి నిదర్శనమన్నారు. ఐదేళ్ల పాలనలో అవినీతి అక్రమాలు దోపిడీలే పరమావధిగా పాలన సాగించిన జగన్మోహన్‌రెడ్డి కుట్రపూరితంగా చంద్రబాబునాయుడుని జైల్లో నిర్బంధించి పైశాచిక ఆనందం పొందారని, నిరుద్యోగ యువతకు స్కిల్స్ నేర్పించి వారి జీవితంలో ఉన్నతంగా ఎదిగేలా ఉద్యోగాలు సంపాదించేలా స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంని తీసుకొస్తే స్కామ్ అంటూ వైసీపీ చేసిన దుష్ప్రచారం అవాస్తమని నిరూపితం కావడం శుభ పరిణామమని జీవీ ఆంజనేయులు అన్నారు.

## రాష్ట్రంలో శాంతి, సంక్షేమం- అభివృద్ధే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పాలన

**◆వైసీపీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి : నాగుల్‌మీరా**

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో ఇటీవల చోటు చేసుకుంటున్న పరిణామాలకు వైసీపీ నాయకుల బాధ్యతారాహిత్యమైన మాటలు, ప్రవర్తనే కారణమంటూ రాష్ట్ర దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కె.నాగుల్ మీరా మండిపడుతూ... ఇలాంటి దురదృష్టకర సంఘటనలు జరగకూడదని తెలుగుదేశం పార్టీ కోరుకుంటుందన్నారు. ఎమ్మెల్యే వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి తన రాజకీయ స్వలాభం కోసం వైలెన్స్ కోరుకుంటుంటే, సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడుతూ అభివృద్ధిపై దృష్టి సారించారని తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌లపై వైసీపీ నాయకులు అంబటి రాంబాబు, జోగి రమేష్ చేసిన అనుచిత వ్యాఖ్యలు కె.నాగుల్ మీరా ఖండించారు. సీఎం చంద్రబాబుపై తాను అలా మాట్లాడి వుండకూడదని వైసీపీ నేత అంబటి రాంబాబు చెబితే... పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్‌రెడ్డి అండగా వుంటానని, శాంతి భద్రతలు కాపాడటంలో పోలీసులు విఫలమైయ్యారని మాట్లాడటం హాస్యాస్పదంగా వుందన్నారు. పోలీసులు లేకపోతే అంబటి రాంబాబు పరిస్థితి చాలా దారుణంగా వుండేదని వీడియో క్లిపింగ్స్ చూస్తే అర్ధమవుతుందన్నారు. ఇటువంటి ఘటనలు జరగటం దురదృష్టకరం... ఇటువంటి జరగకూడదనే టీడీపీ కోరుకుంటుందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలోలో టెలికాన్ఫరెన్స్ జరిగిందని ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుదదని చెప్పటం జరిగిందన్నారు. ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

## వైసీపీకి డ్రామాలు కొత్త కాదు : ఎంపీ కేశినేని శివనాథ్



ఢిల్లీ / విజయవాడ (చైతన్యరథం): కల్తీ మనుషులు, నకిలీ పార్టీ వైసీపీకి డ్రామాలు ఆడాటం కొత్తకాదని... ఆనాడు బాబాయి హత్య కేసు సమయంలో, కోడి కత్తి డ్రామా, గులకరాయి డ్రామా ఆడారని.. ఇప్పుడు రాష్ట్రంలో అలజడలు సృష్టించటానికి పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్‌రెడ్డి డైరెక్షన్‌లో వైసిపి నాయకులు తమ ఇళ్ల ను తామే తగలబెట్టుకుని నింద వేరే వాళ్లపై వేసే సరికొత్త డ్రామాకు తెరదీశారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్‌పై విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏపీలోని తాజా రాజకీయ పరిస్థితులపై ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఢిల్లీలో సోమవారం మీడియాతో మాట్లాడారు.అలాగే మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో తన ఆద్వర్యంలో జోగి రమేష్ ఇళ్లు తగలబెట్టడం జరిగిందని వైసిపి నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు వస్తున్నాయని, సుమారు 734 పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్‌కు రాబోతున్నాయని తెలిపారు. దీని ద్వారా యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. పెట్టుబడుల సాధనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేందుకు రాజకీయంగా అశాంతి సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను భంగం చేసే విధంగా కుట్రలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి హింసాత్మక రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని, మరోవైపు నారా చంద్రబాబు నాయుడు శాంతియుత వాతావరణాన్నే కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 35వ రోజు భాష్యం ప్రవీణ్ పర్యటన



పెదకూరపాడు (చైతన్యరథం): అత్తలూరు గ్రామంలో జనన, మరణాల లిస్ట్‌లను సక్రమంగా తయారు చేసి అందరికి ధృవ పత్రాలు సరిగా అందేలా సచవాలయం సిబ్బంది పనిచేయాలని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదేశించారు. 35వ రోజు ప్రజల వద్ధకు ప్రవీణ్ 100రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని సోమవారం అమరావతి మండలం అత్తలూరులో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమయం పట్టే సమస్యలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని సూచించారు. అనంతరం గ్రామస్థులతో కలిసి భోజనం చేశారు. గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామంలో వీధి లైట్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పనిచేయాలని సూచించారు.

## చంద్రబాబు ఎప్పటికీ మచ్చలేని చంద్రుడే : ఎమ్మెల్యే ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): "పక్కా పథకం, ప్రణాళికతో తన విద్వేష రాజకీయాల్లో భాగంగా, అధికారంలో ఉన్నానన్న పొగరుతో నాడు జగన్.. టీడీపీ అధినేత చంద్రబాబు సహా, నాతోపాటు పార్టీ ప్రధాన నాయకులపై మోపిన అభియోగాలు, తప్పుడు కేసులు నిలబడవని నాడే చెప్పాం. కాలగమనంలో జగన్ కపట రాజకీయాలు దూదిపింజల్లా తేలిపోతాయని అప్పుడే ప్రజలకు తెలియచేశాం. టీడీపీ నిర్మూలనే లక్ష్యంగా, వైసీపీ ప్రభుత్వం నిరాటకంగా ఐదేళ్లపాటు సాగించిన కక్షసాధింపులు, కుట్రలు నేడు విచారణ సంస్థల సమగ్ర దర్యాప్తులో పటాపంచలవుతున్నాయి. స్కిల్ కేసు విచారణలో భాగంగా నాడు సిట్ చంద్రబాబు పాత్రకు క్లీన్ చిట్ ఇవ్వడాన్ని తప్పుపట్టిన వైసీపీనేతలు.. నేడు ఈడీ క్లీన్ చిట్‌కు ఏం వక్రభాష్యాలు చెబుతారు? చంద్రబాబు ఎప్పటికీ మచ్చలేని చంద్రుడే అన్నది జగమెరిగిన సత్యం, సూర్యచంద్రులు గతితప్పరు అన్నది ఎంత నిజమో.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తప్పు చేయరు అన్నది అంతే నిజం. ఈ వాస్తవం గ్రహించకుండా నాడు అధికార మదంతో జగన్ తన అవినీతి మకిలను చంద్రబాబుకు ఆపాదించే ప్రయత్నం చేసి, కొరివితో తల గోక్కున్నాడు.


**కల్తీనెయ్యి కేసు ఎఫెక్ట్.. తనకు డిఫెక్ట్ కాకూడదనే జగన్.. అంబటి, జోగిలను ఉసిగొల్పాడు**

కుట్ర కుతంత్రాలు, విద్వేష విధ్వంసాలే కేంద్రంగా, రాష్ట్ర వినాశనమే లక్ష్యంగా జగన్ సాగిస్తున్న క్రిమినల్ పాలిటిక్స్‌ను ప్రజలు ఎప్పటికీ విశ్వసించరని మరోసారి రుజువైంది. కూటమి ప్రభుత్వ సుస్థిరపాలన, సమగ్రాభివృద్ధికి అడ్డుకట్ట వేయడం... పెట్టుబడులు ఆకర్షణలో రాకెట్ స్పీడ్‌తో దూసుకుపోతున్న చంద్రబాబును నిలువరించడం జగన్ తరం కాదు. కల్తీనెయ్యి వ్యవహారం ఎఫెక్ట్.. తనకు, తన పార్టీకి భారీ డిఫెక్ట్ కాకూడదనే తన మురికి రాజకీయాల్లో భాగంగానే జగన్.. ఉన్నపళంగా మాజీమంత్రులు అంబటి, జోగిలను చంద్రబాబు, లోకేశ్‌లపైకి ఉసిగొల్పాడు. ఈ వాస్తవం ప్రజలు గ్రహించారు కనుకే టీడీపీశ్రేణుల ఆగ్రహానికి జతకలిసి, వైసీపీ శ్రేణుల కవ్వింపు చర్యలను సమర్థవంతంగా తిప్పికొట్టారు.

## బూతుల రాజకీయంతో లడ్డూ కల్తీ పాపాలు కప్పిపుచ్చే యత్నం

**◆జగన్-వైవీ డైరెక్షన్‌లో జోగి, అంబటి బూతుల పంచాంగం**

**◆వాస్తవాలు మాట్లాడండి... పిచ్చి ప్రేలాపనలు కట్టిపెట్టండి : దేవినేని ఉమా హెచ్చరిక**




విజయవాడ (చైతన్యరథం): లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంలో బయటపడుతున్న నిజాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే జగన్‌మోహన్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి డైరెక్షన్‌లో వైసీపీ నేతలు అంబటి రాంబాబు, జోగి రమేష్ బూతుల రాజకీయాలకు తెరలేపారని టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గొల్లపూడిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కల్తీ మద్యం వ్యవహారంలో జనార్ధనరావు-జోగి రమేష్ మధ్య ఉన్న బంధం ద్వారా లక్షలు, కోట్ల రూపాయలు చేతులు మారిన విషయం ప్రజలకు తెలిసిందేనన్నారు. కనకదుర్గమ్మ ఆలయానికి వెళ్లి చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌లు ప్రమాణం చేయాలంటూ వైసీపీ నేతలు మాట్లాడటం వారి దౌర్భాగ్యపు రాజకీయ ఆలోచనలకు నిదర్శనమని దేవినేని ఉమా అన్నారు. జగన్, వైవీ సుబ్బారెడ్డి కనుసన్నల్లో ఎవరిని తిట్టమంటే వారిపై బూతుల పురాణం మొదలెట్టారని ఆరోపించారు. జోగి రమేష్ రెచ్చగొట్టే ప్రసంగాలతో బూతుల పంచాంగాన్ని మొదలు పెట్టాడని, పిచ్చి ప్రేలాపనలతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాడని ఉమా మండిపడ్డారు.

**బూతుపురాణం కట్టిపెట్టాలి :** జోగి రమేష్ వాస్తవాలు మాట్లాడాలని, బూతుపురాణం, పిచ్చి ప్రేలాపనలు వెంటనే కట్టిపెట్టాలని హెచ్చరిస్తూ, ప్రజలు ఈ బూతుల రాజకీయాలను పూర్తిగా తిరస్కరిస్తారని దేవినేని ఉమామహేశ్వర రావు స్పష్టం చేశారు.

# వైసీపీ నీచరాజకీయాలకు టీడీపీ చరమగీతం

## ఏపీటీడీసీ చైర్మన్, డాక్టర్ నూకసాని బాలాజీ హెచ్చరిక



ఒంగోలు, (చైతన్యరథం) : జోగి రమేష్ హద్దులు దాటి మాట్లాడితే ప్రజలు మౌనంగా ఉండరని ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థచైర్మన్, డాక్టర్ నూకసాని బాలాజీ హెచ్చరించారు. బూతు మాటలు, అసంబద్ధ వ్యాఖ్యలు, వ్యక్తిగత దూషణలకు ప్రజాస్వామ్యంలో ఎలాంటి స్థానం లేదన్నారు. ఇలాంటి దిగజారిన ప్రవర్తన వల్ల ప్రజలను అనవసరంగా రోడ్లపైకి తీసుకువచ్చే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అది సమాజానికి, రాష్ట్రానికి ఏ విధంగానూ మేలు చేయదని తెలుసుకోవాలన్నారు. కల్తీ నెయ్యి కేసు నుంచి దృష్టి మళ్లించేందుకే ఈ అలజడులని పేర్కొన్నారు. కల్తీ నెయ్యి కేసు విషయంలో ప్రజల దృష్టిని పక్కదారి పట్టించేందుకు కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుట్రలు పన్నుతున్నారన్నది స్పష్టంగా కనిపిస్తోందన్నారు. తమ వైఫల్యాలు, అవకతవకలను కప్పిపుచ్చుకునేందుకు అసభ్య వ్యాఖ్యలు, అనవసర వివాదాలు సృష్టిస్తూ అసలు అంశం నుంచి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందడం ఇష్టం లేదన్నది వారి ప్రవర్తనలోనే స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇటీవల రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రం ముందుకు సాగేందుకు ఏర్పడిన అనుకూల పరిస్థితులు వారికి సహించలేనివిగా మారాయి. రాష్ట్రం అభివృద్ధి చెందకుండా అడ్డుకోవడం, ప్రజల్లో అలజడి రేకెత్తించి ప్రశాంత వాతావరణాన్ని భగ్నం చేయడం, పెట్టుబడులు రాకుండా చేయడం వంటి దురుద్దేశంతో కుట్రలు, కుయుక్తులు పన్నుతూ అనవసర అలజడులు సృష్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వక్తం చేశారు. రాజకీయ నాయకులు నిబద్ధతతో, బాధ్యతతో, రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలని హితవు పలికారు. అదుపుతప్పిన మాటలతో ప్రజాజీవితాన్ని కలుషితం చేస్తే, ప్రజలే చివరికి ఇలాంటి రాజకీయాలకు తగిన తీర్పు ఇస్తారని ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థచైర్మన్, డాక్టర్ నూకసాని బాలాజీ హెచ్చరించారు.

# ప్రజలు ఓడించినా బుద్ధిరాని వైసీపీ నేతలు

## నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి వెల్లడి



కోవూరు, (చైతన్యరథం): నియోజకవర్గంలో అభివృద్ధి జరిగింది మాత్రం తెలుగుదేశం పాలనలోనేనని నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి స్పష్టం చేశారు. నాడు నల్లపురెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ప్రసన్నకుమార్ రెడ్డి, పోలంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి శాసనసభ్యులుగా ఉన్నప్పుడు మాత్రమే కోవూరులో అభివృద్ధి జరిగిందని దానికి కారణం ఎన్టీఆర్,చంద్రబాబు పాలనేనని వివరించారు. కోవూరు లోని తన కార్యాలయం ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రులుగా ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు నెల్లూరుకు చేసిన మేలు మరువలేమన్నారు. స్వర్గీయ నల్లపురెడ్డి శ్రీనివాసుల రెడ్డి 1983, 85లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా కీలక మంత్రిగా ఉండి ఎన్టీఆర్ సహకారంతో కోవూరులో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. 1989లో కాంగ్రెస్ తరుపున శాసనసభ్యులుగా ఎన్నికైనప్పటికీ కాంగ్రెస్ పాలనలో నిధులు తేలేక పోయారు. ఆ విషయాన్ని ఆయనే బహిరంగంగా చెప్పారని గుర్తు చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గత 19 నెలల కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సహకారంతో కోవూరు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారన్నారు. నిరుపయోగంగా ఉన్న కిసాన్ సెజ్‌లో పరిశ్రమలు నెలకొల్పుతున్నారన్నారు. వేమిరెడ్డి దంపతులు ఇద్దరూ కూడా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నుండి పెద్ద ఎత్తున నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ప్రజలు ఘోరంగా ఓడించినా వైసీపీ నాయకుల ప్రవర్తనలో ఎటువంటి మార్పు రాలేదన్నారు. అంబటి రాంబాబు నుండి ప్రసన్న కుమార్ రెడ్డి వరకూ సభ్య సమాజం తలదించుకునేలా మాటలాడుతున్నారని దుయ్యబట్టారు.

# రూ. 370 కోట్లతో అభివృద్ధి పనులు

## టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి వెల్లడి



నెల్లూరు రూరల్, (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని కాకుపల్లి గ్రామంలో 1.45 కోట్ల రూపాయల వ్యయంతో చంద్రన్న విద్యుత్ వెలుగులు త్రీఫేస్ కరెంట్, సీసీ రోడ్డు పనులను నెల్లూరు రూరల్ మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ కోసూరు సుభాషిణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు ఆశీస్సులతో శానసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో 370 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధిపనులు జరుగుతున్నాయన్నారు. నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామ నారాయణ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, ఏ.ఎం.సీ. చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ అల్లాబక్షు, ఉప సర్పంచ్ సాల్మన్, ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సారంగం గున్నయ్య, కో క్లస్టర్ ఇంచార్జ కాకుపల్లి శివకుమార్, టిడిపి నాయకులు కోసూరు కేశవులు, ఉప్పాల ఈశ్వరయ్య, మానుగుంట మోహన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, దయాకర్ రెడ్డి, రాధయ్య, గున్నం వేణు, రమణయ్య, మోహన్ రావు, రమేష్, సూర్యం, శ్రీను, బుజ్జమ్మ, మాలతి తదితరులు పాల్గొన్నారు.



పలమనేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి



ప్రజల నుంచి స్వయంగా అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి. పాల్గొన్న వివిధ శాఖల అధికారులు, నాయకులు

# వక్ఫ్ ఆస్తుల సద్వినియోగంలో అబ్దుల్ పాత్ర అమోఘం

## బోర్డు చైర్మన్ అజీజ్‌కు ప్రజాప్రతినిధుల ప్రశంసల జల్లు

నెల్లూరు, (చైతన్యరథం): విలువైన స్థలాన్ని కాపాడి స్కూలు నిర్మిస్తున్న అబ్దుల్ అజీజ్ ను అభినందిస్తున్నానని జిల్లా ఇన్చార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణంలో అజీజ్‌కు తోడ్పాటు ఉంటుందన్నారు. నగరంలోని పరమేశ్వరి నగర్ వక్ఫ్‌భూమిలో నిర్మిస్తున్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్ పనులను జిల్లా ఇన్చార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర, శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఏపీ ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ జెడ్ శివ ప్రసాద్ లు పరిశీలించారు. మీడియా సమావేశం నిర్వహించారు. విలువైన స్థలాన్ని కాపాడి ఇక్కడ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మిస్తున్న అబ్దుల్ అజీజ్ ను మంత్రి ఫరూక్ అభినందించారు. దర్గా నుంచి వచ్చే ఆదాయం ప్రజలకు ఉపయోగపడాలన్నారు. చంద్రబాబు హయాంలో ఎన్నో డిజిటల్ స్కిల్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే దాదాపు 30 వేల ఎకరాలు అన్యక్రాంతం అయ్యాయి మిగతా భూములను ఇలానే కాపాడాలని పిలుపునిచ్చారు. స్కూలుకు ఇచ్చిన భూమి మినహా మిగతా భూమిని కమర్షియలైజ్ చేయాలని అబ్దుల్లా తీసుకు సూచించారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూఅబ్దుల్ అజీజ్ వక్ఫ్ బోర్డ్ మార్క్ ఏంటో చూపిస్తున్నారన్నారు. వర్క్ బోర్డు చైర్మన్గా అసిస్ అందరికీ ఉపయోగపడుతున్నారు. బీద రవిచంద్ర మాట్లాడుతూ ఇంటర్నేషనల్ స్కూల్ శంకుస్థాపన సమయంలో ఈ స్కూల్ తో పాటు గురుకుల పాఠశాల పూర్తి చేయాలని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి కోరారు. ఆ విషయాన్ని అబ్దుల్ అజీజ్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. టీడీపీ హయాంలో ప్రారంభించిన గురుకుల పాఠశాలను ఇంటర్నేషనల్ స్కూల్ను త్వరితగతిన పూర్తి చేసి అందజేస్తామన్నారు. అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసమే పెద్దలు భూములను దానం చేశారు. గతంలో ఇదే వక్ఫ్ భూమిని అమ్మేసేందుకు ప్రయత్నించారు. విమర్శలు చేసిన వారే నేడు ప్రశంసిస్తున్నారన్నారు. జూన్ లోపు మొదటి విడత క్లాసులు ప్రారంభించాలని సంకల్పించామని రాజకీయాలు చేయకుండా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బోర్డ్ సభ్యులు ముకర్రం, జిల్లా మైనారిటీ అధ్యక్షులు మొయినుద్దీన్, కార్పొరేటర్ కరిముల్లా, సాబీర్ ఖాన్, ఇంతియాజ్, హయాత్ బాషా, ఇక్బాల్, పాషా మొహిదీన్, రియాజ్, ఖలీల్, కాలేశా, రబ్బానీ, జమీర్ తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# శివరాత్రి బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

## పరిశీలించిన జి రాజకుమారి, ఎస్పీ సునీల్ షోరాణ



శ్రీశైలం, (చైతన్యరథం): మహా పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని, దేశం నలుమూలల నుంచి తరలివచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, అధికారులను ఆదేశించారు. సోమవారం శ్రీశైలం క్షేత్రంలో ముఖ్యమైన ప్రాంతాలైన పాతాళగంగ, రోప్‌వే, పార్కింగ్ ప్రదేశాలు, కోనేరు, స్నాన ఘట్టాలు, ఆలయ పరిసర ప్రాంతాలు తదితర ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. భక్తుల రాకపోకలు సజావుగా సాగేలా తీసుకోవాల్సిన చర్యలు, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర సేవల అందుబాటు వంటి అంశాలపై సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఉత్సవాల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాంతిభద్రతలను కట్టుదిట్టంగా నిర్వహించాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా భక్తుల భద్రతే ప్రథమ లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, ప్రతి చిన్న అంశంపై కూడా అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ మరియు ఎస్పీ పేర్కొన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా, సురక్షితంగా, విజయవంతంగా నిర్వహించే దిశగా జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా వారు తెలిపారు.




# సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌ను దూషించిన అంబటి జోగిలను అరెస్టు చేయాలి

## దర్శి పోలీసు స్టేషన్లో టీడీపీ శ్రేణుల ఫిర్యాదు

దర్శి, (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌పై అసభ్య పదజాలంతో దూషించి అనుచిత వ్యాఖ్యలు చేసిన వైకాపా నేతలు మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ పై దయచేసి వెంటనే ఈ ఇద్దరి వైకాపా నేతలపై తక్షణమే చట్టపరంగా శిక్షుంచుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ఉదయం దర్శి పోలీస్ స్టేషన్‌లో దర్శి సబ్ ఇన్స్పెక్టర్ ఎం మురళికి తెలుగుదేశం పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మండల టీడీపీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి టీడీపీ అధ్యక్షులు పుల్లలచరువు సత్యనారాయణ, దర్శి నియోజకవర్గ ఐటీడీపచి అధ్యక్షులు యస్.వి.రామయ్య, ప్రకాశం జిల్లా ఆర్యా వైశ్య సంగం అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు, దర్శి రామాలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్ మునగా శ్రీను, ఒంగోలు పార్లమెంట్ టిడిపి కమిటీ సభ్యులు షేక్ సుభాని, దర్శి మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కర్ణ శ్రీను, దర్శి టౌన్ టిడిపి ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనాథ్, నెలకుర్తి మాల్యాద్రి, దిరిశాల రామకృష్ణ, 2వ టిడిపి అధ్యక్షులు సందు జనార్దన్, వెంకటేశ్వర రెడ్డి, మల్లి, నాగేశ్వరావు, అమర్, పుల్లలచెరువు రామాంజి, సురేష్, ఇత్తటి ఆనోక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి వైద్య సేవకులకు సౌకర్యాల కల్పనకు కృషి

## టీటీడీ వైద్య, విద్యా విభాగం జేఈవో డాక్టర్ శరత్ వెల్లడి

తిరుపతి, (చైతన్యరథం): త్వరలో ప్రారంభించనున్న శ్రీవారి వైద్య సేవకులకు అవసరమైన సౌకర్యాల కల్పనపై చర్యలు చేపట్టినట్లు టీటీడీ వైద్య విభాగయం జేఈవో డాక్టర్ ఎ శరత్ వెల్లడించారు. ఎస్వీ ఆయుర్వేద వైద్యశాల, స్విమ్స్, ఎస్వీ వేదిక్ యూనివర్శిటీలోని అవసరమైన భవనాల నవీకరణలో భాగంగా అధికారులతో కలిసి ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు టీటీడీలో శ్రీవారి వైద్య సేవకు అవసరమైన వైద్య రంగంలోని వివిధ విభాగాల నిపుణులకు అవసరమైన వసతి సౌకర్యం కల్పించేందుకు వీలుగా ఎస్వీ ఆయుర్వేద వైద్యశాల, స్విమ్స్, ఎస్వీ వేదిక్ యూనివర్శిటీలోని వసతి గదులను పరిశీలించామన్నారు. సంబంధిత వైద్యులు వైద్య సేవ చేసేందుకు వీలుగా వారం రోజుల పాటు బస చేసేందుకు వసతి గదుల నవీకరణ, మౌలిక సౌకర్యాలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తిరుపతి, తిరుమలలో ఉన్న టీటీడీ ఆస్పత్రుల్లో ముఖ్యంగా అశ్వినీ ఆసుపత్రి, ఆయుర్వేద, స్విమ్స్, బర్డ్, చిన్న పిల్లల ఆసుపత్రుల్లో రోగులకు సేవ చేసేందుకు శ్రీవారి వైద్య సేవను త్వరలోనే ప్రారంభించేందుకు వీలుగా చర్యలు చేపట్టామన్నారు. వైద్య రంగానికి చెందిన వివిధ విభాగాల వైద్య నిపుణులు సేవలు అందించేందుకు ముందుకు వచ్చారని జేఈవో తెలిపారు. ఇప్పటికే టీటీడీలోని వివిధ విభాగాలలో శ్రీవారి సేవకులు వారం రోజులకు గాను 4 వేల మంది శ్రీవారి సేవకులు నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని, దాదాపు 17 లక్షలకు పైగా శ్రీవారి సేవకులు సేవలు అందించారన్నారు. శ్రీవారి సేవను వైద్య, విద్య, ఐటీ రంగాలకు విస్తరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీఎంఓ డా. కుసుమ కుమారి, ఎస్వీ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేణు దీక్షిత్, బర్డ్ మెడికల్ సూపరింటెండెంట్ డా. వెంకట రెడ్డి, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్, ఎస్ఈలు వేంకటేశ్వర్లు, మనోహరం, నరసింహ మూర్తి, ఆర్ఎంఓ డాక్టర్ భరత్, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# 26 నుండి శ్రీవారి తెప్పోత్సవాలు

తిరుమల, చైతన్యరథం): ఈ నెల 26 నుండి మార్చి 2వ తేదీ వరకు తిరుమల శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు జరుగనున్నాయి. రాత్రి 7 నుండి 8 గంటల వరకు పుష్కరిణిలో స్వామి, అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు ఫిబ్రవరి 26న శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి తెప్పలపై పుష్కరిణిలో మూడు చుట్లు తిరిగి భక్తులకు కనువిందు చేస్తారు. రెండవ రోజు ఫిబ్రవరి 27న రుక్మిణీ సమేతంగా శ్రీకృష్ణస్వామి తెప్పలపై మూడుసార్లు విహరిస్తారు. మూడవరోజు ఫిబ్రవరి 28న శ్రీభూ సమేతంగా మలయప్పస్వామివారు మూడుసార్లు పుష్కరిణిలో చుట్టి భక్తులను అనుగ్రహిస్తారు. ఇదేవిధంగా శ్రీమలయప్పస్వామివారు నాలుగో రోజు మార్చి 01న ఐదుసార్లు, చివరి రోజు మార్చి 02వ తేదీ ఏడుసార్లు తెప్పపై పుష్కరిణిలో విహరించి భక్తులను కటాక్షిస్తారు.

**ఆర్జిత సేవలు రద్దు :**

తెప్పోత్సవాల కారణంగా ఫిబ్రవరి 26, 27 తేదీల్లో సహస్రదీపాలంకార సేవ, ఫిబ్రవరి 28న, మార్చి 01, 02వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

# కపిలేశ్వరుని ఆలయంలో తిరుమంజన సేవ

తిరుపతి, (చైతన్యరథం): శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో బుధవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఆలయంలో ఫిబ్రవరి 8 నుండి 17వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బుధవారం తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అభిషేకం, అలంకారము, శుద్ధి నిర్వహిస్తారు. ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఈ కారణంగా ఉదయం 8 నుంచి 11 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతిస్తారు.

**ఆలయ ప్రాశస్త్యం :**

శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయంలోని శివుని విగ్రహాన్ని కపిలమహాముని ప్రతిష్ఠించినందుకు ఈ తీర్థానికి కపిలతీర్థం అని పేరు వచ్చింది. ఈ ఆలయం తిరుమల కొండకు దిగువ భాగాన ఒక గుహను ద్వారంగా చేసుకుని గుహాలయంగా విరాజిల్లుతూ ఉంది. కొండనుంచి జాలువారేనీళ్లు నేరుగా ఈ కపిలతీర్థ పుష్కరిణిలో పడుతుంది. కాబట్టి 'కపిలతీర్థం' అని పిలువబడుతుంది. దీనినే 'ఆళ్వార్ తీర్థం' అని కూడా పిలుస్తారు. ఈ ఆలయం ముందు ఒక పెద్ద రాతి నంది విగ్రహం శివుడికి ఎదురుగా భక్తులకు దర్శనమిస్తుంది. ఇక్కడి స్థలపురాణం ప్రకారం, కపిలముని ఇక్కడ తపస్సు చేసినప్పుడు శివ-పార్వతులు అతని తపస్సుకు మెచ్చి ఇక్కడ ప్రత్యక్షమయ్యారట. ఇక్కడ ఉన్న శివలింగం 'స్వయంభు' అని చెబుతారు. కపిలేశ్వరస్వామి ఆలయం దగ్గరలో నమ్మాళ్వార్ గుడి కూడా ఉంది. ఈ తీర్థాన్ని 'ఆళ్వార్ తీర్థం' అని అంటారు. ఈ ఆలయంలో కపిలేశ్వరస్వామి ఆలయంతోపాటు కామక్షమ్మవారి ఆలయం, వినాయకస్వామి ఆలయం, సుబ్రహ్మణ్యస్వామి ఆలయం, దక్షిణమూర్తిస్వామి ఆలయం, నటరాజస్వామివారి ఆలయం, కోటిలింగేశ్వరస్వామి ఆలయం, అగస్తీశ్వరస్వామి ఆలయం, నవగ్రహాలయాలలో శైవాగమం ప్రకారం పూజలు నిర్వహిస్తుండగా ఆలయప్రాంగణంలోని లక్ష్మీనారాయణస్వామి ఆలయం పాంచరాత్ర ఆగమానుసారం శ్రీవేణుగోపాలస్వామి ఆలయం, అభయహస్త ఆంజనేయస్వామి ఆలయాలలో వైఖానస ఆగమం ప్రకారం పూజలు నిర్వహిస్తున్నారు.




ఎమ్మెల్యే ముత్తుమల సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ కుటుంబాలు



పుట్టపర్తి దస్తగిరి స్కూల్ ఆవరణంలో కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆర్ సి ఈ టీ ఐ ఎన్జీఓ సంస్థ ద్వారా ఉచిత స్వయం ఉపాధి శిక్షణ పొందిన మహిళలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారు,మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు .

# బడ్జెట్ కన్నా ఆ చీర రంగుల విశేషాలే ముఖ్యమా!

## పార్లమెంటు సభ్యుల తీరుపై అసహనం వ్యక్తం చేసిన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్



ఏటా బడ్జెట్ వేళ ఆర్థిక కేటాయింపుల పైనే కాకుండా.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ధరించే చీరల పైనా అందరి దృష్టి ఉంటుంది. దేశ సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా ఆమె ఎంచుకునే చీరల పైనా చర్చలు జరుగుతాయి.. ప్రతి ఏడాది బడ్జెట్ సమయంలో తన చీరలపై జరుగుతోన్న చర్చలపై ఆర్థికమంత్రి అసహనం వ్యక్తంచేశారు. ప్రతి సంవత్సరం బడ్జెట్ రోజు నేను ఏం ధరించబోతున్నాననే ప్రశ్నలు తనకు ఒత్తిడిగా మారుతున్నాయన్నారు. 'ఎందుకు ఇలా ప్రశ్నలతో వేధిస్తున్నారు? ఒకవేళ బడ్జెట్ ప్రవేశపెట్టేది పురుష మంత్రులైతే వారిని కూడా ఇలాగే వారి దుస్తుల గురించి అడిగేవారా? నేను ధరించే చీరను కూడా బడ్జెట్లో ఒక అంశంలా మార్చేస్తున్నారు' అంటూ సీతారామన్ అసహనం వ్యక్తంచేశారు. బడ్జెట్లో ఉన్న అంశాలు ఏమిటి అనే విషయాలను తెలుసుకోవడంపై ప్రజలు దృష్టి పెట్టాలని.. తన చీరలపై కాదని ఆర్థిక మంత్రి (రాఙ్ష్ట్రబతీబఎబఅ) పేర్కొన్నారు. ఇటువంటి అనవసర విషయాల గురించి ఆలోచించడం వల్ల ముఖ్యమైన విషయాలపై పట్టు కోల్పోతామన్నారు. కాగా ఆదివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ వేళ ఆమె కాంచీపురం చీరలో కన్పించారు. బంగారు, కాఫీ వర్ణం అంచుతో ఉన్న మెజెంటా రంగు చీర, గోల్డెన్ కలర్ బ్లౌజ్, శాలువాతో కన్పించారు. అది తమిళనాడు నేపథ్యం ఉన్న చీర. కొన్ని నెలల్లో ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ.. ఆమె కాంచీపురం చీరను ఎంచుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీనిపై నెట్టింట చర్చ జరుగుతోన్న సమయంలో నిర్మలా సీతారామన్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

## ఎవరెన్ని అనుకున్నా....

# భారత్ శక్తివంతమైనదే

ప్రపంచ వృద్ధికి భారత్ చోదకశక్తిగా ఉందంటూ ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ప్రపంచ జీడీపీ వృద్ధి రేటులో భారత్ అమెరికా కంటే ముందున్నట్లు పెట్టిన పోస్టుపై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. మస్క్ షేర్ చేసిన గణాంకాలను ఆమె ఉదహరించారు. ప్రపంచ జీడీపీ వృద్ధి రేటులో చైనా 26 శాతం వాటాను అందిస్తుండగా.. భారత్ 17 శాతం వాటాను, అమెరికా 9.9 శాతం వాటాను కలిగిఉందన్నారు. 43 శాతం వృద్ధి రేటు చైనా, ఇండియా ఆర్థిక వ్యవస్థల నుంచే వస్తోందని పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుందనడానికి ఇదో చక్కటి ఉదాహరణ అని వివరించారు.. ఓవైపు భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుంటే ప్రతిపక్ష నేతలు మాత్రం దేశ ఆర్థిక పరిస్థితులపై విదేశాల్లో తప్పుడు ప్రచారాలు, ప్రకటనలు చేస్తున్నారని నిర్మలా సీతారామన్ రాహుల్ గాంధీని దుయ్యబట్టారు. త్వరలో చైనాను కూడా దాటి మరింత ముందుకువెళ్లడానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

### భారత్‌ను తక్కువ చేసి మాట్లాడొద్దు

### కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

విదేశీ పర్యటనల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ను కించపరిచేలా మాట్లాడతారని, అది ఏమాత్రం సరైన చర్య కాదని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రతిపక్ష నేతకు చురకలు అంటించారు. భారత్ మృత ఆర్థిక వ్యవస్థ అని గతంలో రాహుల్ చేసిన విమర్శలను ఆయన ప్రస్తావించారు. తాను సాధారణంగా విదేశీయులు చేసే పోస్టులపై స్పందించనని.. కానీ ఓ బాధ్యత గల పౌరుడి స్థానంలో ఉండి.. దేశాన్ని ఇతరుల ముందు తక్కువ చేసి మాట్లాడొద్దని రాహుల్‌కు తెలిపేందుకే మస్క్ పోస్టుపై స్పందిస్తున్నట్లు తెలిపారు.



# రామేశ్వరంలో జ్యోతిర్లింగ మహారుద్రపూజ




గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ ఆధ్వర్యంలో సోమనాథ జ్యోతిర్లింగ మహా రుద్ర పూజతో ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ 45వ వార్షికోత్సవ వేడుకల ఘనంగా ప్రారంభయ్యాయి. గుడి గంటల నాదానికి, సముద్ర తీరాన్ని తాకుతున్న అలల శబ్దాలు శ్రుతి కలిపిన వేళ ద్వాదశ జ్యోతిర్లింగ ఆలయాలు, పంచభూత క్షేత్రాలు, అమర్నాథ్, పశుపతినాథ్ ఆలయాల పండితుల శక్తివంతమైన, ధ్యానమయమైన వేద మంత్రాల మధ్య శుక్రవారం సాయంత్రం రామేశ్వర క్షేత్రం ఆధ్యాత్మిక శోభను సంతరించుకొంది. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. రుద్రాభిషేకం అనేది ప్రాచీన వేద సంప్రదాయంలో భాగమైన పవిత్ర కర్మ. ఇందులో పరమశివుడు రుద్రుడి కరుణామయ స్వరూపంలో పూజలందుకుంటాడు. ఈ పూజ వల్ల భక్తులకు ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం కలుగుతాయని, కోరికలు సాకారమవుతాయని భక్తుల విశ్వాసం. పాలు, నెయ్యి, తేనె, నీరు తదితర పవిత్ర ద్రవ్యాలతో లింగాభిషేకం చేయడం, నిరంతర మంత్రోచ్చారణల ద్వారా మనస్సు, పరిసర వాతావరణం శుద్ధి అవుతాయని, అడ్డంకులు, వ్యతిరేక భావనలు తొలగుతాయని భావిస్తారు.

# ఇండిగోకు ఫోరమ్ జరిమానా

దేశీయ విమానయాన సంస్థ ఇండిగో మరోసారి వార్తల్లో నిలిచింది. ఆ సంస్థ విమానంలో ప్రయాణికుడిపై వేడి కూర పడటంతో బాధితుడు వినియోగదారుల న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై విచారించిన ఫోరమ్ ఇండిగోకు రూ.25వేల జరిమానా విధించింది. 2024 మార్చి 5న బ్యాంకాక్ నుంచి బెంగళూరుకు వచ్చిన ఇండిగో విమానంలో ఓ ప్రయాణికుడికి చేదు అనుభవం ఎదురైంది. సిబ్బంది ఫుడ్ సర్వ్ చేస్తున్న సమయంలో వేడికూర ప్రయాణికుడిపై పడింది. దీంతో ఆయన దుస్తులు పాడయ్యాయి. వెంటనే సిబ్బంది క్షమాపణలు తెలిపారు. విషయం తెలిసిన విమానయాన సంస్థ పరిహారంగా రూ. 5వేల ట్రావెల్ వోచర్ను ఆఫర్ చేసింది. ఆయన దాన్ని తిరస్కరించారు. దీనిపై ఫోరంను ఆశ్రయించారు. "వేడి కూర నాపై పడటంతో శరీరం కాలింది. నేను శాకాహారిని.మాంసాహారం మీద పడటంతో ఆ వాసన భరించలేకపోయాను. నా దుస్తులు, ఫోన్, వాచ్ అన్నీపాడయ్యాయి. తోటి వారి ముందు నవ్వులపాలయ్యా. విమానం దిగేంత వరకు మానసిక వేదనఅనుభవించా. సిబ్బంది నిర్లక్ష్యంతోనే ఇదంతా జరిగింది" అని ఆ ప్రయాణికుడు ఆవేదన వ్యక్తంచేశారు. ఇందుకుగానూ విమానయాన సంస్థ నుంచి రూ. 5 లక్షల పరిహారం కావాలని డిమాండ్‌చేశారు. దీనిపై ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం బాధితుడికి రూ.20 వేలు చెల్లించాలని, పిటిషన్ ఖర్చుల నిమిత్తం మరో రూ. 5 వేలు ఇవ్వాలని ఇండిగోను ఆదేశించింది.

# రియల్ టైమ్ బాస్‌కు లక్షల్లో వ్యూస్



ఐటీ కంపెనీల్లో పనిచేసే టెకీలు తమ బాస్ కళ్ళు కప్పి కంప్యూటర్లలో వీడియో గేమ్‌లు ఆడటం, సినిమాలు చూడటం షరామామూలే. ఒక్కోసారి బాసుల కంటపడి చీవాట్లు కూడా తింటుంటారు. అలా బెంగళూరుకు చెందిన టెకీ పంకజ్ కూడా ఓటీటీలో సినిమా చూస్తూ బాస్ కంటపడ్డారు. తప్పు తనదే కాబట్టి ఆయన మందలించినా భరించారు. ఆ సమయంలో ఆ టెకీ బుర్రకు ఓ ఆలోచన తట్టింది. తనకు ఇష్టమైన స్ట్రేంజర్ థింగ్స్ ఇన్ ఏ వీక్' సీజన్‌ను ఎలాగైనా చూడాలని తన కంప్యూటర్కు ఏఐ పవర్డ్ కెమెరా డివైజ్ అమర్చారు. ఆ కెమెరా పంకజ్ కూర్చున్న టేబుల్ పరిధిలోకి ఎవరు వచ్చినా గుర్తించడమే తరువాయి.. కంప్యూటర్ స్క్రీన్ ఇన్స్టంట్గా కోడ్ ఎడిటర్గా మారిపోతుంది. ఏఐ, ఆటోమేషన్, రియల్ టైమ్ ఫేస్ డిటెక్షన్ సాంకేతికతలతో ఈ హార్డ్వేరు తయారు చేశారు. ఎక్స్లో పోస్ట్ చేసిన ఈ హార్డ్వేర్, రియల్టైమ్ బాస్ చిత్రాలకు లక్షల కొద్దీ వ్యూస్ దక్కాయి. మా బాస్ కోసం ఈ హార్డ్వేర్ తయారు చేసినా, కార్యాలయాల్లో గోప్యతను కాపాడుకునేందుకు ఇదో స్మార్ట్ సొల్యూషన్గా ఉపయోగపడుతుందని పంకజ్ చెబుతున్నారు. ఈ ఆలోచన తెలుసుకున్న వారంతా వావ్.. ఏం ఐడియా బాస్ అంటున్నారు.



# మిస్టరీగా కాన్ఫిడెంట్ గ్రూప్ అధినేత ఆత్మహత్యోదంతం

### సీజే రాయ్ స్యూసైడ్ నోట్‌ను పరిశీలిస్తున్న సిట్

కాన్ఫిడెంట్ గ్రూప్ అధినేత సీజే రాయ్ ఆత్మహత్య వ్యవహారంలో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో తాజాగా తొమ్మిది పేజీల సూసైడ్ నోట్ను. పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఐటీ సోదాలు జరుగుతుండగానే రాయ్ ఈ లేఖ రాసినట్టు వార్తలు వస్తున్నాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఆ తొమ్మిది పేజీల సూసైడ్ నోట్‌లో వ్యక్తిగత విషయాలు, ఆర్థిక, వ్యాపార లావాదేవీల గురించి సీజేరాయ్ వివరంగా ప్రస్తావించారు. రాయ్ ఆత్మహత్య ఘటనను విచారించేందుకు ఏర్పాటైన సిట్‌ఈ నోట్‌ను పరిశీలిస్తోంది. అందులో ఆయన తన కుటుంబానికి క్షమాపణలు చెప్పారు. వ్యక్తిగత, వృత్తిగత అంశాలపై కుటుంబానికి సవివరంగా సూచనలు చేశారు. తనకు బాకీపడిన వారి వివరాలు, తన మరణం తర్వాత వ్యాపారాన్ని నిర్వహించే వారసుల పేర్లు ప్రస్తావించారు. అలాగే తన సంస్థలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించొద్దని వారసులను కోరడం గమనార్హం. ప్రస్తుతం రాయ్ భార్య, ఆయన పిల్లల వాంగ్మూలాన్ని అధికారులు రికార్డు చేస్తున్నారు. వ్యాపారాలకు సంబంధించిన పలు విషయాలు తన సతీమణికి తెలుసని గతంలో ఓ యూట్యూబ్ వీడియోలో రాయ్ పేర్కొన్నారు. ఒకవైపు ఐటీ సోదాలు జరుగుతుంటే. ఆయన తొమ్మిది పేజీల లేఖ ఎలా రాశారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# దాడిచేస్తే ప్రాంతీయ యుద్ధం

## - అమెరికాకు ఖమేనీ వార్నింగ్

ఇరాన్ చుట్టు పక్కల ప్రాంతాల్లో యుద్ధ నౌకలను మొహరించిన ట్రంప్ యంత్రాంగానికి ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సూటిగా హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్‌పై అమెరికా దాడికి పాల్పడితే పశ్చిమాసియాలో ప్రాంతీయ యుద్ధం తప్పదని హెచ్చరించారు. తాము యుద్ధ ప్రేరేపకులం కాదని, అయితే తమపై ఎవరైనా దాడి చేస్తే గట్టిగా బదులిస్తామని అన్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్‌పై దాడి విషయంలో ట్రంప్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. ఆది, సోమవారాల్లో హోర్ముజ్ జలసంధిలో వ్యూహాత్మక సైనిక కసరత్తు నిర్వహిస్తున్నట్టు ఇరాన్ ప్రకటించింది. ఈ కసరత్తు సమయంలో తమ యుద్ధ నౌకలు, యుద్ధ విమానాలకు ముప్పు కలిగించేందుకు ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని అమెరికా సైనిక కేంద్ర కమాండ్ హెచ్చరించింది. కాగా, ఇటీవల దేశంలో అంతర్గతంగా చెలరేగిన నిరసనలు ఓ పెద్ద కుట్ర అని ఖమేనీ వ్యాఖ్యానించారు. యూరోపియన్ యూనియన్ దేశాలన్నింటినీ ఉగ్రవాద సంస్థలుగా పరిగణిస్తామని



ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాఘేర్ ఖాలిబాఫ్ ప్రకటించారు. యూరోపియన్ యూనియన్, అమెరికా, ఇజ్రాయెల్ దేశాల నాయకులు అశాంతికి ఆజ్యం పోస్తున్నారని, తమ దేశాన్ని ముక్కలు చేయాలని చూస్తున్నారని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ అన్నారు. అయితే తాము అమెరికాతో యుద్ధం కోరుకోవడం లేదని స్పష్టం చేశారు.

### రెండ్రోజుల్లో డీల్ కుదరకపోతే

# అది నిజమో, కాదో తేలుతుంది..

## - ఇరాన్ వార్నింగ్‌పై ట్రంప్ రియాక్షన్..



అమెరికా తమపై దాడికి పాల్పడితే పశ్చిమాసియాలో ప్రాంతీయ యుద్ధం తప్పదని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈ హెచ్చరికలపై తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఖమేనీ చెప్పింది నిజమో కాదో తెలియాలంటే రెండ్రోజులు ఆగాలని అన్నారు. ఫ్లోరిడాలోని తన నివాసం నుంచి ట్రంప్ మీడియాతో మాట్లాడారు. తాము యుద్ధ ప్రేరేపకులం కాదని, అయితే తమపై ఎవరైనా దాడి చేస్తే గట్టిగా బదులిస్తామని ఇరాన్ లీడర్ ఖమేనీ వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్ చుట్టు పక్కల ప్రాంతాల్లో యుద్ధ నౌకలను మొహరించిన ట్రంప్ యంత్రాంగానికి ఖమేనీ ఇంత సూటిగా హెచ్చరికలు జారీ చేయడం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో ట్రంప్ స్పందించారు. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన నౌకలు అక్కడ ఉన్నాయి. రెండ్రోజుల్లో అమెరికా, ఇరాన్ మధ్య ఒప్పందం కుదరొచ్చని అనుకుంటున్నా. ఒకవేళ కుదరకపోతే ఖమేనీ చెప్పింది నిజమో కాదో తేలుతుంది అని ట్రంప్ పేర్కొన్నారు. ఆది, సోమవారాల్లో హోర్ముజ్ జలసంధిలో వ్యూహాత్మక సైనిక కసరత్తు నిర్వహిస్తున్నట్టు ఇరాన్ ప్రకటించింది. ఈ కసరత్తు సమయంలో తమ యుద్ధనౌకలు, యుద్ధ విమానాలకు ముప్పు కలిగించేందుకు ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని అమెరికా సైనిక కేంద్ర కమాండ్ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.


# దలైలామాకు గ్రామీ..చైనా ఆగ్రహం

'మెడిటేషన్' అనే ఆల్బమ్‌కు గాను బెస్ట్ ఆడియో బుక్, నెరేషన్ అండ్ స్టోరీ టెల్లింగ్ రికార్డింగ్ జాబితాలో దలైలామా 'గ్రామీ' అవార్డును గెలుచుకున్నారు. కాలిఫోర్నియా వేదికగా ఆదివారం జరిగిన 68వ వార్షిక గ్రామీ అవార్డుల్లో దలైలామాకు ఈ అవార్డును ప్రకటించారు. 90 ఏళ్ల వయస్సులో ఆయనను గ్రామీ అవార్డు వరించడం అందరి దృష్టిని ఆకర్షించింది. అయితే దలైలామాకు గ్రామీ అవార్డు ఇవ్వడంపై చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ ఘాటుగా స్పందించారు. దలైలామా పూర్తి ఆధ్యాత్మిక వ్యక్తి కాదని, మతం ముసుగులో చైనా వ్యతిరేక వేర్పాటువాద కార్యక్రమాలకు పాల్పడుతున్న రాజకీయ ప్రవాసి అని విమర్శించారు. తనకు వచ్చిన అవార్డును ఉపయోగించుకుని చైనా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడాన్ని బీజింగ్ వ్యతిరేకిస్తోందని అన్నారు. దలైలామా 1959లో టిబెట్‌ను



విడిచిపెట్టి ధర్మశాలలో ప్రవాసజీవితం గడుపుతున్నారు. టిబెట్ విముక్తి కోసం అహింసాయుత పద్ధతిలో పోరాటం సాగిస్తున్నందుకు 1989లో ఆయనకు నోబెల్ శాంతి బహుమతి వరించింది. తాజాగా గ్రామీ అవార్డు వరించడంపై దలైలామా స్పందించారు. ఇది తన వ్యక్తిగత విజయంగా చూడటం లేదని, శాంతి, కరుణ, పర్యావరణంపై శ్రద్ధ, మానవత్వం వంటివి 800 కోట్ల ప్రపంచ మానవాళి శ్రేయస్సుకు దోహదం చేస్తాయని, గ్రామీ గుర్తింపు ఈ సందేశాలను మరింత విస్తృతంగా వ్యాప్తి చేయడంలో సహాయపడుతుందని తాను విశ్వసిస్తున్నానని చెప్పారు.

# చైనాలో మరో నలుగురికి మరణశిక్ష



చైనాలో మరో నలుగురికి మరణశిక్ష అమలు అయింది. మయన్మార్ కేంద్రంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న గ్యాంగ్‌లోని సభ్యులకు ఈ శిక్షను అమలుచేసినట్లు షెంజెన్ ఇంటర్మీడియెట్ పీపుల్స్ కోర్టు వెల్లడించింది. హత్యలు, టెలికాం మోసం, డ్రగ్ ట్రాఫికింగ్‌తో పాటు ఆరుగురు చైనీయుల మరణానికి కారణమైనట్లు తేలడంతో గతేడాది కోర్టు ఈ శిక్ష విధించింది. ఆన్‌లైన్ మోసాలతో పాటు వివిధ కేసులు ఎదుర్కొంటున్న గ్యాంగ్‌లపై చైనా కొంతకాలంగా తీవ్ర చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా మయన్మార్కు చెందిన 11 మంది సభ్యుల నేర ముఠాకు మరణశిక్షను అమలుచేసినట్లు ఇటీవల స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. రూ.వేల కోట్ల కుంభకోణాలు, జూద కార్యకలాపాలకు పాల్పడుతున్న ఈ మాఫియా.. వారివద్ద పనిచేస్తూ తప్పించుకునేందుకు ప్రయత్నించిన 14 మంది చైనీయుల ప్రాణాలు తీసిందనే ఆరోపణలొచ్చాయి. ఈ క్రమం లోనే ఆ ముఠాలో సభ్యులైన నలుగురికి ఈ శిక్ష అమలైన విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. అయితే దీనిని ఎప్పుడు అమలుచేశారన్నది మాత్రం తెలియరాలేదు. కాగా.. ఉత్తర మయన్మార్ ఇంటర్నెట్ స్కాములు, వ్యభిచారం, మాదక ద్రవ్యాల రవాణాలో కొన్ని కుటుంబాలు ఆరితేరాయి. వీరి బాధితులు చైనాకు మాత్రమే పరిమితం కాలేదు. దాంతో పాటు అమెరికా, ఇతర దేశాలు మయన్మార్‌పై ఒత్తిడి తీసుకువచ్చాయి. ఈ కేసుల్లో దోషులుగా తేలిన వారికి తీవ్రస్థాయిలో శిక్షలు అమలు అవుతున్నాయి.

# ట్రంప్ సంస్థతో స్పై షేక్ డీల్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ క్రిప్టో కరెన్సీకి ప్రాధాన్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఆయన రెండోసారి బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆ కరెన్సీ విలువ దూసుకెళ్లింది కూడా. ఆ వ్యాపారంలో ట్రంప్ కుటుంబానికి కనకవర్షం కురుస్తోంది. ఇప్పటికే పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్‌తో డీల్ కుదుర్చుకోగా.. యూఏఈతో జరిగిన ఒప్పందం గురించి తాజాగా వెల్లడైంది. సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు. 2025లో ట్రంప్ ప్రమాణస్వీకారానికి ముందు వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్ సంస్థతో యూఏఈలోని అబుదాబీ రాజ కుటుంబానికి చెందిన షేక్ తహనూన్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్ ప్రతినిధులు ఒప్పందం చేసుకున్నారు. 500 మిలియన్ డాలర్లతో 49 శాతం వాటా కొనుగోలు చేశారని ఆ కథనాలు వెల్లడించాయి. కొనుగోలుదారులు సగం ముందస్తుగా చెల్లిస్తారు. అందులో ట్రంప్ కుటుంబసభ్యులకు 187 మిలియన్ల డాలర్లు వెళ్తాయి. ఈ డీల్పై అధ్యక్షుడి కుమారుడు ఎరిక్ ట్రంప్ కూడా సంతకం చేశారు. ఈ ఒప్పందం కారణంగా అమెరికా నుంచి యూఏఈకి ఏఐ హార్డ్వేర్ అందనుంది. అంతకుముందు జోబైడెన్ హయాంలో దీనికోసం ప్రయత్నించినా వీలు కాలేదు. స్పైషేక్గా పేరుపొందిన షేక్ తహనూన్.. యూఏఈ అధ్యక్షుడి సోదరుడు. అలాగే జాతీయ భద్రతా సలహాదారు. ప్రభుత్వానికి చెందిన వెల్త్ఫండ్కు అధిపతి కూడా. ట్రంప్ కుమారులు ఎరిక్, డొనాల్డ్ జూనియర్, అల్లుడు జేరెడ్ కుష్నర్లు కలిసి 2024లో వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్ సంస్థను ప్రారంభించారు. దీంతో పాటు ఎరిక్, డొనాల్డ్ జూనియర్లు అమెరికన్ బిట్ కాయిన్ ఇన్కార్పొరేటెడ్ పేరిట ఓ బిట్ కాయిన్ మైనింగ్ కంపెనీని ఏర్పాటు చేశారు. వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్ ప్రతినిధులు గత ఏడాది ఏప్రిల్లో పాకక్కు వచ్చి ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ సమక్షంలో 'పాకిస్థాన్ క్రిప్టో కౌన్సిల్‌లో ఒప్పందం చేసుకున్నారు.

## అర్టెమిస్-2 ప్రాక్టీస్ కౌంట్‌డౌన్

కేప్ కెనావెరాల్: నలుగురు వ్యోమగాములను చందమామ కక్ష్యలోకి తీసుకెళ్లడానికి ఉద్దేశించిన అర్టెమిస్-2 మిషన్ ప్రయోగానికి అమెరికా అంతరిక్ష సంస్థ-నాసా సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా రెండు రోజుల ప్రాక్టీస్ కౌంట్‌డౌన్‌ను శనివారం ప్రారంభించింది. అనంతరం కీలకమైన ఇంధనాన్ని నింపే పరీక్షను చేపట్టనుంది. తద్వారా ఈ యాత్ర ఎప్పుడు ప్రారంభమవుతుందన్నది వెల్లడవుతుంది. చందమామ వద్దకు పయనం కావాల్సిన నలుగరు వ్యోమగాములు ఇప్పటికే క్వారంటైన్‌లో ఉన్నారు. రాకెట్‌కు ఇంధనాన్ని నింపే పరీక్ష అనుకున్న రీతిలో జరిగితే వారంరోజుల్లోనే ప్రయోగాన్ని నాసా చేపట్టే అవకాశం ఉంది. కెనెడీ అంతరిక్ష కేంద్రంలోని లాంచ్ ప్యాడ్ వద్ద శీతల వాతావరణం కారణంగా ఈ పరీక్ష ఇప్పటికే రెండురోజుల పాటు వాయిదాపడింది.

# డ్రోన్‌తో రష్యా దాడి.. ఉక్రెయిన్ కార్మికుల మృతి

కీవ్: ఉక్రెయిన్ నగరమైన దినిప్రోపై రష్యా చేసిన డ్రోన్ దాడిలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. గనుల్లో పనులు చేసే కార్మికులతో వెళుతున్న బస్సుపై జరిగిన దాడిలో మరో ఏడుగురు గాయాలపాలయ్యారని, చెలరేగిన మంటలు అదుపు చేశామని అత్యవసర సేవల అధికారులు ఆదివారం వెల్లడించారు. ఈ ఘటనను పెద్దస్థాయి ఉగ్రదాడిగా బస్సు యాజమాన్య సంస్థ డీటీఈకే అభివర్ణించింది. గడ్డకట్టించే చలిలో ఉక్రెయిన్ తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ఉక్రెయిన్ రాజధాని సహా అన్ని నగరాలపై దాడులను తాత్కాలికంగా నిలుపు చేయడానికి రష్యా అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పిన రోజుల వ్యవధిలోనే ఈ దాడి జరగడం గమనార్హం. జపోరిజియాలో ఒక ప్రసూతి ఆసుపత్రిపై రష్యా డ్రోన్లు చేసిన దాడిలో ఆరుగురు గాయపడ్డారు. ఉక్రెయిన్ దళాలు వాడుతున్న రవాణా సదుపాయాలపై డ్రోన్లు, క్షిపణులతో దాడి చేసినట్లు రష్యా రక్షణ మంత్రిత్వశాఖ తెలిపింది. ఉక్రెయిన్ పంపిన 21 డ్రోన్లను తమ గగనతల రక్షణ వ్యవస్థలు కూల్చివేశాయని ప్రకటించింది.

### 4 నుంచి త్రైపాక్షిక చర్చలు

రష్యా, ఉక్రెయిన్ల మధ్య తదుపరి దశ శాంతి చర్చలు వచ్చే బుధ, గురువారాల్లో జరగనున్నాయి. ఈమేరకు ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీ ప్రకటన చేశారు. అబూదాబిలో జరిగే ఈ త్రైపాక్షిక చర్చల్లో రష్యా, ఉక్రెయిన్, అమెరికాల ప్రతినిధులు పాల్గొంటారు. "మా సంప్రదింపుల బృందం నుంచి ఇప్పుడే సమాచారం అందింది. తదుపరి త్రైపాక్షిక చర్చలు ఈనెల 4, 5 తేదీల్లో అబూదాబిలో జరుగుతాయి. ఉక్రెయిన్ సమగ్ర చర్చలకు సిద్ధంగా ఉంది. ఈ చర్చలు యుద్ధాన్ని అంతం చేయాలన్న లక్ష్యానికి చేరువ చేయాలని కోరుకుంటున్నాం" అని జెలెన్స్కీ తన సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టారు. దీనిపై రష్యా, అమెరికాల నుంచి తక్షణ స్పందన లేదు. ఉక్రెయిన్‌లో ఆక్రమించుకున్న భూభాగం నుంచి రష్యా నిష్క్రమించాలా వద్దా అన్న అంశంపైనే చర్చలు ప్రధానంగా కేంద్రీకృతం కానున్నాయి. ఇదిలా ఉండగా... ఆదివారం ఉదయం ఉక్రెయిన్ లోని జపోరిజియా నగరంలోని ఓ మెటర్నిటీ ఆసుపత్రి లక్ష్యంగా రష్యా జరిపిన డ్రోన్ దాడుల్లో ముగ్గురు మహిళలు గాయపడ్డారు.

# షేక్ హసీనాకు పదేళ్ల జైలు

ఢాకా: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా (రాష్ట్రవఊన్క్ష్ఝుంఊఝు)కు రెండు వేర్వేరు అవినీతి కేసుల్లో స్థానిక కోర్టు సోమవారంనాడు పదేళ్ల జైలుశిక్ష విధించింది. ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టులకు భూముల కేటాయింపుల్లో అవకతవకలు జరిగాయన్న కేసుల్లో ఢాకా ప్రత్యేక న్యాయవాదుల కోర్టు-4 న్యాయమూర్తి రాబిల్ ఆలమ్ ఈ తీర్పు వెలువరించారు. హసీనాకు ఒక్కో కేసులో ఐదేళ్లు చొప్పున మొత్తంగా పదేళ్ల జైలుశిక్షను ఖరారు చేశారు. హసీనాతో పాటు ఆమె మేనల్లుడు రాడ్వాన్ ముజిబ్ సిద్దిక్, మేనకోడళ్లు తులిప్ రిజ్వానా సిద్దిక్, అజ్మీనా సిద్దిక్‌లకు కూడా కోర్టు జైలుశిక్ష విధించింది. తులిప్ సిద్దిక్‌కు నాలుగేళ్లు, రాడ్వాన్, అజ్మీనాలకు ఏడేళ్లు చొప్పున జైలుశిక్ష ఖరారు చేసింది. ఈ కేసులో కోర్టుకు లొంగిపోయిన మహ్మద్ ఖుర్షీద్ ఆలంకు ఒక్కో కేసులో ఏడాది చొప్పున రెండేళ్ల జైలు విధించింది. జైలు శిక్ష పడిన వారిందరీ లక్ష రూపాయల చొప్పున జరిమానాను కూడా కోర్టు విధించింది. జరిమానా కట్టకుంటే మరో ఆరు నెలలు జైలు జీవితం గడపాల్సి ఉంటుంది. షేక్ హసీనాతో సహా ఇతరులపై అవినీతి నిరోధక కమిషన్ ఈ కేసులను నమోదు చేసింది.

# పాక్ నిర్ణయంపై ఐసీసీ ఆందోళన!

## - కఠినచర్యలు తీసుకునే అవకాశం

టీ20 వరల్డ్‌కప్–2026లో భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరించాలని తమ క్రికెట్ జట్టును ఆదేశించిన పాకిస్థాన్ ప్రభుత్వ నిర్ణయంపై ఐసీసీ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. ఈ చర్య ప్రపంచ క్రీడా నియమాలకు విరుద్ధమని ఓప్రకటనలో పేర్కొంది.పాకిస్థాన్ ప్రభుత్వ నిర్ణయం తమ దృష్టికి వచ్చినప్పటికీ, పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ నుంచి అధికారిక సమాచారంకోసం ఇంకా ఎదురుచూస్తున్నట్లు ఐసీసీ తెలిపింది. టోర్నమెంట్లో ఎంపిక చేసిన మ్యాచుల్లో మాత్రమే పాల్గొనడం అనే వారి వైఖరి ఆమోదయోగ్యంకాదని ఐసీసీ తన అసంతృప్తిని వ్యక్తంచేసింది. జాతీయ విధానాలకు సంబంధించిన విషయాల్లో ప్రభుత్వాల పాత్రను గుర్తించి, గౌరవిస్తున్నప్పటికీ.. ఈ నిర్ణయం సరైంది కాదని ఐసీసీ స్పష్టం చేసింది. అలాగే ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ ఫ్యాన్స్‌కు,పాకిస్థాన్లోని లక్షలాది మంది అభిమానులకు మంచిది కాదంది. పాక్ నిర్ణయం.. ఆ దేశంలోని క్రికెట్‌పై ఈ నిర్ణయంచూపే దీర్ఘకాలిక ప్రభావాలను జాగ్రత్తగాపరిశీలించాలని ఐసీసీ హెచ్చరించింది.

పాకిస్థాన్ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)పై ఐసీసీ పలు చర్యలు తీసుకోనుంది. మరో రెండు, మూడు రోజుల్లో జరిగే ఐసీసీ బోర్డుసమావేశంలో చర్చించి పాకిస్థాన్‌పై కఠిన చర్యలు తీసుకునే అవకాశమున్నట్లు సమాచారం. అంతర్జాతీయ క్రికెట్ నుంచి పాకిస్థాన్‌ను సస్పెండ్ చేసే అవకాశాలు కూడా ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. పాకిస్థాన్‌ను ఐసీసీ సస్పెండ్ చేసే అవకాశముున్నట్లుగా తెలుస్తోంది. విదేశీ ఆటగాళ్లు పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో(పీఎస్ఎల్) పాల్గొనేవిషయంలో నిరభ్య నిరభ్యంతర పత్రాలు పొందడంలో ఆంక్షలు విధించవచ్చు.దీంతో పాకిస్థాన్‌కు తీవ్రఆర్థికనష్టం సంభవించే అవకాశముంది. అలాగే ఐసీసీ టోర్నమెంట్లను నిర్వహించే హక్కులను సైతం పాక్ కోల్పోయే ప్రమాదముంది. ద్వైపాక్షిక సిరీస్‌లపైనా నిషేధం విధించే అవకాశం ఉంది.

ప్రపంచ క్రికెట్లో భారత్–పాకిస్థాన్ మధ్య మ్యాచ్‌లకు ప్రత్యేక ఆకర్షణ ఉంది. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు సరిగాలేనప్పటికీ 2012 నుంచి ప్రధాన టోర్నమెంట్లలో ఈ రెండు జట్లనూ ఒకే గ్రూపులో ఐసీసీ ఆడిస్తోంది. పాకిస్థాన్.. భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరిస్తే. 2010 తర్వాత.. భారత్, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ జరగని మొదటి ఐసీసీ టోర్నీగా 2026 టీ20 వరల్డ్‌కప్ నిలిచే అవకాశముంది.

### ఓడిపోతారని తెలిసే: టీఎంసీ ఎంపీ

'భారత్‌పై గెలవలేమని పాకిస్థాన్‌కు ముందే తెలుసు. అందుకే.. వారి పరువు కాపాడుకోవడానికి బహిష్కరణ డ్రామాను తెర పైకి తెచ్చారని టీఎంసీ ఎంపీ, మాజీ క్రికెటర్ కీర్తి ఆజాద్ అన్నాడు. పాకిస్థాన్ లాంటి ఒక విఫల దేశం మనతో ఆడటానికి నిరాకరించటం హాస్యాస్పదమన్నాడు.

### ఐసీసీతో పూర్తిగా ఏకీభవిస్తున్నాం: బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్

కీడాస్ఫూర్తి గురించి ఐసీసీ చెప్పిన విషయంతో పూర్తిగా ఏకీభవిస్తున్నామని బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా అన్నారు. ఐసీసీతో చర్చించేంతవరకు బీసీసీఐ ఈ అంశంపై ఏమీ మాట్లాడబోదన్నారు.

# బాబర్ వరల్డ్ రికార్డ్



టీ20 ప్రపంచ కప్ ముంగిట స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరిగిన మూడు టీ20ల సిరీస్‌ను పాకిస్థాన్ క్లీన్‌స్వీప్ చేసింది. ఆదివారం జరిగిన ఆఖరి టీ20లో మొహ్మద్ నవాజ్ (5/18) విజృంభించడంతో కంగారూలను 111 పరుగుల తేడాతో పాక్ చిత్తు చేసింది. మొదట పాక్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 207 పరుగులు చేసింది. ఛేదనలో ఆస్ట్రేలియా ఘోరంగా విఫలమైంది. నవాజ్ దెబ్బకు 16.5 ఓవర్లలో 96 పరుగులకే కుప్పకూలింది. ఈ మ్యాచ్‌లో పాక్ స్టార్ బ్యాటర్ బాబర్ ఆజాం(50 నాటౌట్) హాఫ్ సెంచరీతో చెలరేగాడు. ఈ సందర్భంగా ప్రపంచ రికార్డును నమోదు చేశాడు. అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక హాఫ్ సెంచరీలు చేసిన బ్యాటర్‌గా బాబర్ ఆజాం చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ రికార్డును అధిగమించాడు. బాబర్ ఆజాం ఇప్పటి వరకు 39 అర్ధ శతకాలు సాధించగా.. విరాట్ కోహ్లీ 38 హాఫ్ సెంచరీలతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.

### అత్యధిక హాఫ్ సెంచరీలు.. జాబితా ఇదే

బాబర్ ఆజాం(పాకిస్థాన్)–132 ఇన్నింగ్స్, 39 హాఫ్ సెంచరీలు, విరాట్ కోహ్లీ(భారత్)– 117 ఇన్నింగ్స్, 38 హాఫ్ సెంచరీలు, రోహిత్ శర్మ(భారత్)– 151 ఇన్నింగ్స్, 32 హాఫ్ సెంచరీలు, మహ్మద్ రిజ్వాన్(పాకిస్థాన్)– 93 ఇన్నింగ్స్ 30 హాఫ్ సెంచరీలు, డేవిడ్ వార్నర్(ఆస్ట్రేలియా)– 110 ఇన్నింగ్స్, 28 హాఫ్ సెంచరీలు

## పాక్ బహిష్కరించినా..
## భారత్ శ్రీలంకకు వెళ్తుంది

శ్రీలంకలోని ప్రేమదాస స్టేడియంలో ఫిబ్రవరి 15న తమతో జరగాల్సిన మ్యాచ్‌ను పాకిస్థాన్ బహిష్కరించినా భారత్.. షెడ్యూల్ ప్రకారం శ్రీలంకకు వెళ్లనుందని బీసీసీఐ వర్గాల సమాచారం. అలాగే టీమ్ ఇండియా తమ ప్రాక్టీస్ సెషన్లోనూ పాల్గొననున్నట్లు తెలుస్తోంది. మ్యాచ్‌కు ముందు నిర్వహించే విలేకరుల సమావేశంలోనూ పాల్గొనబోతున్నట్లు సమాచారం. ఒకవేళ పాకిస్థాన్ జట్టు మ్యాచ్ ఆడేందుకు మైదానంలోకి రాకుంటే మ్యాచ్ రిఫరీ తీసుకునే నిర్ణయం కోసం భారత జట్టు ఎదురుచూడనుందని తెలుస్తోంది. ప్రస్తుతానికైతే బీసీసీఐ ఈ విషయమై అధికారిక ప్రకటన చేయలేదు. అలాగే నాకౌట్ దశలో ఇరుదేశాల జట్లు మరోసారి తలపడాల్సి వస్తే పరిస్థితి ఏంటనే దానిమీద పీసీబీ నుంచి ఇంకా పూర్తి స్పష్టత రాలేదు.

## టీ 20 వరల్డ్‌కప్
# వార్మప్‌మ్యాచ్‌లు

టీ20 ప్రపంచ కప్ –2026 ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానుంది. అంతకంటే ముందే 16 వార్మప్ మ్యాచులు ఉంటాయని ఐసీసీ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దానికి సంబంధించిన షెడ్యూల్‌ను వెల్లడించింది. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీమిండియా ఫిబ్రవరి 4న సౌతాఫ్రికాతో తలపడనుంది. అదే విధంగా సోమవారం యూఎస్ఏ– ఇండియా ఏ జట్ల మధ్య వార్మప్ మ్యాచ్ జరిగింది. ఈ నెల 6న నమీబియా–ఇండియా'ఏ' మధ్య మ్యాచ్ బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో జరగనుంది. భారత్, సౌతాఫ్రికా మ్యాచ్ స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం ఉంటుంది.

అఫ్గానిస్థాన్–స్కాట్లాండ్, యూఎస్ఏ– ఇండియా 'ఏ', కెనడా – ఇటలీ, నేపాల్ – యూఏఈ, అఫ్గానిస్థాన్ – వెస్టిండీస్, పాకిస్థాన్ – ఐర్లాండ్, నేపాల్– కెనడా, న్యూజిలాండ్ – యూఎస్ఏ, ఇటలీ – యూఏఈ, నమీబియా– ఇండియా 'ఏ' మ్యాచ్‌లు జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారమవుతాయి. సర్జరీ చేయించుకుని పూర్తిగా కోలుకున్న స్టార్ బ్యాటర్ తిలక్ వర్మను మ్యాచ్ ప్రాక్టీస్ కోసం ఇండియా 'ఏ' జట్టుకు ఎంపిక చేశారు. తిలక్ టీ20 ప్రపంచ కప్‌నకు ఎంపికైన సంగతి తెలిసిందే.

### వార్మప్ మ్యాచ్‌లకు ఇండియా ఏ జట్టు:

ఆయుష్ బదోని (కెప్టెన్), నమన్ ధీర్, అశుతోష్ శర్మ, ప్రియాంశ్ ఆర్య, నారాయణన్ జగదీశన్ (వికెట్‌కీపర్), తిలక్ వర్మ, రియాన్ పరాగ్, మానవ్ సుతార్, అశోక్ శర్మ, ఉర్విల్ పటేల్ (వికెట్‌కీపర్), గుర్జప్‌నీత్ సింగ్, విప్రాజ్ నిగమ్, రవి బిష్ణోయ్, ఖలీల్ అహ్మద్, మయాంక్ యాదవ్.

# పాక్ నిర్ణయం మార్చుకోవచ్చు..



టీ20 వరల్డ్ కప్ – 2026లో భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నట్టు పాకిస్థాన్ చేసిన ప్రకటనపై టీమిండియా క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ వ్యంగ్యంగా స్పందించాడు. పాక్ క్రికెటర్లు గతంలో తమ రిటైర్మెంట్ నిర్ణయాలను వెనక్కి తీసుకున్నట్లే.. పాకిస్థాన్ ప్రభుత్వం కూడా ఈ విషయంలో యూటర్న్ తీసుకోవచ్చన్నాడు. ప్రపంచవ్యాప్తంగానే కాకుండా సొంత దేశ మాజీ ఆటగాళ్ల నుంచి కూడా విమర్శలు వెల్లువెత్తినప్పుడు పాకిస్థాన్ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకునే అవకాశముందని గవాస్కర్ అన్నాడు. ఇందులో కొత్తేముంది? పాకిస్థాన్ క్రికెటర్లు ముందు రిటైర్మెంట్ ప్రకటిస్తారు. నాలుగు రోజుల తర్వాత.. మా అభిమానులు మమ్మల్ని ఇంకా ఆడమన్నారని చెప్పి.. వారు తమ రిటైర్మెంట్లను వెనక్కి తీసుకుంటారు. ఇలాంటిదే మరోసారి జరుగుతుంది. 15వ తేదీ కంటే ముందే ఇది జరగొచ్చని గవాస్కర్ అన్నాడు. ఒకవేళ తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే పాకిస్థాన్‌పై ఐసీసీ తీవ్రమైన చర్యలు తీసుకునే అవకాశముందని గవాస్కర్ హెచ్చరించాడు. 'మెగా టోర్నీలో భారత్‌తో మ్యాచ్ నుంచి పాక్ వైదొలగడానికి సరైన కారణాలు, ఆధారాలు చూపించలేకపోతే ఐసీసీ చర్యలకు లోనుకావాల్సి వస్తుందని తెలిపాడు.

# అది మా చేతుల్లో లేని విషయం



టీ20 వరల్డ్ కప్ – 2026 లో భాగంగా షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 15న శ్రీలంకలోని ప్రేమదాస స్టేడియం వేదికగా భారత్, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే తాము ఈ మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నామని పాకిస్థాన్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అందుకు గల కారణాలను మాత్రం వెల్లడించలేదు. ఈ విషయమై పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా తన స్పందనను తెలిపాడు. ఆ నిర్ణయం మేం తీసుకున్నది కాదు. ఈ విషయంలో మేం ఏమీ చేయలేం. మా ప్రభుత్వం, పీసీబీ చైర్మన్ ఆదేశాలిచ్చారు. వాటిని మేం పాటించాల్సిందే. వారు చెబితేనే మేం వెళ్లగలమని ఆస్ట్రేలియాతో మూడో టీ20 మ్యాచ్ అనంతరం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో సల్మాన్ అలీ అఘా చెప్పాడు.

## మా దృష్టంతా కప్ గెలవటంపైనే

### - ఆస్ట్రేలియా కెప్టెన్ మిచ్ మార్ష్



టీ 20 వరల్డ్‌కప్ విషయంలో భారత ఉపఖండంలో జరుగుతున్న వివాదాలను తాము పట్టించుకోవటం లేదని, ప్రస్తుతం తమ దృష్టంతా కప్ గెలుచుకోవటంపైనే ఉందని ఆస్ట్రేలియా కెప్టెన్ మిచ్ మార్ష్ అన్నాడు. పాకిస్థాన్‌తో మూడో టీ20 అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో పాక్, బంగ్లా వివాదంపై పాకిస్థాన్ విలేకరి అడిగిన ప్రశ్నలకు అతడు సమాధానం ఇవ్వడానికి నిరాకరించాడు. ఫిబ్రవరి 15న భారత్‌తో జరగాల్సిన మ్యాచ్‌ను పాకిస్థాన్ బహిష్కరించనుందనే వార్తపై మీ స్పందన ఏమిటని ప్రశ్నించగా ప్రస్తుతం ఈ అంశంపై తానేమీ మాట్లాడాలనుకోవడం లేదని మార్ష్ చెప్పాడు. బంగ్లాదేశ్ కూడా వరల్డ్ కప్ లో భద్రత కారణాల వల్ల పాల్గొనడం లేదు. ఒక క్రికెటర్‌గా దీనిపై మీ స్పందన ఏమిటనే ప్రశ్నకు మార్ష్ బదులిస్తూ మా భద్రత మీద మాకు నమ్మకముందని స్పష్టం చేశాడు.

చైతన్య రథం
సినిమా
మంగళవారం 3 ఫిబ్రవరి 2026 






# 'డ్రాగన్'లో విలన్‌గా టోవినో థామస్

యంగ్ టైగర్ ఎన్టీఆర్, సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం 'డ్రాగన్' సినిమాపై అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ మూవీలోకి మలయాళ స్టార్ టోవినో థామస్ ఎంట్రీ ఇస్తున్నారు. ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాలో మంటలు పుట్టిస్తోంది.

మలయాళంలో 'మిన్నల్ మురళి' సినిమాతో పాన్ ఇండియా గుర్తింపు తెచ్చుకున్న టోవినో థామస్. ప్రశాంత్ నీల్ మార్క్ పవర్ ఫుల్ విలన్‌గా ఎన్టీఆర్‌ను ఢీ కొట్టబోతున్నారు.

నీల్ సినిమాల్లో ప్రతినాయకుడి పాత్ర ఎంత బలంగా ఉంటుందో అందరికీ తెలిసిందే. ఆ పాత్రలో టోవినో అంటే స్క్రీన్ మీద అగ్నిపర్వతం పేలాల్సిందే. అయితే.. ఈ సారి కేవలం యాక్షన్ మాత్రమే కాదు.. అంతకు మించిన ఒక పవర్ ఫుల్ ఎమోషనల్ డ్రామాతో ప్రశాంత్ నీల్ మ్యాజిక్ చేయబోతున్నారని సమాచారం. కాగా ఇటీవల టోవినో మార్షల్ ఆర్ట్స్ ప్రాక్టీస్ చేస్తున్న వీడియో తెగ వైరల్ అవగా డ్రాగన్ సినిమా కోసమే సిద్ధమవుతున్నట్లు సోషల్‌మీడియాలో తెగ ట్రెండ్ అయింది.





# రామ్‌చరణ్‌కు అల్లు అర్జున్ శుభాకాంక్షలు

కవలపిల్లలు పుట్టినందుకు రామ్‌చరణ్ దంపతులకు అల్లు అర్జున్ శుభాకాంక్షలు తెలిపారు. నవ్వులతో నిండిన కుటుంబాన్ని చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. "మరోసారి తల్లిదండ్రులైన ఉపాసన-రామ్‌చరణ్‌కు శుభాకాంక్షలు.. మెగాస్టార్ చిరంజీవి ఆనందం ఆయన ముఖంలో స్పష్టంగా కనిపిస్తోంది. కుటుంబం మొత్తం నవ్వుతూ కనిపిస్తుండటం సంతోషంగా ఉంది. చిన్నారులు తమ రాకతో ఎంతో ఆనందాన్ని తీసుకొచ్చారని పేర్కొన్నారు. నిర్మాత అల్లు అరవింద్, కొణిదెల కుటుంబానికి చెందిన నటులు, ఇతర సినీ ప్రముఖులు చరణ్ దంపతులకు విషెస్ తెలిపారు.

# అలాంటివాళ్లతో కొనసాగడం కష్టమే..



కొన్ని రోజులుగా ప్రేమ, పెళ్లి అంశాల్లో వరుసగా వార్తల్లో ఉంటున్నారు నటి మృణాల్ ఠాకూర్. తాజాగా ఆమె తన మాజీ ప్రేమికుడి గురించి చెప్పి మరోసారి నెట్టింట వైరల్‌గా మారారు. అతడితో బంధం ముగిసిపోయినందుకు తానేమీ బాధ పడలేదని తెలిపారు. ఆమె నటించిన తాజా చిత్రం 'దో దీవానే శహర్ మే' ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూ లో తన మాజీ ప్రేమికుడి గురించి ప్రస్తావించారు. నాకు దూకుడు ఎక్కువని చెబుతూ నాతో ఉండలేనని అతడు బ్రేకప్ చెప్పాడు. నేను యాక్టింగ్ చేయడం కూడా తనకు నచ్చలేదు. విడిపోవడానికి అది కూడా ఓ కారణం. బ్రేకప్ చెప్పినందుకు నేనేం బాధపడలేదు. తన మనస్తత్వం గురించి జాలి పడ్డాను. అలాంటివాళ్లతో కొనసాగడం కూడా కష్టమే. అందుకే విడిపోయాం. అలాంటివాళ్లతో ఉంటే భవిష్యత్తులో పిల్లలు కూడా అదే భావనలతో పెరుగుతారు. అది నాకు ఇష్టం లేదని మృణాల్ తెలిపారు.

కొన్ని నెలలుగా మృణాల్ డేటింగ్ వార్తలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. నటుడు ధనుష్‌తో ఆమె రిలేషన్లో ఉన్నట్లు ప్రచారం జరిగింది. ధనుష్ తనకు మంచి స్నేహితుడంటూ ఆ ప్రచారాన్ని మృణాల్ ఖండించారు. తర్వాత టీమ్ ఇండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌తో ఆమె డేటింగ్లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. వీటిపై స్పందిస్తూ.. ఇలాంటి రూమర్స్ వినడానికి కూడా హాస్యాస్పదంగా ఉంటాయి. వాళ్లు వార్తలు సృష్టిస్తుంటారు. వాటినిచూసి నేను నవ్వుకుంటాను. ఫ్రీ పీఆర్ స్టంట్స్ ఇవి.. అంటూ వాటికి మృణాళ్ చెక్ పెట్టారు.

# 'మీర్జాపూర్' షూటింగ్ పూర్తి



యువతను విశేషంగా ఆకట్టుకున్న వెబ్ సిరీస్ ల్లో 'మీర్జాపూర్' ఒకటి. యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సిరీస్ ప్రైమ్ వీడియో వేదికగా మూడు భాగాలుగా విడుదలై అంతటా పాపులారిటీ సొంతం చేసుకుంది. ఇప్పుడీ సిరీస్ సినిమాగా రానున్న విషయం తెలిసిందే. 'మీర్జాపూర్ ది ఫిల్మ్' పేరుతో రానున్న ఈ ప్రాజెక్ట్ తాజా కబుర్లను చిత్ర బృందం పంచుకుంది. దీని షూటింగ్ పూర్తయిందని తెలిపింది. త్వరలోనే విడుదల తేదీ ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. గతేడాది ఆగస్టులో దీని రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించి 6 నెలల్లోనే పూర్తి చేశారు. సిరీస్‌లకు ప్రీక్వెల్ సినిమా ఉంటుందని గతంలోనే టీమ్ తెలిపింది. సిరీస్ మూడు భాగాల్లో చనిపోయినవారంతా తెరపై కనిపిస్తారని వెల్లడించింది. క్రైమ్, థ్రిల్లర్ యాక్షన్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సిరీస్లకు గుర్మీత్‌సింగ్ దర్శకత్వం వహించారు. తొలి సీజన్ 2018 నవంబరు 16న విడుదలైంది. పంకజ్ త్రిపాఠి, శ్వేతా త్రిపాఠి, దివ్యేందు శర్మ, అలీ ఫజల్, శ్రియ పిల్గోంగర్, హర్షిత గౌర్, తదితరులు నటించారు. దానికి మంచి స్పందన లభించింది. దీంతో దానికి సీక్వెల్గా 2020 అక్టోబరు 23న రెండో సీజన్ విడుదలవగా అది కూడా విపరీతమైన ఆదరణను సొంతం చేసుకోవడంతో మూడో సీజన్ 2024లో జులై 5న ప్రేక్షకుల ముందుకువచ్చింది.

# ఓటీటీలో దూసుకెళ్తున్న 'శంబాల'




ఆది సాయికుమార్ నటించిన మిస్టరీ థ్రిల్లర్ మూవీ 'శంబాల'. గతేడాది చివర్లో విడుదలైన ఈ సినిమా జనవరి 22న ఆహా వేదికగా ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చింది. తాజాగా ఈ చిత్రం ఓటీటీలో రికార్డు సృష్టించింది. 10 రోజుల్లో 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ దాటి అత్యధికంగా వీక్షించిన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ.. ప్రేక్షకులకు చిత్రబృందం కృతజ్ఞతలు తెలిపింది. యుగంధర్ ముని దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అర్చన అయ్యర్ హీరోయిన్. ఆది కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిన ఈ సినిమా కథేంటంటే.. 1980వ దశకం నేపథ్యంలో సాగే కథ ఇది. వెయ్యేళ్ల చరిత్ర ఉన్న ఓ ఊరు శంబాల. అక్కడ ఆకాశం నుంచి ఓ ఉల్క పడుతుంది. అప్పటినుంచి ఊరిలో అనూహ్యమైన సంఘటనలు జరగడం మొదలవుతాయి. ఉన్నట్టుండి ఎవరో ఒకరు విచిత్రంగా ప్రవర్తిస్తూ హత్యలు చేస్తారు. ఆత్మహత్యలకు పాల్పడతారు. దాంతో బండ భూతం ఆవహించిందంటూ ఊరి జనం భయంతో వణికిపోతుంటారు. మూఢ నమ్మకాలు రాజ్యమేలుతాయి. ఆ రహస్యాలను ఛేదించేందుకు ప్రభుత్వం విక్రమ్ (ఆది సాయి కుమార్) అనే యువ శాస్త్రవేత్తని ఆ గ్రామానికి పంపిస్తుంది. సైన్స్‌నే నమ్ముకుని విధులు నిర్వర్తించే విక్రమ్ ఆ ఊళ్లో జరుగుతున్న సంఘటనల వెనక రహస్యాల్ని ఛేదించాడా? ఆ ఊరిలో కనిపించిన దేవి (అర్చన అయ్యర్) ఎవరు? విక్రమ్ నమ్ముకున్న సైన్స్‌కు, ఊరి చరిత్ర వెనకున్న శాస్త్రానికి మధ్య సంఘర్షణ ఎలా సాగిందన్నది మిగతా కథ.

# దలైలామాకు గ్రామీ అవార్డు

టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా ప్రతిష్టాత్మక గ్రామీ అవార్డును గెలుచుకున్నారు. బెస్ట్ ఆడియో బుక్, నెరేషన్ అండ్ స్టోరీటెల్లింగ్ రికార్డింగ్ జాబితాలో ఆయన ఈ అవార్డును సొంతం చేసుకున్నారు. 90ఏళ్ల వయసులో తొలి గ్రామీ అవార్డును అందుకుని అందరి దృష్టినీ ఆకర్షించారు. ఇది



సంగీత రంగంతో పాటు సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక రంగాల్లోనూ మైలురాయిగా నిలిచింది. మెడిటేషన్ అనే అల్బమ్‌కు గాను దలైలామాను ఈ అవార్డు వరించింది. ఇందులో ఆయన తన ఆలోచనలు,సందేశాలను-ఆడియో రూపంలో అందించారు. ధ్యానం, శాంతి, దయ, అంతర్ముఖ పరిశీలన వంటి అంశాలపై ఆయన స్వయంగా చెప్పిన భావా లను ఈ స్పోకెన్-వర్డ్ ఆల్బమ్‌తో ప్రజలకు అందించారు. దలైలామా చేసిన ఈ ప్రసంగాలకు.. సరోద్ వాయిద్యకారుడు అంజద్ అలీఖాన్ బ్యాగ్రౌండ్ మ్యూజిక్ అందించారు.

# కశ్మీర్ నేపథ్యంలో 'వింటర్'

క్రిసెంట్ సినిమా, టీఎస్ఆర్ మేకర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'వింటర్'. రామ్, ఆదిత్య సూరజ్ సింగ్, కుసుమ చందక, శశికళ, శ్రీజిత ఘోష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీని రియాజ్ అహ్మద్, టి. శ్రీనివాసరావు నిర్మిస్తున్నారు. 'రాచరికం' సినిమాతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న సురేష్ లంకలపల్లి (హబతీవంష్ట్ర ఈ మూవీకి కథ, కథనం, దర్శకత్వ బాధ్యతల్ని నిర్వర్తిస్తున్నారు. ఈ సినిమాతో రిజ్వాన్ అలీ విలన్‌గా తెరకు పరిచయం కానున్నారు. ఈ మూవీని కశ్మీర్ లో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తున్నారు.

'వింటర్' సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాల్ని ఇటీవల ఘనంగా నిర్వహించారు. చిత్ర ప్రారంభోత్సవంలో టీం అంతా పాల్గొంది. సినిమా అద్భుతంగా రావాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకూడదని కోరుకుంటూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన ఇతర తారాగణం, ఇతర టెక్నికల్ టీంకు సంబంధించిన వివరాల్ని ప్రకటించనున్నారు.